# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 50 | గురువారం 20-02-2025 | పేజీలు : 12 | వెల-6




# బీజేపీకి సవాల్..

- పట్టభద్రులు, ఉపాధ్యాయ స్థానాల్లో గట్టి పోటీ
- కేంద్రమంత్రి సంజయ్ సారథ్యంలో ప్రయత్నాలు
- ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ఎంపీలు, ఎమ్మెల్యేలు

ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్న బీజేపీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి రాష్ట్రంలో అధికారం కైవసం చేసుకోవాలని ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నది. రాష్ట్రంలో జరుగుతున్న కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలు, ఉపాధ్యాయ స్థానం గెలుచుకోవడం ద్వారా రాష్ట్రంలోని విద్యావంతులందరూ బీజేపీ వైపే చూస్తున్నారని సంకేతాలివ్వడానికి తహతహలాడుతోంది. బీజేపీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలు కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో గెలిచినవారే కావడంతో ఈ రెండు స్థానాలను గెలుచుకోవడం ఆ పార్టీకి అత్యంత అవసరంగా మారింది. ఈ ప్రాంతంలో తమకు ఆదరణ ఉందని నిరూపించుకోవడానికి ఈ ఎన్నికల విజయం దోహదపడుతుందని భావిస్తున్నారు. లేకపోతే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో దీని ప్రభావం ఉంటుందని ఆ పార్టీ భావిస్తున్నది. ఈ కారణంగా ఈ పట్టభద్రుల, ఉపాధ్యాయ స్థానాలలో గెలుపును సవాల్‌గా తీసుకుంటున్నది.

-మిగతా 2లో

# చిదిమేస్తున్నారు!

బాలికలకు భద్రత కరవు

పోక్సో కేసులే దానికి రుజువు

రోజురోజుకూ మహిళలపై పెరుగుతున్న అఘాయిత్యాలు


ప్రేమ పేరుతో వలలో చిక్కుతున్న యువతులు

స్మార్ట్ ఫోన్ల బంధాలతోనూ వాటిల్లుతున్న పెనుముప్పు

జిల్లాల్లో పెరిగిపోతున్న మిస్సింగ్ కేసులు

వివరాలు 2లో





# మనోళ్లే ముంచిండ్రు

ఎంపీ ఎన్నికల్లో ఓడగానే బీఆర్ఎస్ పనైపోయిందని ప్రచారం

నిరాశతోనే 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారిండ్రు

రాబోయే రోజుల్లో 100% అధికారం మనదే

హామీల అమలులో కాంగ్రెస్ సర్కారు ఫెయిల్

ప్రజల పక్షాన పోరాడేది బీఆర్ఎస్ ఒక్కటే

జనం కష్టాలు మనకు మాత్రమే తెలుసు

రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మాజీ సీఎం కేసీఆర్

ఏడాది పొడుగునా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

పార్టీ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జిగా హరీశ్ రావు

ఏప్రిల్ 10 నుంచి సభ్యత్వ నమోదు.. 27న హైదరాబాద్‌లో భారీ సభ

సెప్టెంబర్, అక్టోబర్‌లో రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక



### ఇద్దరు మాజీ మంత్రుల డుమ్మా

కేసీఆర్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశానికి మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, గంగుల కమలాకర్ డుమ్మా కొట్టారు. వారితోపాటు మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కూడా సమావేశానికి రాకపోవడం చర్చనీయాంశంగా మారింది.



7 నెలల తర్వాత..
తెలంగాణ భవన్‌కు కేసీఆర్

### ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు

రేపు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారోత్సవం

హాజరు కానున్న చంద్రబాబు

ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం

కేంద్రమంత్రులతో చంద్రబాబు భేటీ



ఏపీ సీఎం చంద్రబాబు రేపు ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకానున్నారు. ఈ క్రమంలో ఆయన కొద్దిసేపటి కిందట ఢిల్లీ చేరుకున్నారు. ఢిల్లీలో సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం చంద్రబాబు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చంద్రబాబు భేటీ కానున్నారు. కాగా, ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాసేపట్లో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ను బీజేపీ నేతలు కలవనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీని ఆహ్వానించాలని కోరనున్నారు.

# రైతు ద్రోహి జగన్

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్



వివరాలు 2లో

**అమరావతి : చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 19 పల్లె వెలుగు ౦తంతంతంతంతంతంత** రైతు ద్రోహి జగన్ అని, వైసీపీ పాలనలో ఏనాడూ అన్నదాతలను పట్టించుకున్న పాపాన పోలేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. మునిగిపోతున్న తన పార్టీని కాపాడుకోడానికి జగన్ వేస్తున్న పిల్లి మొగ్గలను ప్రజల గమనిస్తున్నారని, మరోసారి ఆయనను నమ్మే పరిస్థితే లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. వైసీపీ 5 ఏళ్ల పాలనలో ఏనాడూ రైతులను పట్టించుకోలేదన్నారు. జగన్ అసమర్థ పాలన వల్ల గడిచిన 5 ఏళ్లలో ఎందరో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు.

# ఢిల్లీ నూతన సీఎంగా రేఖా గుప్తా...

ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం

నూతన సీఎం ఎవరంటూ కొనసాగిన ఉత్కంఠ

నేటి సాయంత్రం ఢిల్లీ బీజేఎల్పీ సమావేశం

రేఖా గుప్తా సీఎంగా ఏకగ్రీవ నిర?యం

డిప్యూటీ సీఎంగా పర్వేశ్ వర్మ... స్పీకర్ గా విజయేంద్ర గుప్తా!

2లో



# టీటీడీ సేవలను సరళీకృతం చేస్తాం: నారా లోకేశ్

శ్రీవారి దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు

దర్శనానికి భక్తులు బారులు తీరకుండా చర్యలు తీసుకుంటామన్న లోకేశ్

టీటీడీ సేవలు ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయని వ్యాఖ్య

2లో



# చంద్రబాబుకు సెక్యూరిటీ కూడా లేకుండా చేస్తా: జగన్

గుంటూరు మిర్చియార్డులో పర్యటించిన జగన్

ఈసీ ఆదేశాలను లెక్కచేయని వైనం

మళ్లీ వచ్చేది వైసీపీ అని ధీమా



# చిదిమేస్తున్నాం

మాయమాటలో, విష సంస్క ృతో అభంశుభం తెలియని బాలికలను విషవలయంలోకి నెట్టేస్తోంది. ఆ వలయంలో చిక్కిన వారి జీవితాలు అగాధంలో పడిపోతున్నాయి. తర్వాత లేచి చూస్తే.. అంతా చీకటే. ఎంతో భవిష్యత్తును చూడాల్సిన మైనర్లు జీవఛహేలుగా మిగిలిపోతున్నారు. మైనర్లపై ఇటీవల అత్యాచారాలు జరుగుతున్న ఉదంతాలెన్నో నమోదవుతున్నాయి. ఈవారం పది రోజుల్లోనే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అనేక ఘటనలు పోలీసు కేసులయ్యాయి. కేసుల దాకా రానివీ మరెన్నో ఉంటాయి. వీరికి న్యాయం జరుగుతుందా, నిందితులకు శిక్ష పడుతుందా.. ఇంతవరకే మనం ఆలోచించగలం. కానీ అఘాయిత్యానికి గురైన మైనర్లు, మహిళల భవిష్యత్తు మాత్రం గాడాంధకారమే. పోలీసులు కఠినంగా వ్యవహరిస్తే కొంతవరకైనా కట్టడి అయ్యే అవకాశం ఉంటుంది.

**మాయ మాటలతో వ్యభిచారంలోకి** అనకాపల్లి జిల్లాకు చెందిన 17ఏళ్ల బాలికను కాకినాడ జిల్లా పెద్దాపురానికి చెందిన చందు ప్రేమపేరిట మాయమాటలు చెప్పి గతేడాది చివరల్లో ఇక్కడకు తీసుకువచ్చాడు. ఆ తర్వాత తన ప్రణాళిక ప్రకారం బాలికను వ్యభిచారంలోకి దింపేందుకు తన తల్లిని వినియోగించాడు. ఈ కూపంలో ఆ బాలికకు ఇనెక్షన్ సోక డంతో వైద్యం చేయించారు. బాధలతోపాటు తల్లీకొడుకులు పెట్టే బాధలు భరించలేక గతేడాది చివర్లోనే ఆమె చీమలమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. చికిత్సలో ఆ బాలిక ఆరోగ్యం మరింత క్షీణించింది. పోలీసులకు ఫిర్యాదు అందడంతో తీగలాగితే డొంక కదిలింది. పెద్దాపురం పోలీసులు రంగప్రవేశం చేసి బాలికను మోసగించి, వేధింపులకు పాల్పడిన తల్లీకొడుకులను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బాలిక ఆస్పత్రిలో అవసానదశలో చికిత్స పొందుతోంది. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**ప్రేమ పేరిట వేధించి.. ఆత్మహత్యకు పురిగొల్పి..** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం మాధవపట్నంలో అనుసూరి విఘ్నేశ్ అనే యువకుడి వేధింపులకు తాళలేక మూడు రోజుల కిందట 17 ఏళ్ల బాలిక ఆత్మహత్యకు పాల్పడింది. గతంలో అతడు ఆ బాలికను ప్రేమపేరిట వేధించేవాడు. దీంతో ఆమె ఫిర్యాదు మేరకు సామర్లకోట పోలీసులు అప్పట్లో అతడిపై ఎస్సీ, ఎస్టీ, పోక్సో సహా వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసి జైలుకు పంపారు. కొన్నాళ్లకు బెయిల్‌పై బయటకు వచ్చిన అతడు ఆ బాలిక వద్దకు వెళ్లి పెళ్లి చేసుకుంటానని తనపై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని ఒత్తిడి చేశాడు. మాయమాటలకు లొంగిన ఆ బాలిక వివాహం చేసుకుంది. కొంతకాలం అదే గ్రామంలో ఇద్దరూ కాపురం పెట్టారు. ఇటీవల కాలంలో ఆమెపై వేధింపులు పెరిగాయి. రెండు రోజులుగా వారిద్దరి మధ్య ఘర్షణలు జరగ్గా ఆమెను శారీరకంగా వేధించాడని తెలిసింది. సోమవారం రాత్రి ఆమె అనుమానాస్పదస్థితిలో మ ృతి చెందింది. కేసు నమోదు చేసిన పోలీసులు విఘ్నేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

**ఫొటోలు పంపి.. వేధించాడు...** రాజమహేంద్రవరం నగరానికి చెందిన ఓ అమ్మాయికి ఓ యువకుడు పదేపదే ఫోన్లు చేసి వేధిస్తున్నాడు. ఆమె ఎన్ని ఫోన్ నెంబర్లు మార్చినా ఫలితం లేకపోతోంది. చివరికి ఆమె తండ్రికి ఆమె పర్సనల్ ఫొటోలు పంపించాడు. అది చూసి ఆ తండ్రి గుండె పగిలినంత పనైంది. కూతురిని గట్టిగా నిలదీస్తే కథ బయటకు వచ్చింది. ఆ కుర్రాడు ఆ అమ్మాయితో చదువుకున్నవాడే. ఆ రోజుల్లో చనువుండేది. ఇప్పుడు ఆ అమ్మాయికి పెళ్లి నిశ్చయం కావడంతో ఆ అబ్బాయి తీరు విపరీతమైంది.

**సోషల్ మీడియా ఓ కత్తి..**

**– డాక్టర్ కర్రి రామారెడ్డి, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు** సోషల్ మీడియా ఓ కత్తి వంటిది. దానితో మంచి చెడూ రెండూ ఉన్నాయి. అయితే చెడు మార్గంలోకి వెళ్లడానికి ఈరోజు యువత దానిని ఎక్కువగా వాడుతోంది. చెడు కంటెంట్ కూడా విపరీతమైన లభ్యత వల్ల బాలలు సైతం కొన్ని కేసుల్లో ఉండడం మనం చూస్తున్నాం. పిల్లల సెల్‌ఫోన్లను పెద్దలు గమనిస్తూ ఉండాలి. తల్లిదండ్రులు కూడా పిల్లలతో స్నేహభావంతో మెలుగుతూ అన్ని విషయాలనూ గమనిస్తూ, ఆరా తీస్తూ ఉండాలి. ఆదర్శనీయులు, మార్గదర్శకులు, నీతి కథలు, జీవితంపై చెడు చూపించే ప్రభావం, కుటుంబ విలువలు వంటి వాటిని నూరిపోస్తూ ఉంటే మంచిది. .

## ప్రతి విద్యుత్ సమస్య పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్. వినియోగించండి. జిల్లా కలెక్టర్



ములుగు జిల్లా న్యూస్ ఫిబ్రవరి 19( నంది పత్రిక ) ములుగు జిల్లా విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడం లో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీనంబర్ కు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్, 24/7 వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరాలో తలెత్తే ఇబ్బందులు అనగా : ట్రాన్సార్మర్ల ఫేయిల్యూర్లు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ , లోవోల్టేజి , బ్రేక్ డౌన్స్, , ప్రమాదభరింతగా ఉన్న స్థంబాలు , వైర్లు తదితరవి . విద్యుత్ బిల్లుల సమస్యలు అనగా : పేరు మార్పు , బిల్లులలో తేడాలు, బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న . విద్యుత్ మీటర్లలో సమస్యలు, అన గా, ఆగిపోయిన మీటర్లు, పోయిన మీటర్లు. విద్యుత్ సర్వీసు ల సమస్యలు అనగా, నూతన సర్వీసు మంజూరు మరియు సర్వీస్ క్యాన్సలేషన్. అన్ని రకాల విద్యుత్ సేవలో ఉన్నటు వంటి సమస్యలు. పరిష్కరించాలి మొదలగు అన్ని రకాల విద్యుత్ సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 19 12 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు . ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తుపెట్టుకునేలా టోల్ ఫ్రీ నంబర్ 1912 ను విస్త ృతంగా ప్రచారం చేపడుతున్నామని చెప్పారు. అలాగే రైతులకు అవగాహన కల్పించడం కొరకు ఈ నంబర్ ను ప్రతి ట్రాన్సార్మర్ల పై ముద్రించామని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. వినియోగదారుల అభిప్రాయం కూడా తీసుకోబ డుతుందని అన్నారు. 1)ముఖ్యమయిన కార్యాల యాలకి నిరంతర విద్యుత్ సరఫరా కి తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ అదికారులని నిర్దేశించడం జరిగినదని కలెక్టర్ తెలి పారు. మండల విద్యుత్ ఆధికారుల మొబైల్ నంబర్స్ : 1)ములుగు :9440814942 2)మల్లంపల్లి :833392 3909 3)వెంకటాపూర్ :9440814859 4)గోవిందా రవపేట:9440814857 5)తాడ్వాయి :7901678229 6)ఏటురానాగరం :9440814867 8)కన్నాయిగూడెం :7901678232 9)మంగపేట్ :9440814941 10)వాజేడు :9440159490 11)న.వెంకటాపూర్ :944081475

# రైతు ద్రోహి జగన్

రైతులకు ధాన్యం బకాయిలు చెల్లించకుండా ముఖం చాటేసిన ఘనుడన జగన్ అని మండిపడ్డారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులున్నా... ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల ధాన్యం బకాయిలను సీఎం చంద్రబాబు చెల్లించారని మంత్రి తెలిపారు. వైసీపీ హయాంలోనే మిర్చి కనీస ధర 7 వేలుగా నిర?యించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ధర నిర?యంపై అప్పట్లోనే రైతులు ఆందోళనకు దిగినా జగన్ పట్టించుకోలేదని, చివరకు మిర్చి ధరలు పడిపోయినా కొనుగోలు చేయలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతు వ్యతిరేకిగా, ద్రోహిగా ముద్రపడిన జగన్ ను ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసి తగిన గుణపాఠం చెప్పారన్నారు. జగన్ అసమర్థతను గ్రహించిన వైసీపీ నేతలు ఒక్కొక్కరిగా వైసీపీని వీడిపోతున్నారన్నారు. దీంతో చేసేదేమీ లేక, పార్టీని కాపాడుకోడానికి రైతులపై మొసలి కన్నీరు కారుస్తూ మిర్చి రైతుల పరామర్శ పేరుతో కొత్త డ్రామా తెర తీశారన్నారు. జగన్ నమ్మే పరిస్థితిలో రైతులే కాదు వైసీపీ నేతలే లేరన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని ఎన్నికల అధికారులు హెచ్చరించినా, నియంతలా గుంటూరు మిర్చి యార్డుకెళ్లి నానా యాగీ చేశారన్నారు. జగన్ కు ప్రజాసామ్యంపైనా, చట్టాలపైనా గౌరవం లేదని మంత్రి సవిత ఆ ప్రకటనలో మండిపడ్డారు.

# ఢిల్లీ నూతన సీఎంగా రేఖా గుప్తా...

ఢిల్లీ కొత్త సీఎం ఎవరన్న ఉత్కంఠకు బీజేపీ హైకమాండ్ తెరదించింది. ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా పేరును ఖరారు చేశారు. రేఖా గుప్తా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. రేఖా గుప్తా గతంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ఆమె ప్రఖ్యాత ఢిల్లీ యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేశారు. కాగా, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేశ్ వర్మ సీఎం రేసులో ముందున్నారంటూ వార్తలు వినిపించాయి. అయితే, అనూహ్య రీతిలో బీజేపీ అధిషా'నం రేఖా గుప్తాను సీఎంగా ఎంపిక చేసింది. ఈ సాయంత్రం ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ నిర?యం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇక, కేజ్రీవాల్ ను మట్టికరిపించడంద్వారా పెను సంచలనం స ృష్టించిన పర్వేశ్ వర్మను డిప్యూటీ సీఎం పదవి వరించింది. స్పీకర్ గా విజయేంద్ర గుప్తాను ఎంపిక చేశారు. రేపు సీఎంతో పాటు ఆరుగురు క్యాబినెట్ మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయి. 27 ఏళ్ల సుదీర విరామం తర్వాత ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. దాంతో రేపటి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చనున్నారు. రేపు మధ్యాహ్నం 12.35 గంటలకు ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని తెలుస్తోంది.

# టీటీడీ సేవలను సరళీకృతం చేస్తాం: నారా లోకేశ్

తిరుమల శ్రీవారి దర్శనానికి ప్రతి రోజు 60 వేలకు పైగా భక్తులు వస్తున్న సంగతి తెలిసిందే. భారీ సంఖ్యలో భక్తులు వస్తుండటంతో దర్శనానికి సంబంధించి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. క్యూ కాంప్లెక్స్ లలో గంటల తరబడి భక్తులు వేచి ఉండాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. టికెట్ బుకింగ్, ఆలయ సర్వీసులను సరళీక ృతం చేస్తామని తెలిపారు. టీటీడీ ఆన్ లైన్ సేవలు ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయని... భక్తులను ఆలయాలకు మరింత చేరువ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిరుపతిలో జరుగుతున్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో రెండో రోజు కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# చంద్రబాబుకు సెక్యూరిటీ కూడా లేకుండా చేస్తా: జగన్

గుంటూరు మిర్చి యార్డ్ పర్యటనకు వైసీపీ అధినేత జగన్ వెళ్లిన సంగతి తెలిసిందే. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పర్యటనకు అనుమతి లేదని జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆయన తన పర్యటనకు వెళ్లారు. జగన్ తన పర్యటన సందర్భంగా మిర్చి రైతులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతిపక్ష నేత అయిన తనకు ప్రొటోకాల్ ఇవ్వలేదని మండిపడ్డారు. ఎన్నికల కోడ్ అంటూ... కనీస పోలీస్ భద్రతను కూడా కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో మిర్చి రైతులకు అత్యధిక మద్దతు ధర ఇచ్చామని జగన్ చెప్పారు. ఇప్పుడు రైతు సమస్యలపై మాట్లాడేందుకు వస్తుంటే... తనను అడ్డుకున్నారని మండిపడ్డారు. మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని... అప్పుడు చంద్రబాబుకు సెక్యూరిటీ కూడా లేకుండా చేస్తామని వ్యాఖ్యానించారు. రైతుల కష్టాలు చంద్రబాబుకి పట్టడం లేదని విమర్శించారు. జగన్ గుంటూరు పర్యటనకు ఈసీ అనుమతిని నిరాకరించింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉందని తెలిపింది. అయినా ఈసీ ఆదేశాలను ఉల్లంఘించి జగన్ గుంటూరు పర్యటన చేపట్టారు. ఈనాటి పర్యటనపై ఈసీ తదుపరి చర్యలు తీసుకుంటుందా? లేదా? అనేది వేచి చూడాలి.

# బీజేపీకి సవాల్...

**ఫ 50 మంది ఓటర్లకు ఒక బాధ్యుడు** కాంగ్రెస్‌పార్టీ కంటే ముందుగానే అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ ప్రచారంలో కొంత వెనుకబడినా ఇప్పుడిప్పుడే క్షేత్రస్థాయిలో ప్రత్యేక కార్యాచరణతో కదులుతోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో చిన్నమైల్ అంజిరెడ్డిని, ఉపాధ్యాయ స్థానంలో మల్క కొమురయ్యను అభ్యర్థులుగా రంగంలోకి దింపింది. కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, ఎంపీలు ధర్మపురి అరవింద్, రఘునందన్‌రావు, గోడెం నగేశ్, ఎమ్మెల్యేలు వెంకటరమణారెడ్డి, ధన్‌పాల్‌సింగ్, రాకేశ్‌రెడ్డి, రామారావుపటేల్, మహేశ్వర్‌రెడ్డి, పాయల్ శంకర్, డాక్టర్ హరీశ్‌తోపాటు ముఖ్యనాయకులను, క్రియాశీలంగా వ్యవహరించే నేతలకు గెలుపు బాధ్యతలను అప్పగించింది. ఇప్పటికే ఆ పార్టీశ్రేణులు నియోజకవర్గ పరిధిలో ఉన్న పట్టభద్రుల స్థానంలో, ఉపాధ్యాయ స్థానంలో ఉన్న ఓటర్లను బూత్ స్థాయిలో గుర్తించి వారి ఫోన్ నెంబర్లతో సహా వివరాలను సేకరించి నమోదు చేసుకున్నారు. 25 నుంచి 50 మంది ఓటర్లకు ఒక బాధ్యుడిని నియమించి అతని ద్వారానే ఓటు పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. పార్టీ ప్రచార బాధ్యతను ఓటరును సానుకూల పరిచి పోలింగ్ బూత్‌కు తీసుకువచ్చి ఓటు వేయించే బాధ్యతను ఆయా గ్రామ శ్రేణులకు అప్పగించారు.

**ఫ ఆత్మీయ సమ్మేళనాలు, సోషల్ మీడియా వారియర్స్ సమావేశాలు** అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో ఇప్పటికే ఆత్మీయ సమ్మేళనాలు, సోషల్ మీడియా వారియర్స్ సమావేశాలు నిర్వహించి అనుసరించవలసిన విధానాలను వివరించారు. మండల స్థాయిలో ఓటర్ల సమావేశాలు కూడా ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ కూడా ఓటర్లను కలువడానికి ఇదే విధానాలను అవలంబిస్తుండడంతో పోటాపోటీ వాతావరణం నెలకొంటున్నది. కేంద్రమంత్రితోపాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని ఆశిస్తున్న నేతలు ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఇక్కడి గెలుపు వారందరికి సవాల్‌గా మారింది.

**ఫ ప్రచారానికి దూరంగా సీనియర్లు** కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహాతోపాటు 23 మంది ఎమ్మెల్యేలు కూడా పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి విజయం కోసం క ృషిచేస్తున్నారు. దీంతో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మక పోటీ సాగుతున్నదనే చర్చ జరుగుతున్నది. 2019లో జరిగిన ఎన్నికల్లో పట్టభద్రుల స్థానంలో పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి సుగుణాకర్‌రావుకు 15,077 ఓట్లు పోలయ్యాయి. ఆయన అప్పుడు మూడోస్థానంలో ఉండగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన మాజీ మంత్రి జీవన్‌రెడ్డి 56,698 ఓట్లు సాధించి గెలుపొందారు. ఇప్పుడు ఆశావహులు పోటాపోటీగా ఓటర్ల నమోదు కార్యక్రమం చేపట్టిన ఫలితంగా 3,55,159 మంది పట్టభద్రులు ఓటర్లుగా ఉన్నారు. 27,088 మంది ఉపాధ్యాయ ఓటర్లుగా ఉన్నారు. ఇక్కడి నుంచి బీజేపీ అభ్యర్థులుగా పోటీచేయడానికి కరీంనగర్‌కు చెందిన కిసాన్‌మోర్చా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి పి సుగుణాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక ృషా?రెడ్డి, మంచిర్యాలకు చెందిన రఘునాథ్‌రావు ప్రయత్నాలు చేశారు. పార్టీ పట్టభద్రుల అభ్యర్థిగా అంజిరెడ్డిని తెరపైకి తెచ్చింది. సుగుణాకర్‌రావు, రామక ృషా?రెడ్డి ఇప్పటి వరకు ఎక్కడా పార్టీ అభ్యర్థికి అనుకూలంగా ప్రచారంలో కనిపించడం లేదు. వారు అభ్యర్థి ఎంపిక విషయంలో అసంత ృప్తితో ఉన్నారని ప్రచారం జరుగుతున్నది. కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ అభ్యర్థి గెలుపు బాధ్యతను తీసుకోవడం, పార్టీకి అనుబంధంగా ఉండే పలు విభాగాలు, సంస్థలు అంకిత భావంతో పనిచేసేతత్వంగల నాయకులు, కార్యకర్తలు ఉండడం పార్టీ ఆలోచనపరులు వేరే వారికి ఓటు వేసే అవకాశం లేక పోవడం పార్టీ అభ్యర్థికి కలిసివచ్చే అంశాలుగా నిలుస్తున్నాయి. ఉపాధ్యాయ స్థానంలో బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య ఒక్కరే రాజకీయ అభ్యర్థి కావడం గమనార్హం. మిగతావారంతా ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పోటీలో ఉన్నారు. ఈరెండు స్థానాలను పక్కాగా సాధించుకుంటామనే ధీమాతో బీజేపీ వ్యవహరిస్తుండగా, అధికార కాంగ్రెస్‌పార్టీ కూడా అంతే ధీమాను ప్రదర్శిస్తుండడం ఆసక్తికరంగా మారింది.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన : జిల్లా న్యాయ విజ్ఞాన సేవా సంస్థ



ములుగు జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 19 పల్లె వెలుగు ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండలం ప్రాజెక్టునగర్ గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ,మోటర్ వెహికిల్ చట్టం గురించి,విద్యాహక్కు చట్టం గురించి ,బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి ,బాలకర్మికుల చట్టాల గురించి, ఆస్థిహక్కు చట్టం గురించి, పొక్సో చట్టం గురించి, మరియువిద్యార్థులు తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల క్రమశిక్షణతో బాధ్యతయుతంగా గౌరవ మర్యాదలతో మెలగాలని మరియు ఉచిత న్యాయం గురించి విద్యార్థులకుఅవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్,ఏజిపి బాలుగు చంద్రయ్య,ప్రధానోపాధ్యాయులు ఏ. చేరాలు, ఏ. పద్మావతి, స్వరూప, సరస్వతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పనిచేస్తున్న పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడి ధాత్రుత్వం.





**రంగులతో మెరుస్తున్న బోడగుట్ట తండ పాఠశాల**

కేసముద్రం, ఫిబ్రవరి 19పల్లె వెలుగు కేసముద్రం మండలం లోని పీక్లా తండ శివారు బోడ గుట్ట తండ ప్రాథమిక పాఠశాల భవన సముదాయం పెయింటింగ్ తో కళకళలాడుతోంది. ఆ పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు డి.వి. రమణ తన సొంత నిధులు రూ.25 వేలతో పాఠశాలకు రంగులు వేయించాడు. మూడు గదులు, ప్రహరి, వంటగది, కిటికీలు, తలుపులు, జెండా గద్దె, మూత్రశాలలు అన్నింటికి వివిధ రంగులతో కూడిన పేయింటింగ్ వేయించి తన ధాత ృత్వాన్ని చాటుకున్నారు. పాఠశాల గదులు రంగులు వెలసి పేలిపోయినట్లు ఉండడంతో పనిచేస్తున్న పాఠశాలను తన సొంత ఇల్లులా భావించి రంగులు వేయించడం ఆయన పెద్దమనసును చాటుతుంది. పాఠశాల సహ ఉపాధ్యాయుడు గనె యాదగిరి తనకు అన్ని విషయాల్లో సహకరిస్తున్నారని ఈ సందర్భంగా హెచ్.ఎం. డి.వి.రమణ తెలిపారు.

## బాధలో ఉన్న గ్రామ ఆడబిడ్డకు రూ.65 వేల ఆర్థిక సహాయం అందజేత.




కేసముద్రం, ఫిబ్రవరి 19పల్లె వెలుగు నడివాడ గ్రామానికి చెందిన పంగ సునీత భర్త పంగ యాకన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా కల్వల గ్రామ ఎస్సీ కాలనీ యువత ఆధ్వర్యంలో ఆ పేద కుటుంబానికి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో దాతల సహకారంతో రూ.65169 లను నడివాడ గ్రామ పెద్దల సమక్షంలో సునీతకు మంగళవారం సాయంత్రం అందించారు. కల్వల గ్రామానికి చెందిన కందిపాటి నాగయ్య ఎల్లమ్మల కూతురు సునీతను నడివాడ గ్రామానికి చెందిన పంగ యాకన్నతో 2012వ సంవత్సరంలో వివాహం జరిపించగా వారికి ఒక పాప, బాబు జన్మించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన యాకన్న చనిపోవడంతో పెద్ద దిక్కులేనిదిగా మారిపోయింది. అంతకుముందే సునీత అత్త, మామ లు చనిపోగా భర్త కూడా చనిపోవడం బాధాకరం. ఎలాంటి ఆస్తిపాస్తులు లేని ఆ పేద కుటుంబానికి సహకరించిన దాతలందరికీ పేరుపేరునా కాలనీ యువత ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోడేటి దినేష్, ఆరెపు అనూఫ్, వేల్పుల యాకన్న, జల్లె హరీష్, ఆరెపు చంటి, ఆరెపు నరేష్, బొడ్డు మల్లేష్, దాసరి నరేష్, ఆరెపు నవీన్, మూరగుండ్ల ప ృథ్వి, నర్రా రత్నం, జల్లే మహేష్, ఆరెపు మల్లేష్, కందిపాటి ఉపేందర్, మునీకుంట్ల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిన్న సంజీవను పరామర్శించిన మార్కెట్ చైర్మన్ సంజీవ రెడ్డి.



కేసముద్రం, ఫిబ్రవరి 19పల్లె వెలుగు ఖమ్మం లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కల్వల గ్రామానికి చెందిన జిన్నా సంజీవను బుధవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి పరామర్శించారు. జిన్న సంజీవ ఇటీవల ప్రమాదానికి గురి కావడంతో ఖమ్మం జిల్లా కేంద్రంలో ఇందుస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. జిన్న సంజీవను పరామర్శించిన అనంతరం డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిలు అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మార్కెట్ చైర్మన్ తో పాటు ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కూరెల్లి సతీష్, మెందు శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.


## రైస్ మిల్లులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



కేసముద్రం, ఫిబ్రవరి 19పల్లె వెలుగు : బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ సాయి, జగదాంబ రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె.వీరబ్రహ్మచారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైస్ మిల్లులోని రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం సూచించిన జిల్లా లక్ష్యం ప్రకారం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీలను షెడ్యూల్ ద్వారా వెంటనే చేయాలన్నారు. ఖరీఫ్ 2024-25 కు సంబంధించి సీఎంఆర్ లక్ష్యాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వేగంగా చేయాలని మిల్లర్లను ఆదేశించారు. మిల్లులకు సంబంధించి పూర్తి వివరాల రికార్డులను క్రమం తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా యంత్రాంగం, సంబంధిత శాఖలు నిత్యం రైస్ మిల్లులలో తనిఖీలు నిర్వహిస్తామని, ఇట్టి విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై క ృష?వేణి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## సిసిఐ పూర్తిగా పత్తి కొనుగోలు చేయాలి

ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 19 పల్లె వెలుగు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ద్వారా ములుగు జిల్లాలో రైతుల వద్ద ప్రతి పంటను వెంటనే కొలుగోలు చెయ్యాలి. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా డిమాండ్. ములుగు. ములుగు జిల్లా పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కనుక ములుగు జిల్లాలో ప్రతి పంట లేటుగా కాపు దశలోకి రావడం జరిగింది. ఈ జిల్లాలో సుమారు 15000 ఎకరాల్లో పత్తి పంట సాగు అయిందన్నారు. సీసీఐ కొనుగోలు సాంకేతిక కారణాలతో బంద్ కావడం మూలంగా అమాయక రైతులు ఆర్థిక



బలహీనలతో తక్కువ ధరకే స్థానిక వ్యాపారస్తులకు అమ్ముకోవడం మూలంగా మద్దతు ధర రాక అప్పుల పాలవుతున్నారన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ను ములుగు జిల్లాలో ఫిబ్రవరి నెల పూర్తి వరకు కొనుగోలు జరిగేటట్లుగా వెంటనే ప్రారంభించి జిల్లా అధికారులు చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేసినారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా. లేనిచో రైతాంగమున సమీకరించి ఆందోళన పోరాటాలను ఉద ృతం చేస్తామని ప్రభుత్వంలో హెచ్చరించారు.

## మండల పరిషత్ లో కార్యదర్శులతో జడ్పీ సీఈవో సమీక్ష సమావేశం.

కేసముద్రం, ఫిబ్రవరి 19పల్లె వెలుగు : కేసముద్రం మండల పరిషత్ కార్యాలయాన్ని బుధవారం పరిశీలించిన జడ్పీ సీఈఓ పురుషోత్తం పంచాయతీ కార్యదర్శులతో గ్రామాలలో నీటి సమస్య, ఇందిరమ్మ ఇళ్ల పథకంపై సమీక్షించారు. వేసవిలో గ్రామాల్లో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఎండలు అధికంగా ఉండటంతో గ్రామాలలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందన్నారు. నీటి సమస్య రాకుండా గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు అధికారులు గ్రామాలను సందర్శించి నీటి సమస్యలను పరిశీలించాలన్నారు. పశువులు సైతం ఎండాకాలంలో నీటికోసం ఇబ్బందులు పడతాయని, గ్రామాలలో నీటిని ఏర్పాటు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు అర్హుల ఎంపికలు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి, మిషన్ భగీరథ ఏఈ అనూష, సూపరింటెండెంట్ సత్య ప్రకాష్, పవన్, క ృష?, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.



# శ్రీ పూదోట మఠంలో మహా శివరాత్రి మహోత్సవములు.




**బేతంచెర్ల ఫిబ్రవరి 19 పల్లె వెలుగు .** ..బేతంచెర్ల పట్టణంలోగల శ్రీ పూదోట లింగావ దూత స్వామి మఠం నందు,మహా శివరాత్రి పర్వ దినం,మాఘ బహుళ త్రయోదశి రోజు( 25/2/25 )మంగళవారం నాడు, పంచాక్షరీ నామ స్మరణ సంకీర్తన కార్యక్రమం ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరుగును.భక్తులకు ఉదయం మరియు రాత్రి అల్పాహారం ఏర్పాటు చేయు బడును .శ్రీ పూదోట మఠం నందున్న భేతేశ్వర శివలింగానికి, సామూహిక అన్నాభిషేకం ఉదయం 10 గంటలనుండి జరుగును. అనంతరం భక్తులందరికి అన్న ప్రసాద వితరణ ఉంటుంది.26 వతేది బుధవారం నాడు ఉదయం 4 గంటలనుండి రాత్రి 9 గంటల వరకు, భక్తులచే రుద్రాభిషేఖములు, వేద పండితుల ద్వారా నిర్వహింతురు.సాయంత్రం 6 గంటలనుండి కీ.శే.గుండా మోహన్ రావు ఇంటి నుండి ఉత్సవ విగ్రహలను ఊరేగింపుగా తీసుకు రావడం జరుగుతుంది.రాత్రి 7 గంటలనుండి 9 గంటల వరకు, శ్రీ సీతారామాంజనేయ భజన మండలి వారిచే భజన కార్యక్రమం జరుగును.రాత్రి 9గంటల 30 నిమిషాలనుండి,మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేఖము లింగోదవే కాలము వరకు రాత్రి 12 గంటల30 నిముషాల వరకు జరుగును.రాత్రి ( 1) ఒంటి గంట నుండి 2 గంటల 30 నిమిషాల వరకు, మ ృత్యుంజయ హోమము జరుగును.అనంతరం బ్రహ్మీ ముహూర్తం లో, తెల్లవారుజామున 3-30ని.లు. నుండి 5 గంటలవరకు, శివ పార్వతుల కళ్యాణము జరుగును.ఈ కార్యక్రమాలను పురోహితులు ఎ. శివరామ శర్మ, కె.ప్రభాకర రావు, శ్రీనివాస మోహన్ ( శ్రీను)నిర్వహింతురు.హోమములో పాల్గొను భక్తులు పూర్తి వివరాల కొరకు, జివిస్. గుప్తా,(94403 60801),అనుముల గోవిందు ( 94403 36166),బచ్చు లక్ష్మి నారాయణ (92474 55151), కె. ప్రభాకర రావు (అర్చకులు) (95024 13646) కు, మరియు ఎస్. రామిరెడ్డి (99124 79502) ఫోన్ నెంబర్లకు సంప్రదించ గలరని శ్రీ పూదోట మఠం కమిటి బ ృందం వారు తెలిపారు.



## శ్రీశైలం కు ఇరుముడితో నెట్టేకల్ శివ స్వాములు



**ఆదోని ప్రతినిధి,ఫిబ్రవరి 20,పల్లె వెలుగు :** ఆదోని మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామానికి చెందిన దాదాపు 39 మంది శివ స్వాములు ఇరుముడితో శ్రీశైలం కు బయలు దేరి వెళ్లారు.బుధువారం ఉదయం స్థానిక శివాలయం నందు ఇరుముడితో బయలుదేరి పురవీధుల్లో ఊరేగింపు గా గ్రామ పొలిమేర వరకు వెళ్లి అక్కడి నుండి ప్రత్యేక వాహనాల్లో వెళ్లారు...ఈ కార్యక్రమంలో గురుస్వాములు రామంజి, అంగడి అమ్బరేశ్ గౌడ్,శివస్వాములు బలిజ చంద్ర శేఖర్, ఈరన్న గౌడ్,తిమ్మ రెడ్డి,వైబీ ఈరన్న,మహేష్ యాదవ్,వీరభద్ర ,నర్సిరెడ్డి, జేశ్వత రెడ్డి,మల్లికార్జున, వీరేశ్,మంజు,రవి, గొల్లశేఖర్, బలిజ శేఖర్, బలిజ నాగరాజు,బలిజ బసవరాజు, బలిజ బసవరాజు,తదితరులు పాల్గొన్నారు.

# చుంచులూరు ఉపాధ్యాయునికి అరుదైన పురస్కారం



**మద్రిపాడు ఫిబ్రవరి 19 పల్లె వెలుగు :** చుంచులూరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మున్నెల్లి శివ శంకరయ్యను పిలోమ్ ట్రోఫి సొసైటీ ఆఫ్ ఇండియా వారు తెలుగు తేజం అనే జాతీయ పురస్కారము నకు ఎంపిక చేసి,ఆ అవార్డు ను విజయ నగర సామ్రాజ్య అధినేత, తెలుగు వల్లభుడు,తెలుగు క వి,ఆంధ్ర బోజులైన శ్రీ క ృష? దేవరాయలు వారి 18 వ తరం వారసులు రాజ మాత గారైన శ్రీమతి లలితా రాణి శ్రీ రంగదేవరాయులు చేతుల మీదుగా కరా?టక లోని హంపి (ఆనెగొంది) నందలి రాజ మాత స్వగ ృహం నందు సొసైటీ వ్యవ స్థాపక అధ్యక్షుడు అద్దంకి రాజ యోన ఆధ్వర్యంలో ప్రధానం చేసారు.వీరు రచించిన చారిత్రక గ్రంధాలు,తాళ పత్ర గ్రంథ పరిష్కారములకు,దారపు ప్రతిమలు తయారీ విధానానికి గాను అవార్డు తో సత్కరించినట్లు నిర్వాహకులు తెలిపారు.అనంతరం శివ శంకరయ్య రాజ మాతకు తాను తయారుచేసిన శ్రీక ృష? దేవరాయలు దారపు ప్రతిమను అందించగా,ఆసక్తిగా తిలకించి తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.తమ పాఠశాల ఉపాధ్యాయుడికి అరుదైన గౌరవం లభించడం పట్ల చుంచులూరు గ్రామస్తులు,సహచర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.



## విద్యార్థులకు కోడింగ్ స్కిల్స్ పై అవగాహన సదస్సు





**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 19 . పల్లె వెలుగు :**శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో, "టాలెంట్ షైన్" సహకారముతో "కోడ్ టు సక్సెస్: కాంప్రెహెన్సివ్ ట్రైనింగ్ ఫర్ అస్పిరింగ్ సాఫ్ట్‌వేర ప్రొఫెషనల్స్" అనే అంశంపై ఒక నెల శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం నేటి తరం విద్యార్థులకు కోడింగ్ స్కిల్స్ యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ వేణు, ఉదయ్‌లు ఎంఎన్‌సి కంపెనీల్లో ఉద్యోగం పొందేందుకు కావాల్సిన నేటి అవసరాల గురించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈరోజు ప్రతి విద్యార్థి ప్రోగ్రామింగ్ స్కిల్స్ నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, కోడింగ్ నేర్చుకోవడం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమానికి కెరియర్ డెవలప్‌మెంట్ సెల్ డీన్ డేవిడ్ సుకీర్తి కుమార్ ,కిషోర్ నాయుడు మరియు ఇంచార్జిలు హాజరయ్యారు.



# సబ్ డివిజన్, ఎఫ్ లైన్ కి సంబంధించిన పిటిషన్లను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టండి



## పైలెట్ ప్రాజెక్ట్ కింద రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న బ్లాక్ బౌండరీ లను పూర్తి చేయండి సిసిఎల్ఎ జయలక్ష్మి

**కర్నూలు, పల్లె వెలుగు......**రీ సర్వే జరిగిన గ్రామాల్లో సబ్ డివిజన్, ఎఫ్ లైన్ కి సంబంధించిన పిటిషన్లను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సిసిఎల్ఎ జయలక్ష్మి అని జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు.. బుధవారం విజయవాడ నుండి జిల్లా కలెక్టర్లతో సిసిఎల్ఎ గారు వీడియో కానారేన్స్ నిర్వహించారు.. ఈ సందర్భరేగా సిసిఎల్ఎ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్ట్ కింద రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న బ్లాక్ బౌండరీ లను త్వరితగతిన పూర్తి చేయాలని సిసిఎల్ఎ అని జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద జరుగుతున్న రీ సర్వే గ్రామాలను సందర్శించి రీ సర్వే సిబ్బందికి పలు సూచనలు ఇవ్వాలని సిసిఎల్ఎ అని జిల్లాల కలెక్టర్ లకు సూచించారు.. రెవెన్యూ సదస్సులలో, గ్రామ సభలో వచ్చిన అర్జీలకు ఎండార్స్మెంట్ లు నాణ్యతతో ఉండే విధంగా చూసుకోండి.. ఎఫ్ పి ఓ ఎల్ ఆర్ మ్యుటేషన్ ఫామ్ 8 జనరేషన్ కి సంబంధించిన పురోగతి అంతగా లేదని పురగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సర్వే ఏడి మునికన్నన్ తదితరులు పాల్గొన్నారు..

## డ్రైవర్ ,శ్రామిక్ గా శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు ఉద్యోగ మేళా




**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 19 . పల్లె వెలుగు :**నంద్యాల లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ లోని డ్రైవర్లు ,శ్రామిక్ గా శిక్షణ పొందిన నిరుద్యోగ అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వ ృద్ధి సంస్థ ద్వారా నవత ట్రాన్స్ ద్వారా ఆర్టీసీ లో డ్రైవర్ ,శ్రామిక్ గా శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు ఉద్యోగ మేళా నిర్వహించడము జరిగినది. ఈ ఉద్యోగ మేళాల కు ముఖ్య అతిథిగా గంగాధర రావు డిపో మేనేజర్ మరియు జిల్లా నైపుణ్యాభివ ృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి పాల్గొని అభ్యర్థు లకు డ్రైవర్ ,శ్రామిక్ లకు సంబంధించిన తగు జాగ్రత్తలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో నవత ట్రాన్స్ పోర్ట్ అధికారులు శివప్రసాద్ ఇంటర్వ్ లు నిర్వహించడం జరిగినది. ఈ జాబ్ మేళా లో 80 మంది అభ్యర్థులు పాల్గొని 52 మంది అభ్యర్థులు డ్రైవర్ ,శ్రామిక్ పోస్ట్ కు అర్హత సాధించారు. అసిస్టెంట్ మెకానిక్ (క్లీనర్) పోస్ట్ కు హెవీ లైసెన్స్ కలిగి ఉండి అర్హత కలిగి వారు డిపో మేనేజర్ ని సంప్రదించగలరు.

# ప్రతి వీధిలో పారిశుధ్యం పకడ్బందీగా నిర్వహించాలి





## నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు పారిశుధ్యంపై ఫిర్యాదులు రానీయొదు

**కర్నూలు పల్లె వెలుగు.......**నగరంలో ప్రతి వీధి చివరి వరకు పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ఆదేశించారు. బుధవారం ఆయన నగరంలోని ఆదిత్య నగర్, సంపత్ నగర్, గురు రాఘవేంద్ర నగర్, బిర్లా కాంపౌండ్, అలాగే వడ్డేగిరి కేవిఆర్ గార్డేన్స్ కాలనీ సమీపంలోని హంద్రీ నది పరివాహక ప్రాంతంలో జరుగుతున్న పారిశుద్ధ్య, జంగిల్ క్లియరెన్స్ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భరేగా కమిషనర్ మాట్లాడుతూ.. జన నివాసాలతో పాటు సమీపంలో ఉన్న నదీ పరివాహక ప్రాంతాల్లో, ఖాళీ స్థలాలను సైతం శుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలు ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. పారిశు ద్ధ్యానికి సంబంధించి ప్రజల నుండి పదేపదే ఫిర్యాదులు రానీయొద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రైనీ ఏఈ మహేష్, పారిశుద్ధ్య తనిఖీదారులు అనిల్ కుమార్, ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## సూర్య ఘర్ సోలార్ గురించి విస్తృత ప్రచారం



**డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 19** కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్య ఘర్ సోలార్ గురించి డోన్ విద్యుత్ శాఖ ఏఈ నాగేశ్వర్ రెడ్డి తన సిబ్బందితో డోన్ పట్టణంలోని పలు ప్రాంతాలలో సంచరిస్తూ విద్యుత్ వినియోగదారులు సోలార్ వినియోగించుకుంటే కరెంటు బిల్లు తక్కువతో పాటు ఆదాయం కూడా వస్తుందని అలాగే ప్రభుత్వం నుంచి 78 వేల రూపాయాలు వరకు సబ్సిడీ వస్తుందని అవగాహన కల్పించారు, అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ ఇంటి పై భాగంలో సోలార్ నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇంజనీర్ కుషిధర్, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీరాములు, జూనియర్ లైన్మెన్ ఉచ్చా రెడ్డి, ఆపరేటర్ సాయి పురుషోత్తం, సోలార్ ప్యానల్ కి సంబంధించిన ప్రైవేట్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండ సేంద్రియ ఎరువులు

### సేంద్రియ ఎరువుల పై రైతులకు అవగాహన



**సిరివెళ్ల పల్లె వెలుగు..** అన్నదాతలకు అండగా సేంద్రియ ఎరువులతొ పండించిన పంటలు అధిక దిగుబడులు ఇస్తాయని షణ్ముఖ ఆగ్రోటెక్ ఏ ఎస్ ఎమ్. సిహెచ్. శ్రీనివాసరావు, మార్కెటింగ్ డెవలప్మెంట్ ప్రతినిధి బోడ. నవీన్ కుమార్, రవీందర్ రెడ్డి. ఫీల్డ్ అసిస్టెంట్ బొక్క ,శ్రీను, రాజు ,రామక ృష? లు అన్నారు. ఈ సందరరేగా ఆళ్లగడ్డలో వారు మాట్లాడుతూ గత నెలబుధవారం వెస్ట్ గోదావరి జిల్లా, పెనుగొండ మండలం, చిన్న మల్లం గ్రామంలోషణ్ముఖ ఆగ్రోటెక్ సంస్థ ఆధ్వర్యంలో రైతు సోదరులకు సేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించామన్నారుఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూషణ్ముఖ అగ్రిటెక్ సంస్థరైతుసోదరులకుగత14సంవత్సరాలుగానాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా క ృషి చేస్తున్నారని తెలిపారు. పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. సేంద్రీయ ఎరువులువాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు.మా యొక్కఉత్పత్తులైన వామ్ గోల్డ్, కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్,టెర్మినేటర్ 11, తేజస్ ప్లస్,తేజల్ ,మోక్ష ,గార్డియను, సూష్మ పోషకాలైన భాగ్య ,భాగ్యమ్యాక్స్, సేంద్రీయ ఎరువులైన కీ అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన అలాగే ఏకలవ్య వాడి అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. రైతన్నలు రసాయనిక ఎరువులు వాడటం పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో సారం తగ్గడంతో పాటు రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ విషయం భూసార పరీక్షల్లో వెల్లడైందన్నారు కావున సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడి తో భూమిసారవంతంగాతయారవ్వడమే కాక పంట దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారన్నారు. రైతులకు వరి, కురగాయల పంటల పై వచ్చే చీడపీడల గురించివివరించడం జరిగిందన్నారు. కంపెనీ ఉత్పత్తులను గురించిరైతులకు అవగాహన కల్పించారు. పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరికరాలు అందజేసిన మంత్రి



**బనగానపల్లె ఫిబ్రవరి 19 పల్లె వెలుగు..** రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అవుకు లో ఉన్న సామాజిక వైద్య కేంద్రానికి వైద్య పరికరాలను అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య పరికరాలు లేకపోవడంతో పరీక్షలు నిర్వహించలేకపోవడం జరుగుతున్నది. గతంలో ఈ అంశాన్ని అక్కడి వైద్యులు,స్థానిక తెలుగుదేశం నాయకులు బీసీ జనార్దన్ రెడ్డి ద ృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన తన సొంత నిధులు రూ. 25 లక్షలతో సమకూర్చిన అత్యాధునిక మెడికల్ పరికరాలను బుధవారం పంపిణీ చేశారు. ఇందులోడెంటల్ పరికరాలతో సహా 3 రకాల మెడికల్ పరికరాలను ఆస్పత్రి వైద్యులకు అందజేయడం జరిగింది. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ ఆస్పత్రికి ధీటుగా అవుకు ప్రభుత్వాస్పత్రిలో రోగులకు వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. భవిష్యత్తులో ఆస్పత్రికి సంబంధించి ఏ అవసరాలు ఉన్నా, తన ద ృష్టికి తీసుకువస్తే, త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవుకు మండల టీడీపీ అధ్యక్షుడు ఉగ్ర సేనా రెడ్డి , సీనియర్ నాయకులు ఐవి పక్కిరా రెడ్డి పాల్గొన్నారు.

# ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఇదే మా ఆహ్వానం



ఏపీ పర్యాటకాభివ ృద్ధిలో భాగస్వాములు కావాలని ఢిల్లీలో జరుగుతున్న సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్, టూరిజం ఎగ్జిబిషన్ -2025 వేదికగా జాతీయ, అంతర్జాతీయ ఇన్వెస్టర్లకు ఆహ్వానం పలికిన పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ సుస్థిర, సమగ్ర పర్యాటకాభివ ృద్ధి, ఆర్థిక పురోభివ ృద్ధి, ఉపాధి కల్పన, రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని వివరించిన మంత్రి దుర్గేష్ పీపీపీ విధానంలో పర్యాటక రంగాన్ని అభివ ృద్ధి చేస్తున్నామని, ప్రభుత్వం తరపున ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పించి పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చిన మంత్రి దుర్గేష్ టెంపుల్, అడ్వెంచర్, ఎకో, వెల్ నెస్, హెరిటేజ్, రిలీజియస్, అగ్రి, మెడికల్, క్రూయిజ్, బీచ్, కోస్టల్, సీప్లేన్, రూరల్, ఫిల్మ్ టూరిజంలను వ ృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్న మంత్రి దుర్గేష్ జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దుతామని తెలిపిన మంత్రి దుర్గేష్ అదుతే ప్రక ృతి రమణీయతకు చిరునామ ఆంధ్రప్రదేశ్ అని తెలుపుతూ రాష్ట్ర సందర్శనకు రావాలని ఇన్వెస్టర్లను కోరిన మంత్రి దుర్గేష్

**న్యూఢిల్లీ: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 19 పల్లె వెలుగు..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యాటకాభివ ృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, సమగ్ర పర్యాటకాభివ ృద్ధే లక్ష్యంగా రానున్న ఐదేళ్లలో రూ.25 వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా నిర్దేశించు కున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్క ృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. బుధవారం ద్వారకా ఢిల్లీలోని యశోభూమిలో జరిగిన సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్, టూరిజం ఎగ్జిబిషన్ -2025 (ఎస్ఏటీటీఈ) వేదికగా రాష్ట్ర పర్యాటక, సాంస్క ృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తనదైన శైలిలో ప్రసంగించి ఇన్వెస్టర్లను అమితంగా ఆకట్టుకున్నారు.

**పెట్టుబడిదారులకు భరోసా కల్పించిన మంత్రి దుర్గేష్** పర్యాటక రంగంలో ఉత్తేజం నింపేలా రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించిందని తద్వారా పరిశ్రమలకు ఇచ్చే రాయితీలన్నీ పర్యాటకరంగానికి కూడా వర్తింపజేస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఏపీలో పర్యాటకాభివ ృద్ధి కోసం నూతన టూరిజం పాలసీ 2024-29 తీసుకువచ్చామని వివరించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట నర్ షిప్ (పీపీపీ) విధానం ద్వారా పర్యాటకాభివ ృద్ధి చేయాలని భావిస్తున్నామని, పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు వచ్చే పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా టూరిజం సర్క్యూట్లు, యాంకర్ హబ్లు, థీమాటిక్ అప్రోచ్ ఏర్పాటు, అంతర్జాతీయ మౌలిక వసతుల కల్పన తదితర విభిన్న కార్య క్రమాలు, పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నామని తెలిపారు. అందమైన ద ృశ్య కావ్యానికి ప్రతీకగా నిలిచే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేకించి పర్యాటక రంగంలో విస్త ృతమైన అవకా శాలు, వనరులు ఉన్నాయని, పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయం అని వివరించి ఇన్వెస్టర్లు, టూర్ ఆపరేటర్లు, ట్రావెలర్స్, ఔత్సాహికులను ఆహ్వానించారు. రాష్ట్రంలో పర్యాటక అభివ ృద్ధికి పుష్కలమైన అవకాశాలు, వనరులున్న నేపథ్యంలో వాటన్నింటిని సమర్థవంతంగా వినియోగించుకొని పర్యాటక రంగంలో ఏపీని దేశంలో అగ్రపథాన నిలుపుతామన్నారు. ఈ సందరరేగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటకాన్ని, పర్యావరణాన్ని సమ్మిళితం చేసి యువతకు ఉపాధి కల్పన, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక ద ృష్టి సారించామన్నారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ ను నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. సుస్థిర, సమగ్ర పర్యాటకాభివ ృద్ధిలో భాగంగా పర్యాటకులకు విభిన్న పర్యాటక అనుభవాలను కల్పించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ క్రమంలో ఒకే తరహా పర్యాటకాభివ ృద్ధి కాకుండా జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, వెల్ నెస్, హెరిటేజ్, రిలీజియస్, అగ్రి, మెడికల్, క్రూయిజ్, బీచ్, కోస్టల్, సీప్లేన్, రూరల్, ఫిల్మ్ టూరిజంలను వ ృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. రాష్ట్ర సహజ, సాంస్క ృతిక వారసత్వాన్ని కాపాడుతూ బాధ్యతాయుతమైన పర్యాటక పద్ధతులను అవలంభించాలని నిర?యించామన్నారు. హబ్ అండ్ స్పోక్ విధానంలో యాంకర్ హబ్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**పర్యాటకుల భద్రత తమ బాధ్యత: మంత్రి దుర్గేష్** పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తూ పర్యాటక రంగం ద్వారా రాష్ట్ర ఆర్థిక అభివ ృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు పెంచేందుకు క ృషి చేస్తున్నామన్నారు. పర్యాటక రంగం ద్వారా 15 శాతం ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు వెళు న్నామన్నారు. పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు ఆహ్లాదంగా ఉంటూ ఎక్కువ రోజులు గడిపేలా మెరుగైన సేవలు, మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఏపీకి దార్శానికత, ముందుచూపు, అత్యంత అనుభవం కలిగిన నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువత సాధికారత కోసం క ృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారని వివరించారు. వీరిద్దరూ ఆర్థిక, మౌలిక వసతుల పురోభివ ృద్ధికి, ఉపాధి కల్పనకు కట్టుబడి సుస్థిర పర్యావరణ అభివ ృద్ధికి క ృషి చేస్తున్నారన్నారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాన్ని పర్యటకాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని భావిస్తున్నా మని ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సహకారం, సమన్వయం అవసరమని మంత్రి దుర్గేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర పర్యాటక రంగంలో అవకాశాలు అపారంగా ఉన్నాయని పెట్టుబడులకు ఇదే సరైన సమయమని తెలుపుతూ జాతీయ, అంతర్జాతీయ ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. అదే విధంగా అదుతే ప్రక ృతి రమణీయతకు చిరునామ అయిన ఆంధ్రప్రదేశ్ ను సందర్శించాలని ఈ సందరరేగా మంత్రి దుర్గేష్ కోరారు.

## మహాదేవపురం గ్రామంలో నీటి సంరక్షణకు ఊపిరి పోస్తున్న జలశక్తి అభియాన్......

### మహాదేవపురం గ్రామ సర్పంచ్ పెద్ది రమణయ్య ఆధ్వర్యంలో బోరు ఏర్పాటు...



**శిరివెళ్ల:: పల్లె వెలుగు.. (మహాదేవపురం)** కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన జలశక్తి అభియాన్ కింద భవిష్యత్తు తరాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా దాహం తీర్చేలా బాటలు వేసేందుకు శిరివెళ్ల మండలంలో మహాదేవపురం గ్రామం నీటి వసతి సరిగా లేకుండా ఉండడంతో ఎంపిక చేశారు. కేంద్ర జలశక్తి బోర్డు ఆధ్వర్యంలో మహాదేవపురం గ్రామంలో భూగర్జలాల సంరక్షణ వినియోగం, యజమాన పద్ధతిలో కోసం గ్రామ సర్పంచ్ పెద్ది రమణయ్య ఆధ్వర్యంలో గ్రామంలో బోరు వేయడం జరిగింది. అనంతరం సర్పంచ్ పెద్ది రమణయ్య మాట్లాడుతూ ప్రజలు తాగునీటికి ఉపయోగించే బోర్లు, బావులు ఇతర వనరులతో నీటి పరీక్షలు కోసం నిర్వహించినట్లు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. నీటిలో బ్యాక్టీరియా, కెమికల్ సంబంధించిన కలుషితలను నాణ్యత పరీక్షలు గుర్తించడానికి బోరును ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రజలకు నీటికి సంబంధించిన వ్యాధులు ఏ ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ బోరు వేసిన కొన్ని రోజుల తర్వాత బోరు వేసినటువంటి నీటిని పరిశీలించిన తర్వాత కేంద్ర జలశక్తి బోర్డు వారు పంచాయతీకి అప్పజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డైరీని ఆవిష్కరించిన మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రి టీజీ వెంకటేష్



**కర్నూలు పల్లె వెలుగు..** ... ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డైరీని మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రి టీజీ వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐజేయూ నాయకులు జీ కొండప్ప, కే నాగరాజు, %ఘ్రాఖఔజీ% జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బయ్య, జిల్లా గౌరవ సలహాదారులు వైవీ క ృషా? రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్ రాజు, ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి అంజి, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ సుంకన్న, సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్, రాష్ట్ర సమితి సభ్యులు కే దేవేంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జాలవాడి బాషా, జిల్లా సహాయ కార్యదర్శి అవినాష్, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు స్నేహల్, నాయకులు సూరిబాబు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా విధులు నిర్వర్తించాలి.



### క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలి.
### నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ.వి.విద్యాసాగర్ నాయుడు

**రాయచోటి(అన్నమయ్య జిల్లా) చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 19 పల్లె వెలుగు..** పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని, జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ "నేర సమీక్షా" సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. నేర నిరూపణలకు శాస్త్రీయ పద్ధతులను పాటిస్తూ, ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి నేర పరిశోధన చేయాలని, అలవాటు పడిన నేరస్తులకు షీట్ తెరవాలని, పెండింగ్ కేసులు త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు చేయాలని ఆదేశించారు. క్రికెట్ బెట్టింగ్, జూదం జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మరోసారి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా హెచ్చరించాలని సూచించారు. చైన్ స్నాచింగ్ లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, గతంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడిన నేరస్థులపై



నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు, నిషేదిత మత్తు పదార్థాలు వల్ల కలిగే అనర్ధాలపై యువతను, ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లోని కాలనీలను సందర్శిస్తూ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు క ృషి చేయాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక ద ృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్యం.వెంకటాద్రి, మదనపల్లె డిఎస్పీ డి.కొండయ్య నాయుడు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సీఐలు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్

**న్యూఢిల్లీ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 19పల్లె వెలుగు..**

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా జ్ఞానేశ్ కుమార్ బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందరరేగా సీఈవో మాట్లాడుతూ..

దేశ నిర్మాణానికి తొలి అడుగు ఓటింగ్ అని.. 18 ఏళ్లు నిండిన ప్రతి భారతీయుడు ఎలక్టర్గా మారాలన్నారు. ఎన్నికల సందరరేగా ఎల్లప్పుడూ ఓటర్లు ఓటు వేయాలని తెలిపారు.

భారత రాజ్యాంగం ప్రకారం, ఎన్నికల చట్టాలు, నియమాలు అందులో జారీ చేసిన సూచనల ప్రకారం, భారత ఎన్నికల సంఘం ఎల్లప్పుడూ ఓటర్లతో ఉంటుందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు.



# భారతీయులను సంకెళ్లు వేసి,యుద్ధ ఖైదీల్లా పంపించడం సిగ్గుచేటు



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 19 . పల్లె వెలుగు ):వందలాది మంది భారతీయులను అమెరికా నుంచి బహిష్కరించి, వారిని సంకెళ్లతో యుద్ధ విమానాల్లో తీసుకురావడం దారుణమని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శివ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మధు శేఖరు లు తెలిపారు. అమానవీయంగా అమెరికన్ నుంచి భారతీయుల తరలింపును ఖండిస్తు బుధవారం స్థానిక నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం అంబేద్కర్ విగ్రహం దగ్గర డివైఎఫ్ఐ పట్టణ నాయకులు సాయి అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికాలో వలసదారులుగా ఉన్న భారతీయులను కాలు చేతులకు సంఖ్యలు వేసి యుద్ధ ఖైదీల్లాగా పంపించడం చాలా దారుణమని వారు అన్నారు. యుద్ధంలో పట్టుబడిన ఖైదీలను కూడా గౌరవంగా చూడాలనే నిబంధనలు ఉన్నాయన్నారు. ఆయా దేశాలలో వారి దేశస్తులను పంపించే విధానాన్ని నిరసిస్తూ వ్యతిరేకంగా అమెరికాపై ఉన్నారని, భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ట్రంపు అత్యంత మిత్రుడని చెప్పుకునే ప్రధాని నరేంద్ర మోడీ, భారతీయులపై అమెరికా చేస్తున్న నియంత ృత్వం పై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నోరు మెదకపోవడం చాలా దారుణమని వారన్నారు. ప్రధాని మోదీ అనుసరించిన ఆర్థిక విధానాలు నిరుద్యోగ అనిపించి పోషించడం వల్లే గత్యంతను లేక భారతదేశ యువత వలస వెళుతున్నారన్నారు. వికాసిత్ భారత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏమాత్రం సరిపోదు అన్నారు. ముఖ్యంగా మేకింగ్ ఇండియా పేరుతో దేశంలో ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధాన మోడీ సంవత్సరాలు గడిచే తప్ప ఆయన చెప్పినట్లు యువతకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యారని వారన్నారు. అమెరికాలో భారతీయుల పట్ల అమెరికా దుశ్చర్యం కనీసం ఖండించకపోవడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరురాహుల్,సుబ్బరాయుడు, సుధాకర్ మహేంద్ర పాల్గొన్నారు

# ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



బనగానపల్లె ఫిబ్రవరి 19 పల్లె వెలుగు బనగానపల్లె మండలం కటికవాని కుంట గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ సుంకుల పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష‘ కార్యక్రమము బుధవారము ఘనంగా జరిగింది. వేదమంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారి విగ్రహాన్ని గ్రామ పెద్దలు, అర్చకులు ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి , ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైయస్ఆర్సీపీ అవుకు మండలం కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఛత్రపతి శివాజీ జీవితం విధ్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 19 . పల్లె వెలుగు :రామకృష? డిగ్రీ కళాశాలలో మరాఠా సామ్రాజ్య నాయకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని విజయవంతంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమ ప్రారంభోత్సవం ప్రార్థన గీతం ఆలపించారు. తరువాత కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి సర్ ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేశారు.ముందుగా విధ్యార్థులు మాట్లడుతూ ఛత్రపతి శివాజి గురించి చరిత్ర లో ఉన్న విషయాలను తన గొప్పతనాలను వివరించారు. చాలా మంది విద్యార్థులు ముందుకు వచ్చి ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్పతనాన్ని గురించి అదుతేమైన ప్రసంగాలు చేశారు.అధ్యాపకురాలు రత్న రామి రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థుల లక్షణాలను చెబుతూ ఛత్రపతి శివాజీ జీవితం విధ్యార్థులకు ఆదర్శంగా తీసుకోవాలని తన పట్టుదలను చూసి చాల నేర్చుకోవాలన్న వారికి జ్ఞానోదయం కల్పించారు.సీనియర్ తెలుగు శాఖ అధ్యాపకులు మ్. వి.వి. మోహన్ రావు కూడా ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్పతనాన్ని వివరిస్తూ శివాజీ కాలి మాత భక్తులని అంతేకాకుండా పరమత సహనం కలిగి ఉండేవారని అందుకే ప్రతి ఒక్కరూ తన జీవితాన్ని అంకితమైన విషయాల గురించి తెలుసుకోవాలని తెలిపారు.ఎం. శ్రావణి కుమారి ప్రతి విద్యార్థి ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను గొప్ప మరాఠ నినాదంతో ప్రశంసించారు. ఆ తర్వాత దర్శకుడి ప్రసంగం ఆయన గొప్ప యోధుడు ఛత్రపతి శివాజీ లక్షణాలను వివరించారు మరియు విద్యార్థులు గొప్పవారు కావడానికి ఈ లక్షణాలను ఆచరించాలని కోరారు. రాజు ఉపయోగించిన వివిధ వ్యూహాలను కూడా ఆయన వివరించారు మరియు ఆయన గొప్పవాడని కూడా అన్నారు. వ్యూహకర్త.. సమాజానికి సందేశం మరియు చిరునామా ఇవ్వడానికి విద్యార్థులు రీల్స్ మరియు షార్ట్స్ పోటీలలో పాల్గొనడానికి ముందుకు రావాలని ఆయన సూచించారు.కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి గారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని ఆయన తన రాజ్యం లో ఎప్పుడు కూడా నీతి నిజాయితీ గల పరిపాలనను అందించేవారని, అంతే కాకుండా తన సైనికులను ఎప్పుడు కూడా వీరులుగా తీర్చిదిద్దేవారని యుద్ధం లో వెనుకడుగు వేయని నాయకత్వ లక్షణాలు గల శివాజీ ని మనం ఈరోజు స్మరించుకోవడం చాలా అవవసరమని ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఆయన నాయత్వ




లక్షణాలను చూసి చాలా నేర్చుకోవాల్సిన అవసరము ఉంది అని తెలిపారు .ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎం. శ్రావణి కుమారి మరియు విజయ్ కాంత్, ప్రోటీమ్ ఇంతియాజ్ అహ్మద్ కలిసి విజయవంతంగా నిర్వహించారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం




కర్నూలు పల్లె వెలుగు ఎరుకుల సామాజిక వర్గానికి చెందిన మహిళ ప్రసన్న శ్రీ కు వైస్ ఛాన్సలర్ పదవి కేటాయించినందుకు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం విశ్వవిద్యాలయ ముఖాద్వారం ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రాఘవేంద్ర, జై భీమ్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విజయభాస్కర్ లు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్ర లో మొదటి సారిగా ఎరుకుల సామాజిక వర్గానికి చెందిన మహిళకు వైస్ ఛాన్సలర్ పదవి కేటాయించడం శుభపరిణామం అన్నారు. ఎరుకుల సామాజిక వర్గానికి వైస్ ఛాన్సలర్ పదివి కేటాయించి సామాజిక న్యాయం పాటించిన చంద్రబాబు, లోకేష్, పవన్ క ళ్యాణ్, పురందేశ్వరి, మధుమూర్తి కి ధన్యవాదములు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మధు క ృష?, టి ఎస్ ఎస్ జిల్లా కార్యదర్శి వెంకటేష్,సీనియర్ విద్యార్థి నాయకులు పబ్బతి వెంకటేష్,విశ్వవిద్యాలయ నాన్ టీచింగ్ యూనియన్ నాయకులు రమేష్,మాలిక్,రఘు, విశ్వావిద్యాలయ టి ఎస్ ఎఫ్ నాయకులు యువరాజు తదితరులు పాల్గొన్నారు

# ఇక్రా పాఠశాలలో ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి





నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 19 .పల్లె వెలుగు ):నంద్యాల పట్టణంలో ప్రజా సమస్యలపై పోరాట కమిటీ ఆధ్వర్యంలో శోభ హొటల్ పక్కన ప్రవేశపెట్టాం సంతకాలు కార్యక్రమం చేయడం జరిగింది.నంద్యాల పట్టణంలో గత ఏడు సంవత్సరాలుగా మైనార్టీ ఉర్దూ జూనియర్ కళాశాలకు సొంత భవనాలు లేకపోవడం దారుణమని ప్రజా సమస్యలపై పోరాట కమిటీ నాయకులు రఫీ, ఆకుమాళ్ల రహీమ్,షేక్.రియాజ్, మహబూబ్ బాషా,మన్నెం జానయ్య,అర్షద్ విమర్శించారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో మైనార్టీ ఉర్దూ కళాశాల ఏర్పడి ఏడు సంవత్సరాలు దాటిన నేటికీ సొంత భవనం లేక ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో కేవలం రెండు గదులలో ఉర్దూ జూనియర్ కళాశాల నడపడం దారుణం అన్నారు. 2018లో నంద్యాల లో ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు చేయడం జరిగింది . నంద్యాల చుట్టుపక్కల పరిసరాలలో మైనార్టీ జనాభా ఎక్కువగా ఉండడంతో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయంలో నంద్యాల పట్టణానికి ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరు అయింది. నేడు నంద్యాల చెందిన ఆంధ్ర ప్రదేశ్ మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ మంత్రి పదవి ఇవ్వడంతో మైనార్టీ ప్రజలు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ చొరవ చూపి ఉర్దూ జూనియర్ కళాశాలను నంద్యాల నడిబొడ్డున ఉన్న బాలాజీ కాంప్లెక్స్ వక్ఫ్ బోర్డ్ స్థలంలోని మాజీ ఇక్రా పాఠశాలలో ఉర్దూ జూనియర్ కళాశాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సొంత భవనం లేక రెండే గదులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నటువంటి మైనార్టీ విద్యార్థులకు శాశ్వత భవనంగా, ఈ భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వం క ృషి చేయాలని డిమాండ్ చేశారు.ఉర్దూ కళాశాలను మహిళలకు అనుకూలమైన ప్రదేశంలో నంద్యాలలోని ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో కార్యచరణ చేయడం జరిగినది ఇప్పటికే అనేక వక్ఫ్ బోర్డు ఆస్తులు కబ్జా కు గురై ,అన్యాక్రాంతం అయ్యాయి .ప్రస్తుతం ఉన్న ఈ వక్ఫ్ ఆస్తులకు రక్షణ గా ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల మరియు ముస్లిమ్ మైనార్టీ విద్యార్థుల కొరకు ప్రి మెట్రిక్ ,పోస్ట్ మెట్రిక్ హాస్టల్ కూడా ఏర్పాటు చేయడం వలన ముస్లిమ్ విద్యార్థిని విద్యార్థులు కు న్యాయం చేసిన వాళ్ళు అవుతారు.కావున ప్రభుత్వ అధికారులు ,ప్రజా ప్రతినిదులు ఈ విషయం లో సహకరించి ముస్లిం మైనారిటీ వర్గానికి న్యాయం చేసే విధముగా చర్యలు చేపట్టాలి అనే ఉద్దేశ్యం తోఈ సంతకాల సేకరణ అయిన తర్వాత సంతకాల సేకరణ కాపీలను సీఎం ముఖ్యమంత్రి కి మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి మైనార్టీ శాఖ మంత్రి న్యాయశాఖ మంత్రి కి ఇవ్వడం జరుగుతుందని అలాగే కాలేజీ నిర్మాణం అయ్యేవరకు ఈ పోరాటాన్ని ఆపేది లేదని నాయకులు తెలిపారు .

# పాండురంగస్వామి గోశాలకు ఫ్యాన్లు అందించిన సూర్తీ సేవా సమితి



పల్లె వెలుగు ఫిబ్రవరి 19 ఉమ్మడి కర్నూలు జిల్లా పెద్దటేకూరు గ్రామ శివారులో వెలసిన రుక్మిణీ సాహిత పాండురంగ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాండురంగ స్వామి గోశాల కు వేసవి కాలన్ని ద ృష్టిలో వుంచుకొని గోవులకు చల్లని గాలి వుండాలనే ఉద్దేశంతో స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో సూర్తీ దాతల సహకారం ఫ్యాన్లను ఇప్పించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన సందర్భంగా ఈ ఫ్యాన్లు సూర్తీ సభ్యులు పాండురంగ స్వామి దేవస్థానం పీఠాధిపతి ఎల్లప్పస్వామికి అందించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి ఎల్లప్ప స్వామి మాట్లాడుతూ గోమాత సకల దేవతలకు నిలయమని గోవులకు సేవా చేయడం చాల శుభకరమని వేసవి తాపం నుంచి గోమాతలను కాపాడడానికి ఫ్యాన్లు ఇచ్చిన సూర్తీ దాతలకు, సేకరించిన స్ఫూర్తి సేవా సంస్థ వారికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. స్ఫూర్తి సేవా సంస్థ అధ్యక్షులు సూర్తీ మధు మాట్లాడుతూ సూర్తీ సంస్థ ఆధ్వర్యంలో మేము సేవా కార్యక్రమాలకు చేయూతనిస్తున్న దాతలకు హ ృదయపూర్వకంగా క ృతజ్ఞతలు తెలియజేశారు. గోమాత సేవలో ప్రతి ఒక్కరు తరించాలని ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన సందర్భంగా దాతలు ఇచ్చిన ఈ ఫ్యాన్లను దేవస్థానం గోశాలకు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్తీ సేవా సంస్థ సభ్యులు చంద్ర, భాస్కర్, మోహన్ రెడ్డి, నారాయణ స్వామి, మరియు వెల్దుర్తి హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహానాయుడు, వైద్యం రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ





## -భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు

## -పటిష్ట భద్రత భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశం

శ్రీశైలం. ఫిబ్రవరి 19 . పల్లె వెలుగు :నంద్యాల జిల్లా శ్రీశైలంలో నేటి నుంచి 11 రోజులపాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్న సందర్భంగా ఏర్పాటుచేసిన భద్రతా చర్యలను నంద్యాల ఇన్చార్జి ఎస్పి విక్రాంత్ పాటిల్ పరిశీలించారు.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఇన్చార్జి ఎస్పీ శ్రీశైలం దేవస్థానం లోని క్యూలైన్ లు, గుడి పరిసరాలు, లడ్డు కౌంటర్ శివ స్వాముల క్యూ లైన్, స్నాన ఘట్టాలు, శ్రీకృష?దేవరాయల గోపుర పరిసర ప్రాంతాలు ,రథ మండపం, కమాండ్ కంట్రోల్ ,శ్రీశైల డ్యామ్ సమీపంలోని ఘాట్ రోడ్డు మొదలగు ప్రాంతాలలో పర్యటించి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఇన్చార్జి ఎస్పీ మాట్లాడుతూ శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా సిబ్బందిని నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్పీ తో పాటు నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పి అడ్మిన్ యుగంధర్ బాబు , ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ , ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి, ప్రసాదరావు, చంద్రబాబు, సురేష్ కుమార్ రెడ్డి మరియు దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళి పాల్గొన్నారు.



# సుంకులపరమేశ్వరి ధ్వజస్తంభ ప్రతిష్ట పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



కర్నూలు పల్లె వెలుగు....పాణ్యం నియోజకవర్గం పరిధిలోని కల్లూరు మండలం చెట్లమల్లాపురం గ్రామం లో శ్రీ మహాగణపతి, కుమారస్వామి, నందీశ్వర, పూర్వక పార్వతి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయ సముదాయము విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట మరియు శ్రీశ్రీశ్రీ సుంకుల పరమేశ్వరి ధ్వజస్తంభ ప్రతిష‘ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు.అనంతరం,పూజలు నిర్వహించిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ శాసన సభ్యులు కాటసాని రాంభూ పాల్ రెడ్డి పూజ కార్యక్ర´మాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు గ్రామ సర్పంచ్ భూపాల్ రెడ్డి మరియు వెంకటరెడ్డి మరియు చాకలి మధు మరియు పురుషోత్తం రెడ్డి దామోదర్ రెడ్డి మరియు వెంకటరమణ మరియు భక్తులు పాల్గొన్నారు...



# సీతారామ లక్ష్మణ ఆంజనేయ ధ్వజ శిఖర ప్రతిష్ట జయప్రదం చేయండి



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 19 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలం కొత్తపల్లె గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ ధ్వజ శిఖర ప్రతిష్ట,కుంభాబభిషేక మహోత్సవం ఆహ్వాన పత్రిక కొత్తపల్లె గ్రామంలో ప్రతిష్ట కార్యక్రమము23-2-2025వ తేది ఆదివారము ఉదయం గం,, 10.26 ని,, లకు మూలా నక్షత్ర యుక్తా మేషలగ్న శుభపుష్కరాంశము నందు నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలం కొత్తపల్లె గ్రామంలో పునఃనిర్మించిన సీతారామచంద్రస్వామి” ధ్వజ శిఖర కలశం దేవాలయం నందు స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సర మాఘమాసం క ృష? పక్షం అష్టమి 21-02-2025వ తేది శుక్రవారం నుండి 23-02-2025వ తేది దశమి ఆదివారము వరకు త్రయాహ్నిక శైవ-శాక్తేయనము ధ్వజ శిఖర కలశ, విగ్రహ ప్రతిష‘, హెూమములు, కుంభాభిషేక మహోత్సవము జరుపుటకు వేద బ్రాహ్మణులు, గ్రామ పెద్దల ఆజ్ఞచే సుముహూర్తము నిర?యించడమైనది. నియమం :- ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనే యజనులు, భక్తులందరూదంపతులతో, కంకణం ధరించి దేవాలయం ఆచార్య పురోహితుల సమక్షంలో నూతన వస్త్రం ధరించి దండవలను. కార్యక్రమ వివరములు:- 21-02-2025వ తేది శుక్రవారంము: ఉదయం గం,, 9-00ల నుండి మధ్యాహ్నం గం,, 1-00 వరకు గంగా వరుణాయనము, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనము, పంచగవ్యప్రాశనము, రక్షాబంధనము, ఎళీలీత్విగ్వరణము, మాత ృకా పూజనము, యాగశాల ప్రవేశము, కలశ స్థాపనము, నవగ్రహ వాస్తు, సర్వతోభద్ర మండల ప్రధాన దేవతా ఆవాహన - ఆరాధనము, జప-పారాయణ, అభిషేక- అర్చన, మంగళ హారతి తదుపరి తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వాదము. సాయంకాలం: గం,, 5-00 లకు మ ృత్సంగ్రహణము, అంకురారోపణ, అగ్ని ప్రతిషా‘పన, దీక్షాహెూమము, గణపతి హెూమము, జలాధివాసము, ప్రదోష అర్చన పూజ, జప, మంగళ హారతి స్వస్తి తదుపరి తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వాదం. 22-02-2025 వ తేది శనివారము : ఉదయం గం,, 8-30 ని,, ల నుండి మధ్యాహ్నం గం,, 1-00 వరకు ప్రాతఃకాల పూజ, జపపిరాయణ, మూలమంత్ర దేవతా హెూమములు, గణపతి, నవగ్రహ, రుద్ర, సుదర్మన మూల మంత్ర హెూమము, గ్రామోత్సవం తదుపరి తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వాదము. సాయంకాలం: గం,, 5-00 లకు మహాస్నపనము, ధాన్నాదివాసము, పుష్పశయ్యది వాసములు, ఆధివాస హెూమములు, మంగళ హారతి స్వస్తి తదుపరి తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వాదము. 23-02-2025 వ తేది ఆదివారమీము: ఉదయం గం,, 8-00 ని,,ల నుండి ప్రాతఃకాల పూజ, జపం, పారాయణ, వేద పారాయణం మరియు ఉదయం గం,,10-26 ని,, లకు మూలా నక్షత్రయుక్త మేషలగ్న శుభ పుష్కరాంశమునందు యంత్ర ప్రతిష‘, మూల విగ్రహ ప్రతిష‘, ధ్వజ శిఖర- కలశ ప్రతిష‘లు, ప్రాణ ప్రతిషా‘,బింబకళాన్యాసం, కక్షజ్వాల, బలి ప్రదానములు - పూరా?హుతి - కలశ ఉద్వాసన కుంభాభిషేకం, సమయాణుసారేణ, సీతారామ శాంతి కళ్యాణం ఆశీర్వాదం, అన్నప్రసాద వితరణ. కావున భక్తాదులు దైవ కార్యంలో పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల క ృపకు పాత్రులగుదురని కోరుచున్నాము. ఈ ప్రతిష్టా కార్యక్రమముములు అన్నియు స్మర్త పండితులు శ్రీ యాదవేణి లక్ష్మీ నరసయ్య శర్మ గారి ఆధ్వర్యములో నిర్వహించబడును.ప్రతిష్ట అనంతరం గ్రామంలో 41 రోజులు భక్తి ప్రపత్తులచే గ్రామస్తులు ఉండవలెను. పూర్వ ఆలయ నిర్మాణ వివరములు:- పూర్వము 1890 సంవత్సరం ఆగస్టు నెల 11వ తేదిన కొత్తపల్లె గ్రామమునకు చెందిన పల్లా వెంకట శెట్టి కుమారుడు పల్లా పడిగలయ్య శెట్టి స్థలము



సేకరించి “ శ్రీ సీతారామ స్వామి దేవాలయము” నిర్మించదలచినారు. ఈ సంకల్పమును పల్లా పడిగలయ్య కుమారుడు ‘ పల్లా సుబ్బయ్య’ ఆలయమును నిర్మించదలచినారు. తదనంతరం పల్లా సుబ్బయ్య కుమారుడు పల్లా చిన్న పడిగలయ్య దేవాలయం నిత్య కైంకర్యాల కోసం మాన్యం ఏర్పాటు చేశారు. అనంతరము వారి వారసులైన.. 1) పల్లా అక్కమహాదేవి - పల్లా వెంకట రమణయ్య. 2) పల్లా నాగ ప్రమీలాదేవి -పల్లా సుబ్రమణ్యం 3) పల్లా ఉమా మహేశ్వరి - పల్లా సుబ్బయ్య దేవాలయంలో ధూప దీప నైవేద్యాలు యధావిధిగా కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం 2022 సంవత్సరం త్రికరణ శుద్ధితో ఆలయం పునః నిర్మాణం చేపట్టిన పల్లా వంశస్థులు. పల్లా హరిణి - పల్లా నాగరాజ పల్లా మంజుల - పల్లా వివేకానంద పల్లా శ్రావణి - పల్లా కార్తిక్ గమనిక : భక్తాదులు దైవ కార్యంలో పాల్గొని “ శ్రీ సితారామ చంద్ర స్వామి” వారి కృపకు పాత్రులగుదురని కోరుచున్నాము. ఇట్లు శ్రీ సీతారామాలయ నిర్మాణ ధర్మకర్తలు పల్లా పడిగలయ్య శెట్టి కుటుంబ సభ్యుల సమక్షంలో మరియు కొత్తపల్లె గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు,యూత్ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుచున్నాము .

## ఎంఆర్పిఎస్-ఎంఎస్పి- ఎంఈపి అనుబంధ సంఘాల రాష్టాకార్య వర్గఅత్యవసర సమవేశం.



బేతంచెర్ల ఫిబ్రవరి 19 పల్లె వెలుగు . బేతంచెర్ల పట్టణము లోని దుర్గాపేట కాలనీలో ఎంఆర్పిఎస్ మండల కమిటి సమావేశం జరిగింది.ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్ విభాగాల రాష్ట్ర కార్య వర్గ సమావేశం అనంతపురం టౌను లో నిర్వహిస్తున్న సమావేశంనకు నాయకులు కదలి రావలయునని ఎంఆర్పిఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి జెల్లా శ్రీనివాసులు తెలిపారు ఈ సమావేశం నుకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద క ృష?మాదిగ హాజరవుతారని తెలిపారు.ఈ సమావేశం 22/2/2025. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు,బల్ల కన్వెన్స్ హాల్ గుత్తి రోడ్ మార్కెట్ యార్డ్ దగ్గర (అనంతపురం టౌన్ ) జరునని తెలిపారు జిల్లా ప్రధాన కార్యదర్శి. జెల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ అందురూ డ్రస్ కోడ్ తో రావలయునన్నారు. ప్రతీ ఒక్కరూ డప్పుతో రావాలని అన్నా రు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు ఎ.రాంసుబ్బయ్య ఎద్దుపెంట గిడ్డ య్య. నడ్డి శ్రీనివాసులు మరియు దుర్గాపేటఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 62 బిసి యూనిట్ల లోన్ల కొరకు477 దరఖాస్తులు





దొర్నిపాడు ఫిబ్రవరి 19 పల్లె వెలుగు రాష్ట్ర ప్రభుత్వము బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ రకాల చేతివ ృత్తుల వారికిఉపాధి కల్పించేందుకు రుణాలను అందిస్తుంది, కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందేందుకు లబ్ధిదారులు వేల సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు, ఇందులో భాగంగా నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలానికి ప్రభుత్వం కేటాయించిన 62 బిసి యూనిట్ల లోన్ల కొరకు 4 77దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు బ్యాంకుల అధికారులు పరిశీలన చేశారన్నారు ,దరఖాస్తుల పరిశీలనకు కోవెలకుంట్ల యూనియన్ బ్యాంక్ , దొర్నిపాడు ఏపీజీబీ బ్యాంకు,యూనియన్ బ్యాంక్ అదే విధంగా గోస్పాడు ఏపీజీబీ బ్యాంక్ అధికారులు హాజరైనట్లు ఆమె తెలిపారు ఈ ,బీ,సీ రెండు యూనిట్లు బి,సి 55, కాపు ఐదు యూనిట్లకు కలిపి 62 యూనిట్లకు గానుమొత్తం 477దరఖాస్తు వచ్చినట్లు ఆమె తెలిపారు, దరఖాస్తులు చేసుకున్న వారిలో 2 41 మంది లబ్ధిదారులు పరిశీలన కార్యక్రమానికి వచ్చినట్టు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బ్యాంక్ అధికారులు కార్యాలయ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు

# పేదల గుడిసెల జోలికి వస్తే తగిన మూల్యం తప్పదు.



## భూ కబ్జాలను ఆక్రమణలు అడ్డుకోలేని రెవెన్యూ అధికారులు పేదల గుడిసెలపై ప్రతాపం దేనికి!

## బద్వేల్ రెవిన్యూ అధికారుల వ్యవహార శైలిపై సిపిఐ నిరసన

బద్వేల్ ఫిబ్రవరి 19 పల్లె వెలుగు : భూ కబ్జాదారులను, ఆక్రమణదారులను వదిలిపెట్టి నిరుపేదలు వేసుకున్న చిన్నపాటి గుడిసెలను పోలీస్ ఫోర్స్ తో తొలగిస్తామని రెవిన్యూ అధికారులు బాహటంగా చెప్పటాన్ని చూస్తుంటే పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా! నిజంగా చిత్తశుద్ధి ఉంటే సంవత్సరాల తరబడి కాపురం ఉంటున్న పేదల కాలనీలకు మౌలిక సౌకర్యాలు, ఇంటి పట్టాలు మంజూరు చేయాలని బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) బద్వేల్ ఏరియా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందరరేగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ....

భూకబ్జాదారుల నుండి భూమిని విముక్తి చేసి పేద ప్రజలకు పంచేటువంటి కార్యక్రమంలో భాగంగా ఎకరాలు ఎకరాలు ఆక్రమించుకున్న భూములను గుర్తించి వాటిలో ఇల్లు లేని పేద ప్రజల చేతగుడిసెలు వేయించి వారికి ఇంటి స్థలాన్ని ఇప్పించేటువంటి ప్రయత్నంలో భాగంగా ప్రజా పోరాటం నడుపుతుంటే దానిని జీర?ంచుకోలేని భూ దాహంతో రగిలిపోతున్న భూకబ్జాదారులు సిండికేట్ గా ఏర్పడి ప్రజా ఉద్యమాలను నీరుగార్చేందుకుతప్పుడు ప్రచారాలు చేస్తూ ఆ తప్పుడు ప్రచారాల ద్వారా వాళ్ళు ఆక్రమించుకున్న భూములకు రక్షణ కల్పించుకునేటువంటి విధంగా ఒక కొత్త ఎత్తుగడను అమలు చేసేటువంటి కార్యక్రమం బద్వేలుప్రాంతంలో జరుగుతున్నది ప్రజలారా ఈ ప్రాంతంలో కొన్ని వందల ఎకరాలు ఇప్పటికీ భూ బకాసురుల చేతుల్లోనే ఉన్నది భూముల రేట్లు పెరిగిన తర్వాత భూములను ఆక్రమించుకునేటువంటి ప్రయత్నంలో భాగంగా కుంటలను పోరంబోకు స్థలాలను వదలకుండా కొండలు గుట్టల సైతం చదరం చేస్తూ కంచెలు వేస్తూ కోట్లాది రూపాయలు ధన అర్జనకు తెరతీసి వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు బద్వేలు పరిసర ప్రాంతంలో కనపడుతుంది భూముల దందావ్యవహారంలో బడా బడా నాయకులు కంటికి కనపడకుండా వెనక ఉండి సామాన్య ప్రజల ను రెచ్చగొట్టి వారి చేత ప్రజా పోరాటాలకు వ్యతిరేకమైన విధానాలను అవలంబిస్తున్న దుర్మార్గమైనటువంటి చర్యలు తిప్పి కొట్టకపోతే ఈ ప్రాంతంలో సామాన్య ప్రజలు బతికి బట్టకట్టేటువంటి పరిస్థితి లేదు బద్వేలు పట్టణం రోజురోజుకు విస్తరిస్తున్న విషయం మనందరికీ తెలిసిందే అయితే ఈ బద్వేలు పట్టణంలో సిండికేట్ రాజకీయ భూ బకాసురులు ఎకరాలకు ఎకరాలు ఆక్రమించుకొని కంచెలు వేసుకుంటుంటే ఆ భూములు అమ్ముకుని కోట్ల రూపాయలు అర్జిస్తుంటే అధికారులకు చీమకుట్టినట్లైనా లేదు పైపెచ్చు వారు చేసే దుర్మార్గాలపైచర్యలు తీసుకోకుండా వారు వేసిన ఎత్తుగడలకు అనుకూలంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం ఆలోచించాల్సినటువంటి అవసరం ఉన్నది

**కలసపాడు కాశీనాయన పోరుమామిళ్ల**

**పోరుమామిళ్ల రంగసముద్రం** బి కోడూరు బద్వేలు అట్లూరు గోపవరం ఈ ఏడు మండలాలలో అటుపోతే బ్రహ్మంగారి మఠం మండలంలో కిందిస్థాయి అధికారులు అనగా విలేజ్ రెవెన్యూ అధికారుల సహాయ సహకారాలతో రికార్డులే ట్యాంపరింగ్ చేసి ఎకరాలకు ఎకరాలు ఆక్రమించుకున్నటువంటి పరిస్థితి పేపర్లలో కో కులాలుగా చూసాము అయినారెవెన్యూ అధికారులు వారిపైన చర్యలు తీసుకునుటకుఎందుకు వెనకాడుతున్నారో అర్థ కాన టువంటి పరిస్థితి ......... బద్వేలు పట్టణంలో కల్వర్టులు ఆక్రమించి మిద్దెలు కడితే అధికారులు చూస్తూ ఉంటారు వాటిపై ఎలాంటి చర్యలు ఉండవు అలాగే ఎన్జీవో ప్లాట్ లలో జరిగిన అవకతకులపై విచారణ ఉండదు అలాగే చెన్నంపల్లి గుంతపల్లె గోపవరం మండలం మడకలవారిపల్లె గోపవరం గ్రామ పొలాలలో జరిగినంత అవినీతి ఆంధ్ర రాష్ట్రంలో ఎక్కడా జరిగి ఉండదు.బద్వేల్ మండలం సి కొత్తపల్లి గ్రామ పొలంలో ఎకరాల కు ఎకరాలు ఆక్రమించి కంచలువేసినది అధికారులకు కనపడలేదా వాటికి ఏమైనా పత్రాలు ఉన్నాయా.......జగనన్న కాలనీలో భూ దోపిడీ చేసిన వారిని ఏమైనా శిక్షించారా నోబుల్ పబ్లిక్ స్కూల్ దగ్గర జరిగిన భూ దందాకు అర్థం ఉందా భాకరాపేటలో ఎకరాలు ఎకరాలు ఆక్రమించి జామాయిలు చెట్లు వేసుకున్న వారిపై చర్యలు ఉన్నాయ పి పి కుంట ప్రాంతంలో వందల ఎకరాల అన్యాక్రాంతమయ్యాయి వాటిని గుర్తించారా గుంతపల్లి గ్రామ పొలంలో వంక పోరంబోకును ఆక్రమించి చుట్టూ ప్రహరీ నిర్మిస్తే ఎందుకు చూస్తున్నారు బద్వేల్ మండలం గోపవరం మండలం కలిసి ఉన్నటువంటి ప్రాంతంలో 80 ఎకరాలలో జామాయిల్ తోటలు వేస్తే మీ కండ్లకు కనపడటం లేదా....... ? నకిలీ పట్టాల కేసులో నిందితుడైన ఒక యువ నాయకుడు ఈరోజు మంచి వాడు అయ్యాడా అదే బయనపల్లె చెరువును ఆక్రమించికుంటున్నటువంటి నాయకుల పై మీరు ఎప్పుడైనా చర్యలకు ఉపక్రమించారా సుప్రీంకోర్టు ఆర్డర్ పేద ప్రజల పైనే అమలు చేయమన్నారా ? పేద ప్రజలు ఒకచోట ఒక 500 మంది గుడిసెలు వేసుకుంటే ఆ గుడిసెలు ఉన్న ప్రాంతం ఒక ఆరు ఎకరాలో లేదా ఏడు ఎకరాలు గానోఉంటుంది అందులో 300 మంది ప్రజలు నివసించే అవకాశం ఉంటుంది ఆ భూమి పేదల కు పనికి వచ్చింది నిలువ నీడనిచ్చింది కానీ అదే పది ఎకరాలు 11 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించి కంచి వేసుకున్నటువంటి వాళ్ళ పరిస్థితి ఏమిటి ఇలాంటి భూమి ఒక్కరి చేతిలోనే ఉండటం న్యాయమా ప్రభుత్వ భూమిని ఆక్రమించడం సమంజసమా అది తప్పు కాదా ఎవరికి ఉపయోగపడకుండా ఒక్కడికే ఉపయోగపడి వాడే కోట్ల రూపాయల సంపాదిస్తుంటే పేదల కడుపు కొట్టినట్టు కాదా

**వారిపై చర్యలు ఉండవా.........** ఆ అవినీతిపై ఆరా తీసి బాద్యులైనటువంటి వారిపై చర్యలు తీసుకున్న పాపాన పోలేదు అధికారులు మొక్కుబడి చర్యలు తీసుకుంటూ పేపర్లలో ఫోజులిస్తూ సామాన్య జనాలపై కర్ర పెత్తనం చేయడం ఎంతవరకు సమంజసం అని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రశ్నిస్తోంది.నిన్నటికి నిన్న బద్వేల్ లో జరిగిన ఘటన శవాన్ని అడ్డం పెట్టుకొని వారి భూములను కాపాడుకునేటువంటి పనిలో ఉండడం సిగ్గుచేటు అయిన విషయం కాదా అని మేము ప్రశ్నిస్తున్నాం ఎందుకంటే భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా పక్షాన పోరాడేటువంటి విషయం ప్రజలకు తెలుసు అలాంటిదే స్మశానాలను ఆక్రమించడం కానీ స్మశానం వద్దు అనడం గాని ఎక్కడైనా చేసినటువంటి చరిత్ర ఉన్నదాని మేము అడుగుతా ఉన్నాం ......శవాన్ని అడ్డం పెట్టుకొని పబ్బం గడుపుకునేందుకు నీచమైన ఎత్తుగడలు ఏసి పేద ప్రజల మధ్య కులాల మధ్య వైశాల్యాలు వైరుధ్యాలు పెంచేందుకు ప్రయత్నించేటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీగా మేము డిమాండ్ చేస్తున్నాం పేదవాడు నిలువ నీడలేని వాడు నీడ కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రెండు సెండ్లలో గుడిసె వేసుకుంటే తప్ప మరి ఆ పక్కనే ఎకరాలు ఎకరాలు ఆక్రమించుకున్నటువంటి వారి పరిస్థితి ఏమిటి? ఆలోచన చేశారా అని అడుగుతున్నాం ప్రభుత్వం అంటే ప్రజలు కాదా అని ప్రశ్నిస్తున్నాం. మరి ప్రజలు వేసుకున్నటువంటి గుడిసెలను తొలగించాలని దుర్మార్గ ఆలోచన అధికారులు ఎందుకు చేస్తున్నారో అర్థంకానటువంటి పరిస్థితి మరి ఏ కాగితము పత్రము లేకుండా ప్రభుత్వ భూములను ఆక్రమించి కంచర వేసుకుంటే వారిపై చర్యలు ఉండవా అని ప్రశ్నిస్తున్నాం చిన్నచిన్న ఘటనలను సాగుగా చూపి సామాన్య ప్రజల మధ్య వైశాల్యాలను పెంచి విద్వేషాలను రెచ్చగొట్టి వారి లబ్ధి పొందినందుకు ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం అటువంటి వాటి మీద గమనించి పరిశీలించి అటువంటి వారిపై చర్యలు తీసుకోకుండా వారు చెప్పినటువంటి మాటలను విని వారికి వత్తాసు పలుకుతూ పేద ప్రజలపై జూలం ప్రదర్శించడం ఎంతవరకు సబబు అని మేము అడుగుతున్నాము...... అధికారుల లో తీరులలో మార్పు రాకపోతే ప్రతి మండలం హెడ్ క్వార్టర్లలో భూకబ్జాదారుల ఫోటోలతో కూడినటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని హెచ్చరిస్తున్నాం పేద దళితులైన మాల మాదిగల భూములను లాక్కుంటూ వారి కడుపు కొడుతూ నాయకులుగా చలామణి అవుతూ దొంగ అగ్రిమెంట్లు స ృష్టించి అన్యాయానికి తరలింపుతున్న నాయకులను మీరు శిక్షించారా వారికి వత్తాసు పలుకుతున్నారే తప్ప సామాన్య ప్రజలకు న్యాయం జరిగేటువంటి పరిస్థితి కనపడటం లేదు ........సున్నితమైన అంశాలను అడ్డంపెట్టి నాటకాలు ఆడి లబ్ధి పొందాలనుకునే భూ కబ్జాదాలను వదిలిపెట్టే ప్రసక్తి లేదని వారు ఎంతటి వారైనా దోషులుగా తేల్చందే నిద్రపోమని భారత కమ్యూనిస్టు పార్టీగా మేము తెలియజేస్తున్నాం అధికారుల రా మీకు చేతనైతే ముందు వందల ఎకరాల కబ్జాల కు పాల్పడినటువంటి కబ్జాదారులను భూభకా శూరులను ఆక్రమించుకున్నటువంటి భూములను వారి చెర నుంచి విడిపించండి అది చేయకుండా పేద ప్రజల జోలికి రావడం సరైన పద్ధతి కాదు అని మీరు తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది

భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్ర కలిగిందని ఎన్నో భూ పోరాటాలను నిర్వహించి పేద ప్రజలకు అండగా నిలిచిందని అటువంటి భారత కమ్యూనిస్టు పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తూ స్వార్థ రాజకీయాలను అడ్డంపెట్టుకుని అధికారులపైవత్తిడి తెచ్చి పేద ప్రజలకు సామాన్య జనానికి అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరిస్తున్నాము ప్రజలారామనం ఆలోచించి మనం ఈరోజు ప్రశ్నించకపోతే రేపు దోపిడీకి గురి అయ్యే వాళ్లలో మనము ఉంటాం మన సంగతి గుర్తుచేసుకొని ఇటువంటి దుర్మార్గుల ఎత్తుగడలను చిత్తు చేసేందుకు అందరం కలిసి పోరాటం చేద్దాం మీరు పోరాటంలో భాగస్వామ్యం కాండి నిజానిజాలను తేల్చేందుకు ఒక కమిషన్ వేయండిఅని పేద ప్రజల తరఫున అధికారులు మేము నిలదీస్తాం మా వెంట నడవండి అని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి, బాలు జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, బద్వేలు రూరల్ మండల కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్ నాయకులు సనమాల చెన్నయ్య,పొంగూరునాగరాజు, నాగ సుబ్బయ్య సలోమి,వెంకటేష్ రామ సుబ్బారెడ్డి నరసయ్య రవి విజయ్ కుమారి సుబ్బారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



## కొత్త ఫర్నిచర్ సరఫరా, ఇష్టాలేషన్ కొరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానం

### జి. శ్రీదేవి, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ జడ్జి

కడప చీఫ్ బ్యూరో-ఫిబ్రవరి,19 పల్లె వెలుగు - కడప స్పెషల్ పోక్సో కోర్టు నందు ఉపయోగించడానికి కొత్త ఫర్నిచర్ వస్తువుల సరఫరా, ఇష్టాలేషన్ కొరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనదని ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ జడ్జి జి. శ్రీదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందరరేగా అన్ని టాక్స్ లతో కలుపుకొని 1) 7 ఐరన్ అల్మారాలు, 2)1ఐరన్ ర్యాక్, 3)8 ఆఫీసు టేబుల్స్, 4) 3 కుషన్ ఛైర్స్, 5) 30 “%ూ%” టైప్ మార్క్ ఛైర్స్, 6) 1 క్రోన్ చైర్, 7) 5 ఐరన్ స్థూల్స్, 8) 2 కోట్ హాంగర్స్, 9) 3 ఉడెన్ బెంచులు, 10) 1 సోఫా సెట్, 11) 5 టీ పాయి, 12)1 డైనింగ్ టేబుల్, 13) 1 ప్లాస్టిక్ చైర్ మొత్తం 13 రకాల ఫర్నిచర్ వస్తువుల సరఫరా, ఇష్టాలేషన్ కొరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానించడమైనదన్నారు. టెండరుదారు సమర్పించే కొటేషన్ కవరు పైన.. “అని పొందుపరుస్తూ... సంబంధిత షీల్డు కొటేషన్లను 21-02-2025 తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు.. ప్రిన్సిపల్ డీస్ట్రిక్ట్ కోర్టు, కడప నందు సమర్పించాలన్నారు. నిరీ?త గడువు ముగిసిన తర్వాత అందిన షీల్డు కొటేషన్లను అనుమతించబోమని తెలిపారు. జిల్లా కోర్టు వారి షరతులు, నిబంధనల మేరకే ఈ టెండరు ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందన్నారు. టెండరు ప్రకటన, ప్రక్రియ, నిబంధనలు, షరతులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం.. వెబ్ సైట్ : నందు చూడవచ్చుని.. లేదా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్ట్, కడప నందు నేరుగా గానీ, ఫోన్ నంబర్: 08562-254963 ద్వారా గానీ, ఇమెయిల్ ఐడి: %ఎఱఎబఎఏఅఱఎ.ఱఅ% ద్వారా గానీ సంప్రదించవచ్చుని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## “మాస్ మహారాణి”గా శిల్పా రాజేశ్వరి.



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 19 సహజనటిగా ఎన్నో మూవీస్, మరెన్నో వెబ్ సిరీస్ నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్న శిల్పా రాజేశ్వరి స్వీయ దర్శకత్వంలో టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం”మాస్ మహారాణి” మార్చి నెలలో షూటింగ్ ప్రారంభమవుతున్న ఈ చిత్రంలో పాత, కొత్త నటీనటులు నటిస్తారని యంగ్ హీరో, హీరోయిన్స్ గా కొత్త వారిని పరిచయం చేస్తున్నామని నిర్మాత మారుతి ప్రసాద్ తెలిపారు

## మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...



భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 19 పల్లె వెలుగు బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం శ్రీ మావుళ్ళమ్మ వారిని దర్శించుకున్నారు. తొలుత విఘ్నేశ్వర స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ఇఓ, ప్రధాన అర్చకులు స్వాగతం పలికి అంతరాలయానికి తోడుకొని వెళ్లారు. దేవస్థానం ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లిఖార్జున శర్మ జిల్లా కలెక్టర్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆశీర్వచన మండపం నందు దేవస్థానం ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లిఖార్జున శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు ఆశీర్వచనాలు పలకగా, ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్, ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లిఖార్జున శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# భూముల రిసర్వే పకడ్బందీగా నిర్వహించాలి.



## -జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

**కడప- చీఫ్ బ్యూరో ఫిబ్రవరి,19:- పల్లె వెలుగు** జిల్లాలో భూముల రిసర్వే వేగవంతం గా, పకడ్బందీగా నిర్వహించి నివేదికలు సమర్పించాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. బుధవారం విజయవాడ నుండి భూముల రిసర్వే పై అదనపు సీసీఎల్ఏ నక్కల ప్రభాకర్ రెడ్డితో కలసి సీసీఎల్ఏ జి. జయలక్ష్మి అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్ల తో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా సీసీఎల్ఏ జి. జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాల్లో భూముల రిసర్వే పై ప్రత్యేక శ్రద్ధ వహించి పకడ్బందీగా నిర్వహించాలని, నివేదికలు పంపాలని, నివేదికల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ విషయంపై క్షేత్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. భూముల రిసర్వే ప్రక్రియ రెవెన్యూ శాఖ లో అతి ముఖ్యమైన అంశమని అన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించారాదని అన్నారు.

సీసీఎల్ఏ వీడియో కానారేన్స్ ముగిసిన అనంతరం కడప కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ... ప్రభుత్వం నుండి ప్రజలకు అందాల్సిన పౌర సేవలు సంత ృప్తి స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రెవెన్యూ శాఖ లో ఎక్కడా కూడా పెండింగ్ అంశాలు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో భూముల రిసర్వే వేగవంతంగా, పకడ్బందీగా నిర్వహించి నివేదికలు సమర్పించాలని అన్నారు. భూముల రిసర్వే లో రెవెన్యూ, సర్వే ల్యాండ్ శాఖల అధికారులు నేరుగా రైతుల వద్దకే వెళ్లి వివరాలు సేకరించి, రికార్డులను పరిశీలించి నివేదికలు తయారు చేయాలని అన్నారు. అధికారులు



ఖచ్చితంగా క్షేత్ర స్థాయి కి వెళ్లి భూముల రిసర్వే పై అబ్సర్వేషన్ చేయాలని అన్నారు. భూ రికార్డు లను సంత ృప్తి కరంగా ఏలాంటి లోటుపాట్లను లేకుండా అప్డేట్ చేయాలని అన్నారు. ఇందుకు ఆయా తహసీల్దార్, వి ఆర్ ఓ లు భాద్యత నివహించాలని అన్నారు. విలేజ్ బౌండరీ, గ్రౌండు బౌండరీ తప్పనిసరి గా చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ?ంగా పరిశీలించి ఖచ్చిత సమాధానము ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, సర్వే ల్యాండ్ అధికారి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులతో వెట్టి చాకిరి చేయిస్తున్నటువంటి హెచ్ఎంను విధుల నుంచి తొలగించాలి.... ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ డిమాండు.



**మంత్రాలయం ఫిబ్రవరి19 (మంత్రాలయం పల్లె వెలుగు** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక మంత్రాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాజు మాట్లాడుతూ స్థానికఉన్నత ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా పని చేస్తున్నటువంటి హంపయ్య విద్యార్థిని విద్యార్థులతో వెట్టి చాకిరి చేపిస్తూ ప్రభుత్వం నియమించిన స్వీపర్షను పాఠశాలలో కూర్చోబెట్టి విద్యార్థులతో చెట్లకు నీరు పోయించడం చెత్త ఊడ్పించడం, సిబ్బందికి టీలు టిఫిన్లు తెప్పించడం, మైదానాన్ని శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు చేయిస్తూ విద్యార్థులను తీవ్ర మనస్థాపానికి గురి చేస్తున్నారని థామస్ పేర్కొన్నారు. ఈవిషయంపై తల్లిదండ్రులు మా పిల్లలను బడికి పంపిస్తే వాళ్లతో వెట్టి చాకిరీ చేయించడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి హెచ్ఎం ను వెంటనే విధుల నుంచి తొలగించి విద్యార్థులతో కాకుండా ప్రభుత్వం నియమించిన స్వీపర్లతో పనులు చేయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రోడ్డుపై ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దివాకర్, అరుణాచల్ వీరేష్ మండల ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ వినోద్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# హై-టెక్ ప్రకృతి వ్యవసాయం అభినందనీయం



## ఏలూరు జిల్లాలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రశంసించిన జర్మనీ ప్రతినిధి బృందం

**ఏలూరు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి, 19: పల్లె వెలుగు** "ప్రక ృతి వ్యవసాయం మరియు రసాయన వ్యవసాయ మధ్య గల వ్యత్యాసాలు నిజంగా ఆశ్చర్యకరంగా ఉన్నాయని, ప్రక ృతి వ్యవసాయ విధానాలు అధిక ప్రయోజనాలను స్పష్టంగా ప్రదర్శిస్తున్నాయని జర్మన్ ప్రతినిధి బ ృందం ప్రశంసించింది. జర్మన్ ప్రతినిధి బ ృందం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న తమ 5 రోజుల పర్యటనలో భాగంగా మూడో రోజు ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, వెంకటా పురం గ్రామంలో ప్రక ృతి వ్యవసాయ క్షేత్రాలను పర్యటించి ప్రక ృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించింది. ముందుగా బ ృంద సభ్యులు టి. జ్యోతి పొలంలో ప్రక ృతి వ్యవసాయ విధానంలో అనుసరిస్తున్న ఏ-గ్రేడ్ వరి మోడల్ తో పాటు కాంపాక్ట్ బ్లాకులను కూడా పరిశీలించారు. ఈ బ ృందం ఈ పర్యటనలో ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎండీఎస్), వరి ఏ-గ్రేడ్ మోడల్ నిర్మాణం, వారి పంటలో గట్ల విస్తరణ ద్వారా పలు పంటలు పండించడం, పంటల నుంచి వచ్చే దిగుబడులు, ఆదాయం, దేశీయ విత్తనాల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించుకొంది. ఈ సంధరరేగా కోడిగుడ్డు నిమ్మరస ద్రావణం, పుల్లటి మజ్జిగ మరియు వేప గింజల కాషాయం వంటి బయో-ఇన్పుట్లను వరి పొలాలపై పిచికారీ చేయడానికి డ్రోన్లను ఉపయోగించిన తీరు ప్రత్యేకంగా ఆకట్టుకుందని బ ృందంలోని మరో సభ్యుడు లుకాస్ "హై-టెక్ ప్రక ృతి వ్యవసాయం" గా అభివరి?ంచారు. అనంతరం తమ భవిష్యత్ ప్రణాళికల గురించి లుకాస్ మాట్లాడుతూ "జర్మనీలో వ్యవసాయ పర్యావరణ పరిశోధన మరియు శిక్షణ కేంద్రం ను స్థాపించడానికి ప్రయత్నిస్తున్నామని, గత సంవత్సరం ఏపీసీఎన్ఎఫ్ (ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రక ృతి వ్యవసాయం) కార్యక్రమం సందర్శించడం నాకు గౌరవనీయంగా ఉందని, ఈ విధానం నిజంగా సూర్తిదాయకం అని కొనియాడారు. సాధారణంగా జర్మనీ మరియు ఐరోపాలో ఇలాంటి ప్రాజెక్టులు చిన్నవిగా ఉంటాయని, కేవలం ఇద్దరు లేదా ముగ్గురు రైతులు మాత్రమే ఇలాంటి విధానం అనుసరిస్తారని, కానీ ఆంధ్ర ప్రదేశ్ రైతులు అత్యధిక సంఖ్యలో అధిక విస్తీర?ంలో చేయడం అభినందనీయం అని అన్నారు. ప్రక ృతి వ్యవసాయాన్ని మ దేశంలో పెద్ద ఎత్తున అనుసరించాలని లక్ష్యంగా ఎంచుకొన్నట్లు తెలిపారు. అనంతరం ప్రతినిధి బ ృందం ఏలూరు మండలం ఆడమిల్లి గ్రామంలో శ్రీమతి ఎస్.కె.నవీన్నా



పొలంలో ఏటీఎం (ఎనీ టైమ్ మనీ) మోడల్ ను సందర్శించి ప్రక ృతి వ్యవసాయం యొక్క సుస్థిరత మరియు లాభదాయకతను తెలుసుకున్నారు. జర్మనీ, యూరప్ దేశాల్లో పెద్ద ఎత్తున ప్రక ృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్న తమ నిబద్ధతను ఈ పర్యటన బలపరుస్తుందని అభిప్రాయపడ్డారు.

## డ్రంకెన్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ లో పట్టుబడిన వారికి జరిమానా.



**కర్నూలు పల్లె వెలుగు ...** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా కర్నూలు మూడవ పట్టణ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించారు . పట్టుబడిన మొత్తం 20 మంది పై కేసులు నమోదు చేశారు. కర్నూలు కోర్టులో హాజరు పరచారు. వీరందరికి జరిమానాలు విధించారు . డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ 5 మంది కి ఒక్కొక్కరి పై రూ. 3 వేల 5 వందల చొప్పున జరిమానా విధించారు. ఒపెన్ డ్రింకింగ్ లో పట్టుబడ్డ 15 మంది కి ఒక్కొక్కరి పై రూ. 1000/- జరిమానా విధించారు.

## నేడు జిల్లాకు రానున్న ఏపీ మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి.విజయ్ కుమార్

### 20న పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న చైర్మన్

**కడప చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 19 :పల్లె వెలుగు** రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా.. ఏపీ మాల వెలేరే కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి.విజయ్ కుమార్ బుధవారం రాత్రి కడపకు రానున్నట్లు జిల్లా ఎస్సి కార్పోరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి ఒక గెస్ట్ తెలిపారు.

బుధవారం అనంతపురం జిల్లాలో పర్యటనా కార్యక్రమాన్ని ముగించుకుని రాత్రికి కడప ఆర్%ఙ%బి గెస్ట్ హౌస్ చేరుకుంటారు. గురువారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఎస్సి నాయకులతో ముఖాముఖి నిర్వహిస్తారు. ఉదయం 11 గం. నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్ లోని ఎస్సి కార్పోరేషన్ కార్యాలయంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహిస్తారు. అదే సమయంలో జిల్లా కలెక్టర్ తో సమావేశం అవుతారు. మధ్యాహ్నం 3.30 నుండి 4 గంటల వరకు ప్రెస్ మీట్ నిర్వహిస్తారని.. ఎస్సి కార్పోరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి ఆ ప్రకటనలో తెలిపారు.

# వైద్య ఆరోగ్యశాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 19, పల్లె వెలుగు** బిడ్డకి జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదని, వారి ఆరోగ్య అవసరాలపై స్త్రీ శిశు సంక్షేమం, వైద్య శాఖల నిరంతర పర్యవేక్షణ ఎంతైనా అవసరమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం భీమవరం కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ భవనం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వైద్య, ఆరోగ్యశాఖ మరియు స్త్రీ శిశు, సంక్షేమ శాఖల అధికారులు, సిబ్బందితో ఏర్పాటుచేసిన సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందరరేగా వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి గరిణీ స్త్రీలు నమోదు, టీకాలు వేయించడం, పోషకాహార లోపంతో ఎంతమంది పిల్లల ఉన్నారని గుర్తించడం, వారిలో

ఏ లోపాలు ఉన్నాయో వైద్య పరంగా పరీక్షలు నిర్వహించడం, వారికి అవసరమైన పోషకాహారం అందించడం, పాఠశాల విద్యార్థులకు ఆర్ బి ఎస్ కే వైద్య పరీక్షలు, ఎన్.సి.డి.సి.డి సర్వే లో దీరకాలికంగా వ్యాధిలో ఉన్న వారిని గుర్తించడం, ప్రాథమిక హెల్త్ కమ్యూనిటీ సెంటర్లుకు మంజూరైన నిధులను మౌలిక సదుపాయాలు కొరకు వినియోగించడం, దోమలు వలన వచ్చే అంటు వ్యాధులు, బర్డ్ ఫ్లూ వంటి వ్యాధులు పట్ల అప్రమత్తతగా ఉండడం, తదితర అంశాలు, ఆయా శాఖల లక్ష్యాలు, లోటుపాట్లుపై సుదీరంగా సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బందితో ఇప్పటికే నాలుగు పర్యాయాలుగా సమీక్షించడం జరిగిందన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు అనుగుణంగా వైద్య సిబ్బంది తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. పేదలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి అప్పులు పాలు కాకుండా చూసే బాధ్యత మీపై ఉందనే విషయాన్ని మీరు నిరంతరం గుర్తుంచుకోవాలన్నారు. మాత ృ మరణాలు, శిశు మరణాలు నియంత్రణ లక్ష్యంగా ఎప్పటికప్పుడు తగు వైద్య జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే తక్కువ బరువు, ఎత్తు గలిగిన చిన్నారులకు పౌష్టికాహారాన్ని, వైద్య సహాయాన్ని అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటారనే విశ్వాసం ప్రజలలో కలిగితే ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి పేదలు అప్పులు




పాలు కావాల్సిన అవసరం ఉండదన్నారు. వైద్య సిబ్బంది ఈ విషయమై ఒకసారి మనసుపెట్టి ఆలోచన చేయాలన్నారు. గరిణీ స్త్రీలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకునేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. గరిణీ స్త్రీలకు సకాలంలో పౌష్టికాహారం, ఐరన్, పోలిక్ యాసిడ్ తదితర మందులను అందించడం ద్వారా గరరేలోని శిశువు ఎముకలు ద ృఢంగా ఏర్పడడంతో పాటు, మెదడు ఎదుగుదల బాగుంటుందని తద్వారా తెలివైన, ఆరోగ్యవంతమైన పిల్లలు జన్మిస్తారనే విషయంపై గరిణీలలో పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడిన వారు అవుతారని తెలిపారు. బిడ్డకు జన్మనిస్తూ జిల్లాలో ఏ తల్లి మరణించకూడదని నొక్కి చెప్పారు. మొదటి కాన్పులో ఆపరేషన్ లేని సుఖ ప్రసవాన్ని మీరు అందించగలిగితే, తదుపరి వారు వేరే చోటకి వెళ్లాల్సిన అవసరం ఎట్టి పరిస్థితుల్లో కలగదు అన్నారు. తద్వారా ప్రతి గరిణీ మహిళ ప్రభుత్వ వైద్యానికే మొగ్గు చూపుతారన్నారు. రోగులను చిరునవ్వుతో ఆహ్వానించి వైద్యం అందిస్తే అదే వారికి ఒక మెడిసిన్ వలే పని చేస్తుందనే విషయం కూడా గుర్తుంచుకోవాలన్నారు. వైద్యులు డ్యూటీ సమయాన్ని కచ్చితంగా పాటించాలన్నారు. అప్పుడే ఓపి పెరగడంతో పాటు, సంబంధిత వైద్యులకు, సిబ్బందికి మంచి గుర్తింపు, గౌరవం లభిస్తాయని స్పష్టం చేశారు. ఒక తల్లి మరణిస్తే ఆ కుటుంబం అంతా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటారని, మరి ముఖ్యంగా పిల్లలకు ఎక్కువ ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. మాత ృ మరణాలు నిరోధించడంలో భాగంగా ప్రతినెల ఆయా గ్రామాలలో వైద్య సిబ్బంది పతి గ ృహాన్ని సందర్శించి పాజిటివ్ అయిన వెంటనే రిజిస్ట్రేషన్ చెసి అవసరమైన మందులను అందజేయాలని సూచించారు. అలాగే బాలింతలకు ఆరు నెలల కాలం వరకు వైద్య సహాయాన్ని, సూచనలను అందించాలని తెలిపారు. వైద్య వ ృత్తిలో మీరు చేసిన సేవలు నిరుపయోగం కావని, భవిష్యత్తులో మీ కుటుంబానికి మద్దతుగా నిలుస్తాయన్నారు. వేరు, వేరు ప్రాంతాల నుండి జిల్లాకు వివిధ పనుల నిమిత్తం వచ్చే కుటుంబాల్లోని మహిళలపై ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. అటువంటి మహిళలకు, పిల్లలకు ప్రత్యేక శ్రద్ధతో వైద్య సహాయం అందించాలని సూచించారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య శాఖ అధికారి డా. బి.భాను నాయక్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, డి ఐ ఓ డా. డి.దేవసుధాలక్ష్మి, డి పి ఎమ్ ఓ డా.సి హెచ్ ధనలక్ష్మి, ఏవో డా.సిహెచ్ భావన, ఎస్.ఓ ఎం.ఎస్ ప్రసాద్, డిప్యూటీ డెమో పి.అనంతలక్ష్మి, పీహెచ్సీ, యూ పి హెచ్ సి ల మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు, సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జీవితం విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి



**సిరివెళ్ల.ఫిబ్రవరి 19 .పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని గోవింద పల్లి లో గల గోవిందానంద ఆశ్రమం నందు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మరాఠా సామ్రాజ్య నాయకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని విజయవంతంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవం ప్రార్థన గీతం ఆలపించారు. తరువాత విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు వైవి రామయ్య, ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేశారు. ముందుగా వారు మాట్లడుతూ ఛత్రపతి శివాజి గురించి చరిత్ర లో ఉన్న విషయాలను తన గొప్పతనాలను వివరించారు. హిందూ స్వరాజ్య స్థాపన కోసం పాటుపడ్డ శివాజీ ప్రజల సంక్షేమా నికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఆయన పరిపాలనలో అన్ని మతాలకు సమాన గౌరవం లభిం చేది. వ్యవసాయదారులను ప్రోత్సహించి పన్నుల భారం తగ్గించారు. శివాజీ మహారాజ్ నాయ కత్వం, ధైర్య సాహసాలు ప్రజాహిత కార్యక్రమాలు నేటి యువతకు సూర్తిదాయకమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రెడ్డి, నాగిరెడ్డి, సుబ్బారెడ్డి, నాగరాజు, నాగ మునిశ్వ రెడ్డి,రామక ృషా?రెడ్డి, సుమంత్ రెడ్డి, ఆచారి, నాగమల్లేశ్వర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు బాధితునికి అందజేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 19 పల్లె వెలుగు** ఉయ్యాలవాడ మండలం ఆర్ జంబుల దిన్నె గ్రామానికి చెందిన వంగల వెంకటలక్ష్మన్న కు సీఎం సహాయనిధి కింద మంజూరైన 1,50,000 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అందజేశారు. వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్నందుకు బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు సీఎం చంద్రబాబు నాయుడుకు క ృతజ్ఞతలు తెలిపారు.



## భవన నిర్మాణ కార్మికులు ఈ శ్రమ కార్డులు నమోదు చేసుకోవాలి

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 19 . పల్లె వెలుగు** అల్ మదత్ కంప్యూటర్ సెంటర్ లో ఈ శ్రమ కార్డ్ నమోదు కార్యక్రమం చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం మరియు అల్ మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ శ్రమ కార్డు నమోదు కార్యక్రమం అల్ మదర్ కంప్యూటర్ సెంటర్ లో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ బషీరున్నిసా బేగం, లేబర్ ఆఫీసర్ సమీర్ ప్రారంభించడం జరిగినది. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు అనగా చిరు వ్యాపారస్తులు మరియు భవన నిర్మాణ కార్మికులు అందరూ కూడా తప్పనిసర ఈ శ్రమ కార్డులు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచున్నారు. నమోదు చేసుకున్న వారికి ప్రమాదవశాత్తు మరణిస్తే రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరుగుతుంది అలాగే గాయపడిన వారికి అంగవైకల్యం చెందిన వారికి 2 లక్ష రూపాయల వరకు ఆర్థిక సాయం చేయడం జరుగుతున్నది. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలు కార్మిక పథకాలు అన్ని పథకాలకు ఈ శ్రమ కార్డు ఉన్నవాళ్లు అర్హులుగా పేర్కొంటారని ఆమె తెలిపారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ఉచిత నమోదు కార్యక్రమం చేపట్టిన అల్ మదర్ ఫౌండేషన్ ఆకుమల్ల రహీం గారికి క ృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆకుమల్ల రహీం మాట్లాడుతూ 200 మంది చిరు వ్యాపారస్తులు ఈశ్రమ కార్డు నమోదు చేసుకున్నట్లు తెలిపారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆల్ మదర్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీమ్,చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సత్యనారాయణ మరియు జానో జాగో జాతీయ కార్యదర్శి మహబూబ్ బాషా కూరగాయల మార్కెట్ అధ్యక్షులు అర్షద్ భాయ్ క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానయ్య ఎక్త కరప్షన్ జిల్లా అధ్యక్షుడు అల్తాఫ్ పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు రఫీ పాల్గొన్నారు.



# జీబిఎస్ సిండ్రోమ్ పై అప్రమత్తంగా ఉండాలి..

**అనుమానస్పద కేసులను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలి..**
**మాతా శిశుమరణాల నివారణే లక్ష్యంగా పనిచేయాలి..**
**వైద్యాధికారుల పనితీరు మరింత మెరుగుపడాలి..**
**వైద్యాధికారులతో నిర్వహించిన విసి లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**



ఏలూరు చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి, 19: పల్లె వెలుగు గులియన్ బారి సిండ్రోమ్(జీబిఎస్) వ్యాధిపై వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం వైద్యాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జీబిఎస్, ఇమ్యూనైజేషన్, మాతా శిశుమరణాల నివారణ తదితర వైద్య పరమైన అంశాలపై డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, డిఎంహెచ్ఓ డా. ఆర్. మాలిని, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. నాగేశ్వరరావు, ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా. రాజీవ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీబిఎస్ వ్యాధిని ఎదుర్కోవడానికి వైద్యాధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ వ్యాధిపై ఎటువంటి అపోహలకు తావులేకుండా ప్రజలల్లో అవగాహన కలిగించాలన్నారు. అనుమానస్పద కేసులను గుర్తించిన వెంటనే డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ తోపాటు తమ ద ృష్టికి తీసుకురావాలన్నారు. అవసరమైతే సంబంధిత కేసులకు మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేయాలన్నారు. జీబిఎస్ సిండ్రోమ్ వ్యాప్తి, కారణాలు నిరోధానికి తీసుకోవల్సిన చర్యలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. వ్యాధి నిర్ధారణ చేయడానికి, అదుపుచేయడానికి అవసరమైన సదుపాయాలు, మందులు, చికిత్సా అందుబాటులో ఉన్నాయన్న సమాచారాన్ని ప్రజల్లో అవగాహన పర్చాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రమైన త్రాగునీరు, ఆహారాన్ని తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ వ్యాధి లక్షణాలు ఏవైనా కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

**వైద్యాధికారుల పనితీరు మెరుగు పడాలి** జిల్లాలో వైద్యాధికారుల పనితీరు మరింత మార్పు రావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇందుకు వారి ఆరోగ్య నివేదికను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. జిల్లాలో మాతా శిశు మరణాల నివారణే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. నూరుశాతం ఇమ్యూనైజేషన్ కార్యక్రమం జరగాలన్నారు. హాజరు విషయంలో నూరుశాతం కనబడాలని ఏరియా ఆసుపత్రుల మాదిరిగానే మిగిలిన ఆసుపత్రులు కూడా హాజరు శాతం మెరుగుపడాలన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే విషయాన్ని సామాజిక బాధ్యతగా భావించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్య రంగంలోని ఆయా అంశాల వారీగా మెరుగైన ఫలితాలు సాధించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల్లో సాధించిన ప్రగతిని పరిశీలించుకుంటూ ఆయా ఆరోగ్యపరమైన అంశాల్లో జిల్లాను ముందుంచాలన్నారు. గులియన్ బారి సిండ్రోం వ్యాధి లక్షణాలు...తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. గులియన్ బారి సిండ్రోం ఒక అరుదైన తీవ్రమైన నాడి సంబంధిత వ్యాధి. మన శరీరంలో రోగనిరోధక వ్యవస్థ నరాలపై దాడి చేయడం వలన వచ్చే వ్యాధి ఇది. దీని కారణంగా కాళ్ళ చేతులు బలహీన పడటం, చలనం తగ్గిపోవడం, కొన్నిసార్లు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలుగుతాయి. ఈ వ్యాధి బాక్టీరియల్ మరియు వైరస్ ద్వారా సంక్రమిస్తుంది. కలుషితమైన ఆహారం మరియు నీరు త్రాగడం వలన వచ్చేఅవకాశం ఉన్నది.

**లక్షణాలు.. :-** చేతులలో, కాళ్లలో, నిస్సత్తువ. కాళ్ల నుండి చేతులకు తిమ్మిర్లు వ్యాపించడం, తీవ్రమైన నరాల నొప్పి, నిలబడడం నడవడం కష్టంగా ఉండటం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించాలి. చికిత్సలో అశ్రద్ధ కనపరిచిన, ఊపిరి తిత్తుల మీద బాక్టీరియా మరియు వైరస్ దాడి చేయడం వలన మనిషి మరణించడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నవి.

**చికిత్స..** ప్రాథమిక దశలోనే గుర్తిస్తే దీని ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. ప్లాస్మా ఎక్స్చేంజ్ థెరపీ, ఇమ్యునో గ్లోబిన్ థెరపీ వంటి పద్ధతులు ఉపయోగిస్తారు. చికిత్స పూర్తి స్థాయిలో తీసుకున్న ఎడల, నరాల బలహీనత నుండి, నెమ్మదిగా , పూర్తి స్థాయిలో కోలుకోగలరు.

**తీసుకోవలసిన జాగ్రత్తలు..** మొదటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య పరీక్ష చేయించుకోవాలి, చేతులు శుభ్రంగా కడుక్కోవాలి, పరిశుభ్రమైన ఆహారాన్ని మరియు త్రాగు నీటిని తీసుకోవాలి, 100 డిగ్రీల సెల్సియస్ వరకు కాచి, చల్లార్చి ఆ నీరు త్రాగడం ద్వారా 100 శాతం ఈ వ్యాధిని నివారించవచ్చు.

# నేటి నుండి పి4 సర్వే ప్రక్రియ ప్రారంభం



**-పి4 సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి**
**-మార్చి 2వ తేదీలోగా సర్వే పూర్తి కావాలి**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 19 . పల్లె వెలుగు సున్నా పేదరికమే లక్ష్యంగా గ్రామాల్లో సచివాలయ సిబ్బందిచే పి4 సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడిఓలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పి4 సర్వే ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సిపిఓ వేణుగోపాల్, డిఎల్డిఓ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలనకు పి-4 (ప్రభుత్వ- ప్రైవేటు- ప్రజల భాగస్వామ్య) విధాన సర్వే ప్రక్రియను సచివాలయ సిబ్బందిచే నేటి నుండి పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. జీరో పావర్టీ, ఉద్యోగాల స ృష్టి, నైపుణ్యత పెంపు, రైతు సాధికారత, త్రాగునీటి రక్షణ, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, స్వచ్ఛ ఏపీ, మానవ వనరుల వినియోగం, శక్తి వనరుల నిర్వహణ, సాంకేతిక జ్ఞానం పెంపు తదితర పది సూత్రాల అనుసంధానంతో అభివ ృద్ధి ప్రణాళికలు రూపొందించాల్సి ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి సచివాలయంలో పది సూత్రాల పట్టికను అతికించాలన్నారు. సున్నా పేదరికమే లక్ష్యంగా పి4 సర్వే ద్వారా సమాజంలో అట్టడుగు స్థాయిలో ఉన్న అతి నిరుపేదల జాబితాలు తయారు చేయాలన్నారు. చేపట్టిన సర్వే మార్చి 2వ తేదీలోగా పూర్తి చేసి నివేదికలు అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు.దారిద్యరేఖకు దిగువనన్న అట్టడుగు స్థాయి ఉన్న 20 శాతం కుటుంబాలను అభివ ృద్ధి చేయడానికి ప్రభుత్వం సూచించిన ప్రొఫార్మాలో పూర్తి వివరాలను సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న 10 శాతం కుటుంబాలను గుర్తించి వారిని అభివవ ృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వం క ృత నిశ్చయంతో ఉందన్నారు. పరిపూర? డేటా సేకరిస్తే ప్రభుత్వం సమర్థవంతంగా ప్రణాళికలు రూపొందించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రధానంగా తాండాలు, చెంచు కాలనీలు, స్లమ్ ఏరియాల్లో నివసిస్తున్న అట్టడుగు స్థాయి కుటుంబాలపై ప్రత్యేక ద ృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

## గ్రామాల అభివ ృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం



పాములపాడు ఫిబ్రవరి 19 పల్లె వెలుగు నందికొట్కూరు నియోజకవర్గం, పాములపాడు మండలంలోని, బానకచర్ల గ్రామంలో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, గ్రామ సర్పంచ్ ఆవుల.జయసుధ, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల. నారాయణరెడ్డి లతో కలిసి సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి. నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, గ్రామ సర్పంచ్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలోని, ఆరు మండలాలకు సంబంధించి ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను ఆదర్శంగా, ప్రగతి పథంలో తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. గత వైసిపి పాలనలో పాములపాడు మండలం అభివ ృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త. జయసూర్య కు గ్రామ సర్పంచ్ ఆవుల.జయసుధ, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల. నారాయణరెడ్డి లు శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆవుల జయసుధ మాట్లాడుతూ ఎమ్మెల్యే మొట్టమొదటిసారిగా మా బానకచెర్ల గ్రామానికి అభివ ృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రావడం చాలా సంతోషం అన్నారు. ఆయనకు మొదట పూల బొకే ఇచ్చి, బ్యాండ్ మేళంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాండ్ర. సురేంద్రనాథ్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ నరసింహులు గౌడ్, పాములపాడు మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, కొత్తపల్లి మండల కన్వీనర్ నారపురెడ్డి, మద్దూరు తిమ్మారెడ్డి, ఎర్రగుడూరు హరినాథ రెడ్డి, వాడాల జనార్దన్ రెడ్డి, పాములపాడు సి.గోవిందు, బానకచర్ల గ్రామ నాయకులు బండ్లమూరి.చంద్రశేఖర్,ఎన్. ఓబుల్ రెడ్డి, స్వామిదాసు, వెంకటేశ్వర్లు, తహసిల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీవో- ఎన్. చంద్రశేఖర్, ఆర్ఐ-ఖాజాబి, ఆత్మకూరు ఎస్సై- డివి. నారాయణరెడ్డి, ఈ ఓ ఆర్ డి- ఎస్.వెంకటరంగ నాయక్, ఐకెపి ఎపిఎం-ఉమామహేశ్వరి, తదితర ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు వేంపెంట కంభం. మోహన్ గౌడ్, గంటా.రమేష్, నెమలి రమణారెడ్డి, నాగేశ్వర్ నాయక్, గ్రామ నాయకులు, కార్యకర్తల, తదితరులు పాల్గొన్నారు.


# ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల కు పరికరాల నమోదు కార్యక్రమము

పాములపాడు ఫిబ్రవరి 19 పల్లె వెలుగు




మండల కేంద్రమైన పాములపాడులోని, సంత మార్కెట్లో ఆర్డిటి సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల పరికరాల నమోదు క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్ కి 15 మంది దివ్యంగులు రావడం జరిగింది, వీరిని పరిశీలించి వారికి కావలసిన ట్రై సైకిళ్లు మరియు. వీల్ చైర్స్,చేతి కర్రలు, తదితర పరికరాలు 1 నెల లోపల ఇస్తామని చెప్పడం జరిగింది. ఈ వికలాంగుల పరికరాల నమోదు శిబిరంలో నవ్యాంధ్ర వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు- కే ఎన్ వి. ప్రభాకర్, ఆర్డిటి సంస్థ ప్రతినిధులు గీతా, ఏర్మియా. జయన్న లు పాల్గొనడం జరిగింది

# ఏపీలో ఎలక్ట్రిక్ బస్సులకు ప్రణాళిక








కుప్పం ఫిబ్రవరి 19 పల్లె వెలుగ ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం బెంగళూరులోని తకనాల్ ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని సందర్శించారు. అక్కడ బస్సులకు ఉపయోగించే ఎలక్ట్రిక్ బ్యాటరీ పనిచేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం, టిడిపి నాయకులు తకనాల్ ఎనర్జీ కంపెనీ వారితో ఎలక్ట్రిక్ బ్యాటరీతో నడిచే బస్సు గురించి చర్చించారు. ఆంధ్రప్రదేశ్ లో ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు చేయడమే ముఖ్యమంత్రి ధ్యేయమని ఆర్టీసీ వైస్ చైర్మన్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆర్టీసీ బస్సులన్నీ ఎలక్ట్రిక్ బస్సులు గా మార్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు కనిపిస్తుంది.

# వంద పడకల ఆసుపత్రి కావాలని సీఎం దృష్టికి తెచ్చాను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

**వంద పడకల ఆసుపత్రి గా అబివ ృద్ధి చేసి మెరుగైన వైద్యసేవలకు వ ృషి**
**ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియలి ఆస్పత్రికి సేవలందిస్తున్న డాక్టర్ల్స్**
**సిబ్బందికి అభినందనలు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**





ఆళ్లగడ్డ ఫిబ్రవరి 19, పల్లె వెలుగు): : ఆళ్ళగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుండి వంద పడకల ఆసుపత్రిగా అభివ ృద్ధి చేసి తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యాసేవలు అందించే విధంగా క ృషి చేస్తానని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారులు ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ జిల్లా లోనే అత్యధికంగా ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి నుండి అనేక వైద్య సేవలు అందించే విదగా అభివ ృద్ధి చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రి అభివ ృద్ధికి సహకరిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న డాక్టర్లు, సిబ్బంది లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఇప్పటికే ఈ 100 పడకల ఆసుపత్రి కావాలని సీఎం చంద్రబాబు నాయుడు ద ృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అలాగే రాబోయే అసెంబ్లీ సమావేశాలలో కూడా ఈ సమస్యను లేవనెత్తుతానని అన్నారు. అలాగే ఆళ్ళగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత, సరైన ఎక్విప్మెంట్ లేవని మా ద ృష్టికి వచ్చిందని త్వరలోనే సీఎం తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే బడ్జెట్ సమావేశాలు అయిపోయిన అనంతరమే 100 పడకల ఆసుపత్రి, మిగిలిన పనులను కూడా మొదలు పెట్టడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రి యజమానులు కూడా ప్రభుత్వ ఆసుపత్రిని ఇలా అభివ ృద్ధి చేస్తే నా పరిస్థితి ఏంటని నోరపెట్టుకున్న సందరాలేు ఉన్నాయని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు అలాగే వేసవి లో ప్రజల ఆరోగ్య విషయలపై ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనేది ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బంది కీ ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాన్ని ద ృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ తరపు నుంచి హ ృదయ రక్ష అనే గొప్ప కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ హ ృదయ రక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు గుండె సంబంధిత, ఆయాసం, చెస్ట్ పెయిన్ మొదలగు వంటి సేవలను వైద్యులు అందిస్తారని తెలిపారు. రూ.45 వేల రూపాయల విలువ గల ఇంజెక్షన్ ప్రభుత్వ తరపున ఉచితంగా అందించడం జరుగుతుంది ఇప్పటివరకు ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో 18 మందికి హ ృదయ రక్ష ఇంజక్షన్ వేసి వారి ప్రాణాలను కాపాడారన్నారు కాబట్టి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. అనంతరం హ ృదయ రక్ష పాంప్లెట్ ను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆవిష్కరించారు .ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుజాత, డాక్టర్లు, ఎ పి ఎన్ జి ఒ స్ రాష్ట్ర సహా అధ్యక్షులు దస్తగిరి రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# క్షయ నిర్మూలనే ధ్యేయం

**- వైద్యాధికారి జబీర్**



కొత్తపల్లి : పల్లె వెలుగు) క్షయ వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా పనిచేసి, క్షయ రహిత సమాజమే ధ్యేయమని ఎర్రమఠం వైద్యాధికారి జబీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ సూచించారు. బుధవారం మండలంలోని ముసలిమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థులతో క్షయ వ్యాధి నివారణ వారోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీని టీబీ సూప ర్వైజర్ చెరుకు రవికుమార్. ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు క ృషిచేసి క్షయ రహిత సమాజమే ధ్యేయంగా పనిచేయాలి అన్నారు. అలాగే వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి పై అవగాహన కలిగి ఉన్నప్పుడే క్షయ వ్యాధిని నిర్మూలించగలమని చెప్పారు. క్షయ వ్యాధిని తొలి దశలో ఉన్నప్పుడే గుర్తించి సరైన వైద్యం తీసుకోవాలి అన్నారు. పాలు, గుడ్డు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, వంటి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడంతో వ్యాధినిరోదక శక్తి పెరుగుతుందన్నారు. వ్యాధి సోకినవారు ప్రభుత్వం అందించే మందులను 6 నెలల పాటు వాడాలన్నారు. క్రమం తప్పకుండా చికిత్స తీసుకుంటునే వ్యాధి నయం అవుతుందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణం నుండి గ్రామ వీధుల్లో విద్యార్థులు వైద్య సిబ్బంది కలిసి చేయి చేయి కలుపుదాం క్షయవ్యాధి వ్యాప్తిని అరికడదాం, క్షయ వ్యాధి నివారణ మన అందరి బాధ్యత. క్షయ రహిత సమాజం మన అందరి ధ్యేయం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, ఎం ఎల్ హెచ్ పి. రాజేష్, హెల్త్ అసిస్టెంట్ రాజగోపాల్, ఏఎన్ఎం సామమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర ఎన్ డి పి ఎల్ సరఫరా చైన్ భగ్నం

## ఖరీదైన సీసాలలో నాసిరకం మద్యం

**విజయవాడ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 19 పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్‌లో అనేక జిల్లాలలో జరుగుతున్న నాన్-డ్యూటీ పేడ్ లిక్కర్ సరఫరా చైన్‌ను అధికారులు భగ్నం చేశారు. పలువురిని అరెస్టు చేయడంతో పాటు పెద్ద మొత్తంలో అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర టాస్క్ ఫోర్స్ ఈ దీనికి నేత ృత్వం వహించి, ప్రైవేట్ రవాణా సేవలు, డిజిటల్ లావాదేవీల ద్వారా నడిచిన విస్తృత నెట్‌వర్క్‌ను వెలుగులోకి తీసుకొచ్చింది. చెన్నైకి చెందిన సరఫరాదారు ఎస్. ప్రభు ఈ అక్రమ మద్యం సరఫరా వ్యవస్థకు కేంద్ర పాత్రధారిగా గుర్తించబడ్డాడు.

**తొలిగా తూర్పు గోదావరి జిల్లాలో వెలుగులోకి** గత ఏడాది డిసెంబర్ 27న తూర్పు గోదావరి జిల్లాలో తొలిసారిగా ఈ కేసు వెలుగులోకి వచ్చింది. రాజమండ్రి (ఉత్తరం) పోలీసులు ఎక్సైజ్ సవరణ చట్టం 2020 కింద సెక్షన్ 34(%ఖ%)(1) మేరకు ఎఫ్ఐఆర్ నంబర్ 378/2024 నమోదు చేశారు. మొత్తం 112 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు, అందులో జానీ వాకర్, గ్లెన్‌మోరాంజీ, చివాస్ రిగల్, జాక్ డేనియల్స్ వంటి ప్రీమియం బ్రాండ్లు ఉన్నాయి. రాజమండ్రికి చెందిన బుర్ల బాలక ృష?, ముప్పన రవికుమార్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలలోని నాణ్యతా లోపాలు, మూతెలలో తేడాలు కనిపించడంతో అవి కేవలం ఎన్ డి పి ఎల్ కాదని, నకిలీ మద్యం కూడా ఉండొచ్చని అనుమానం వ్యక్తమైంది. దర్యాప్తులో, ఈ మద్యం చెన్నైలోని ఎస్. ప్రభు నుండి సరఫరా చేయబడిందని నిర్ధారణ అయింది. ప్రభు ఆంధ్రప్రదేశ్‌లోని అనేక అక్రమ విక్రయదారులకు ప్రధాన సరఫరాదారిగా గుర్తించబడ్డాడు.

**పశ్చిమ గోదావరి జిల్లాలో మరో కేసు** కీలక ఆధారాలపై ఎస్ టి ఎఫ్ దర్యాప్తును విస్తరించ జనవరి 8 న భీమవరంలో మరో కేసును గుర్తించింది. ఎఫ్ఐఆర్ నంబర్ 09/2025 కింద కేసు నమోదు చేశారు. ఒక మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు నుండి 25 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ప్రధాన నిందితుడు భీమవరంకి చెందిన కొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు సహా ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ కేసులో కూడా మద్యం సరఫరా ప్రణాళికా బద్ధంగా సాగిందని, చెన్నైకి చెందిన ప్రభు ఈ వ్యవస్థను నడిపిస్తున్నట్లు తేలింది.

**విజయవాడ కేంద్రంగా మరో అక్రమ రవాణా** జనవరి 12న విజయవాడలో మరో ఎన్ డి పి ఎల్ కేసును పోలీసులు గుర్తించారు. చివాస్ రిగల్, జానీ వాకర్ గోల్డ్ లేబుల్ రిజర్వ్ లాంటి 12 సీసాలను స్వాధీనం చేసుకుని ఎఫ్ఐఆర్ నంబర్ 4/2025 నమోదు చేశారు. ఈ కేసులో వెంకటరమణ ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన ఇద్దరు డ్రైవర్లను అరెస్టు చేశారు. నిందితుల విచారణలో, చెన్నై నుండి ప్రైవేట్ రవాణా సేవల ద్వారా మద్యం అక్రమ రవాణా జరుగుతోందని తేలింది. వెంకటరమణ ట్రాన్స్‌పోర్ట్‌లో మద్యం తరలింపునకు సహకరించిన మేనేజర్లు ఇంకా పరారీలో ఉన్నారు.



**నెల్లూరులో మళ్లీ నేరంలో ఇరుక్కున్న ఉల్లంఘనదారు** జనవరి 13న నెల్లూరు జిల్లాలో ఎఫ్ఐఆర్ నంబర్ 12/2025 (%ఆ్రా% ప్రొహిబిషన్ చట్టం 1995) కింద మరో కేసు నమోదైంది. 25 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని మునిశామి నాగరాజు అనే నిందితున్ని అరెస్టు చేశారు. అతను గత ఎనిమిదేళ్లుగా అక్రమ మద్యం వ్యాపారంలో ఉన్నాడు. 2017లో ఇదే ఆరోపణలపై అరెస్టు అయినా, కోర్టులో అతనికి విముక్తి లభించింది. విచారణలో, చెన్నై నుండి ప్రైవేట్ రవాణా సేవల ద్వారా మద్యం అందించబడిందని స్పష్టమైంది.

**నెట్‌వర్క్ వెనుక ఉన్న ప్రధాన నిందితులు** చెన్నైకి చెందిన ఎస్. ప్రభు మరియు వ్యాసర్‌పాడికి చెందిన మాణిక్యం ఈ ముఠాకు ప్రధాన సూత్రధారులుగా గుర్తించబడ్డారు. వీరు ఫోన్ కాల్స్ లేదా వాయిస్ మెసేజెస్ ద్వారా మద్యం ఆర్డర్లు తీసుకుంటారు. మద్యం సీసాలను ప్యాక్ చేసి వెంకటరమణ ట్రాన్స్‌పోర్ట్, ఎస్ ఆర్ కె ఏ ఎల్ టి ట్రాన్స్‌పోర్ట్ ద్వారా పంపి, డిజిటల్ చెల్లింపు విధానాల ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్నారు. మద్యం నిల్వ చేయకుండా, డిమాండ్ ఆధారంగా సరఫరా చేయడం వీరి ప్రత్యేకత.

**చెన్నైలో కీలక అరెస్టు ప్రధాన నిందితుడి పట్టివేత** జనవరి 28 న స్థానికంగా ఎన్ డి పి ఎల్ సరఫరా చేస్తున్న సమయంలో ఎస్. ప్రభు చెన్నై పోలీసుల చేతిలో పట్టుబడ్డాడు. అతనిపై ఎఫ్ఐఆర్ నంబర్ 6/2025 కింద కేసు నమోదు చేసి పుజల్ సెంట్రల్ జైలుకు రిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పోలీసులు వెంటనే నెల్లూరు ప్రధాన న్యాయమూర్తి కోర్టు నుండి పిటి వారెంట్ పొందడంతో, నెల్లూరు-1 టౌన్ స్టేషన్ పోలీసులు చెన్నైకి వెళ్లి అతనిపై విచారణ ప్రారంభించారు. ఈ కీలక ఆపరేషన్‌ను ఎస్. మధు, జగదీశ్వర రెడ్డి ఇతర అధికారుల సమన్వయంతో నిర్వహించారు. ఎక్సైజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా రాష్ట్ర టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ అధికారులను ఈ నేపథ్యంలో ప్రశంసించారు. ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ మార్గదర్శకత వల్లే ఈ పెద్ద నెట్‌వర్క్‌ను ధ్వంసం చేయగలిగామని తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ బీసీల స్మశాన వాటిక లను సైతం ఆక్రమించి కంచ ఏర్పాటు చేసుకున్న భూకబ్జాదారులు చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు



**పల్లె వెలుగు ఫిబ్రవరి: 19** గోపవరం మండలం గోపవరం గ్రామ పొలం 68/2, 68/3 సర్వే నెంబర్లలో 30 సంవత్సరాల క్రితం ఎస్సీ ఎస్టీలకు ఒక ఎకరా, బీసీలకు ఒక ఎకరా స్థలాన్ని స్మశాన వాటిక లకు కేటాయించిన రెవెన్యూ అధికారులు ఇప్పుడు 68/2, 68/3 ఈ సర్వే నెంబర్ లలో రెండు ఎకరాల భూమిని ఆక్రమించి ఫెన్సింగ్ వేసిన భూకబ్జాదారులు ఎస్సీ ఎస్టీ బీసీ స్మశాన వాటిక లను బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నుసిమి గౌస్ పీర్, సీనియర్ దళిత నాయకులు %బూం% ప్రసాద్,%వీ్రూ% నాయకులు గొల్లపల్లి శ్రీనివాసులు కబ్జాకు గురైన స్మశాన వాటిక లలో పర్యటించడం జరిగింది బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నుసిమి గౌస్ పీర్ మాట్లాడుతూ బద్వేల్ చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్నటువంటి విలువైన భూములు చెరువులు వంక పోరంబోకు భూములు అన్నిటిని ఆక్రమించి కంచెలు ఏర్పాటు చేసి షెడ్లు వేసి అమ్ముకొని భూకబ్జాదారులు సొమ్ము చేసుకుంటున్నారు ఆఖరికి %బాజ, గా, దీజ% ల స్మశాన వాటికలను సైతం ఆక్రమించి కంచెను ఏర్పాటు చేసి దౌర్జన్యాలకు పాల్పడుతున్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు భూకబ్జాదారులకు వత్తాసు పలుకుతూ పేద ప్రజలను అర్జీలకే పరిమితం చేస్తూ రెవిన్యూ ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారు ఒక వ్యక్తి మరణించాక దహనం చేసుకునేందుకు పేద ప్రజలకు ఆరు అడుగుల స్థలాన్ని కూడా ఈ భూకబ్జాదారులు మిగల్చడం లేదు కావున రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా స్పందించి భూకబ్జాదారులపై తగు చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ బీసీలకు స్మశానవాటికలను ఏర్పాటు చేసి స్మశానవాటికలకు ప్రహరీ గోడ, నీరు, కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని బహుజన సమాజ్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అలా చేయని యెడల బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలను ప్రజలను కూడగట్టి రెవెన్యూ ఆఫీసుల ఆవరణంలో నిరసన కార్యక్రమాలు చేయబడతామని తెలియజేశారు

## ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

### - చిత్రపటానికి ఘన నివాళులు



**వేంపల్లె, ఫిబ్రవరి 19 పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 19 ):** ఛత్రపతి శివాజీ మహారాజ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. బుధవారం శివాజీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 17 ఏళ్ల వయసులో శివాజీ మొదటి సారి యుద్ధం చేసి బీజాపూర్ సామ్రాజ్యానికీ చెందిన తోర్నా కోటను సొంత చేసుకున్నారన్నారు. దేశాన్ని ఎందరో రాజులు ఏలినప్పటికీ మంచి లక్షణాలు శివాజీని గొప్ప రాజుగా నిలిపాయన్నారు. మరాఠ సామ్రాజ్యం నెలకొల్పి, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ధీరుడన్నారు. అధు తేమైన పరిపాలన ద్వారా అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొందారన్నారు. వీరత్వానికీ ప్రతీకగా కొలుచుకునే వీరుడు ఛత్రపతి అని కొనియాడారు. నాయకులు లక్ష్మణారెడ్డి, సాంబశివారెడ్డి, చెన్నక్రిషా?రెడ్డి, రామాంజులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

### - బి.రామంజనేయులు, సి.బాలాజీ



**వేంపల్లె పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 19 :** భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు బాలాజీ లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక 4 రోడ్లకూడలిలో సంఘం నేతలతో కలిసి ఈనెల 24న కడప కలెక్టరేట్ వద్ద ధర్నాకు పిలుపునిచ్చారు . అలాగే సంబంధిత కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి పార్టీలు బోర్డు పునరుద్ధరణ కోసం హామీ ఇచ్చాయని, 6 నెలలైనప్పటికీ ఆ హామీని అమలు చేయలేదన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో తమ బోర్డు నిధులు దారి మళ్లించి నిర్వీర్యం చేసినట్లు మండిపడ్డారు. దీంతో ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ విషయాన్ని గుర్తించాలన్నారు. ధర్నా విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని కోరారు. కోశాధికారి నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు దస్తగిరి, ఆంజనేయులు, రవి, సిద్దయ్య, వెంకటేష్, అంజీ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ మాలల గర్జన సభను విజయవంత చేయండీ

**కొత్తపల్లి: పల్లె వెలుగు** ఈనెల 23 వతేదిన జరిగే రాయలసీమ మాలల గర్జన సభను రాయలసీమ జిల్లాలోని మాలలందరూ పాల్గొని విజయవంతం చేయాలని సమాతసైనిక్ ధల్ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సగినెల సురేష్, మండల అధ్యక్షుడు నేరేడు పుల్లయ్యలు పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని గువ్వలకుంట్ల, లింగాపురం, శివపురం, సింగరాజుపల్లె, వీరాపురం, గోకవరం, నందికుంట ఎదురుపాడు, కొక్కెరంచ, కొత్తమాడుగుల,గ్రామాలలో హాలోమాల... చలో కర్నూలు రాయలసీమ మాలల యుద్ధ గర్జన కరపత్రాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 23. వ తేదిన కర్నూలు పట్టణంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సభను మాలలందరూ విజయవంతం చేయాలన్నారు.



## తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి :మంత్రి నారాయణ



**విజయవాడ.. చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 19 పల్లె వెలుగు** తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ పరిధిలో అభివ ృద్ధి పనులు వేగవంతం చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు.సీఎం చంద్రబాబు ఆదేశాలతో తుడా అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష చేశారు..విజయవాడలోని సీఆర్డీయే కార్యాలయంలో జరిగిన సమీక్షకు పురపాలక శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ సంపత్ కుమార్ ఐఏఎస్ ,తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మరియు తుడా వైస్ చైర్మన్ మౌర్య ఐఏఎస్,పట్టణ ప్రణాళిక విభాగం డైరెక్టర్ విద్యుల్లత తో పాటు తుడా అధికారులు హాజరయ్యారు... తుడా కు వస్తున్న రెవిన్యూ,ఖర్చుల వివరాలు మంత్రి అడిగి తెలుసుకున్నారు... రెవెన్యూ పెంపునకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. తుడా పరిధిలో భూములను అభివ ృద్ధి చేయడం ద్వారా ఆదాయం పెంపుపై ద ృష్టి సారించాలని సూచించారు..అవసరమైతే పీపీపీ విధానంలో భూములను అభివ ృద్ధి చేసి అమ్మకాలు చేయడం ద్వారా ఆదాయం పెంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.దీనిద్వారా అథారిటీ పై భారం తగ్గుతుందన్నారు.పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో లే అవుట్ లలో హౌసింగ్ ప్రాజెక్టుల ను చేపట్టాలని మంత్రి సూచించారు.మరోవైపు తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ పరిధిలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని గ్రామపంచాయతీ ల్లో కనీస మౌళిక వసతుల కల్పన కు అవసరమైన నిధులను తుడా నుంచి విడుదల చేయాలని మంత్రి ఆదేశించారు. తిరుపతిలో 3.61ఎకరాల్లో జీం 13 అంతస్తుల్లో నిర్మిస్తున్న తుడా టవర్స్ పనులపైనా మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు...తిరుపతి నగరానికి తలమానికంగా ఉండేలా టవర్స్ నిర్మాణం చేపట్టాలని సూచించారు.టెంపుల్ సిటీ తిరుపతి లో పరిశుభ్రత,సుందరీకరణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి నారాయణ అధికారులను సూచించారు. తుడా టవర్స్ బ్రోచర్ ను మంత్రి నారాయణ ఆవిష్కరించారు.

## పేట గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా

### ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి







**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 19** నందవరం మండలం కనకవీడు పేట గ్రామం ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి గ్రామాన్ని అభివ ృద్ధి చేసి చూపిస్తా నని వారు ప్రజలకు చెప్పారు అలాగే డ్రైనేజీలు వీధిలైట్లు చెత్తాచెదారం ఉండకూడదని పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు దేశాయ్ గురురాజ్, క్లస్టర్ ఇంచార్జి కాసిం వలి, డబ్బా ఈరన్న, సామిల్, ఉరుకుంద, ఉదయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## ఆటో నగర ప్యారడైజ్ కళ్యాణమండపం టిడిపిఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు : ఫిబ్రవరి:19** బాలాజీ నగర్ -2 వాస్తవ్యులు శ్రీ మురికి వెంకట రామచంద్రయ్య (శ్రీ వెంకట సత్యనారాయణ మాడరన్ రైస్ మిల్లు) గారి కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి గారు చిత్రంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు,కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి గారు తదితరులు.

## ఏపీలో మిర్చి రైతులను ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 19 పల్లె వెలుగు** ఏపీలో మిర్చి రైతులను ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు కోరారు ఈ మెరుపులు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు ఆయన లేఖ రాశారు మార్కెట్ జోక్యం ద్వారా తగ్గిన ధరను భర్తీ చేసేలా చూడాలని కోరారు సాగు వ్యయనికి విక్రయ ధరకు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలని కోరారు 50 శాతం నిష్పత్తిలో కాకుండా 100% నష్టాన్ని కేంద్రం భరించాలని పేర్కొన్నారు ఆర్థిక పరిస్థితిని ద ృష్టిలో ఉంచుకొని రైతులను ఆదుకోవాలని చంద్రబాబు నాయుడు కోరారు గడిచిన 10 ఏళ్లుగా మిర్చి ఉత్పత్తి ధరలపై వివరాలను సీఎం సమర్పించారు.

## క్రీడలతో క్రమశిక్షణ పెంపోందించుకోవాలి

### - డైరెక్టర్ కుమారస్వామిగుప్తా

### - ట్రిపుల్ ఐటీలో స్పోర్ట్స్ వార్షికోత్సవం ప్రారంభం



**వేంపల్లె పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 19:** విధ్యార్థులు క్రీడలతో తమ క్రమశిక్షణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. బుధవారం ట్రిపుల్ ఐటీ స్పోర్ట్స్ వార్షికోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు పలు సలహాలు సూచనలు చేశారు. క్రీడలతో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని, చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని సూచనలు చేశారు. ప్రతిభతో తమ గుర్తింపు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్, డిఎస్ డబ్ల్యూ కోఆర్డినేటర్ వెంకటేష్, ఫిజికల్ డ్కెరెక్టర్లు పివి రమణారెడ్డి, బాలయ్య, షంషాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గుండె సంబంధిత వైద్యులు రాక



**వేంపల్లె, ఫిబ్రవరి 19 పల్లె వెలుగు** నేడు గురువారం ప్రముఖ కార్డియాలజీస్ట్ వైద్యులు డాక్టర్ ఎన్.శ్రావణ్ కుమార్ రెడ్డి వేంపల్లెకు రానున్నట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. కడప నగరంలోని హెూలీస్టిక్ హాస్పిటల్ కి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు గుండె సంబంధిత వ్యాధులపై వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు ఇసిజీ, 2డి ఇకో సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు డాక్టర్ అందుబాటులో ఉండనున్నారు.

# మిర్చి రైతులకు లబ్దిచేకూర్చేందుకే ఎం.ఎస్.పి.ని ఖరారు చేయలేదు



## మిర్చి రైతులకు లబ్దిచేకూర్చేందుకే ముఖ్యమంత్రి డిల్లీ వెళుతున్నారు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 19 పల్లె వెలుగు**బహిరంగ మార్కెట్ లో మిర్చికి డిమాండు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించినట్లైతే రైతులు నష్టపోతారు అనే ఉద్దేశ్యంతో మిర్చికి ఇప్పటి వరకూ కనీస మద్దతు ధర ప్రకటించలేదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ శ్రీలంక, చైనా, మలేషియా తదితర దేశాలకు మన మిర్చి ఎగుమతి అయ్యేదని, అయితే ఆయా దేశాలు సొంతంగా మిర్చి పంట సాగు చేసుకోవడం వల్ల మిర్చి ఎగుమతులు చాలా తగ్గిపోవడం వల్ల మిర్చి రేటు తగ్గిందన్నారు. కానీ ప్రస్తుతం చైనాలో మిర్చి పంట సరిగాలేకపోవడం వల్ల మళ్లీ ఆదేశం మన మిర్చి పంటపై ఆధారపడే పరిస్థితులు ఏర్పడ్డాయని, ఫలితంగా మిర్చి



ధరలు భారీగా పెరిగే పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి తెలిపారు. ఇటు వంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మిర్చికి కనీస మద్దతు ధర ప్రకటించినట్లైతే రైతులు పెద్ద ఎత్తున నష్టపోయే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం ఇప్పటి వరకూ మిర్చి పంటకు కనీస మద్దతు ధర ప్రకటించలేదని మంత్రి తెలిపారు. లాభదాయకత ను ద ృష్టిలో పెట్టుకుని రైతులు కొంతమంది పత్తి, మొక్కజొన్న, కందులు తదితర ప్రత్యామ్నాయ పంటలు వైపు మారటం వల్ల ఈ ఏడాది దాదాపు 2 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు తగ్గిందన్నారు. రాష్ట్రంలోని మిర్చి రైతులకు సాధ్యమైనంత మేర సహకరించాలని, ప్రస్తుతం ఉన్న కేంద్రం మద్దతు ధరను కూడా పెద్ద ఎత్తున పెంచాలని కోరేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేడు డిల్లీ వెళుతున్నారన్నారు. ఈ విషయంలో కేంద్రానికి ఇప్పటి వరకూ నాలుగు లేఖలు రాష్ట్ర ముఖ్యమంత్రి వ్రాయడం జరిగిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర మంత్రుల బ ృందంతో చర్చించనున్నారని, చర్చల ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయనే ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. అయితే ఈ విషయాలను అన్నింటినీ వక్రీకరిస్తూ ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడు రాజకీయం చేస్తూ తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రయత్నించడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. మిర్చి రేటు రూ.13 వేలకు పడిపోయిందని ఆరోపిస్తున్నారని, అయితే గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే అత్యధికంగా రూ.13,600/- లు మాత్రమే ఉందని ఆయన తెలిపారు. కేవలం గత రెండేళ్లు మాత్రమే అంతర్జాతీయంగా కొన్ని కారణాలు వల్ల మిర్చి రైతుకు రూ.20వేల ధర పలికిందన్నారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 70 శాతం జనాభాకి ప్రధాన జీవనోపాధిగా ఉన్న వ్యవసాయ అనుబంధ రంగాలను గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యం చేసిన వ్యక్తి ఇప్పుడు ఈ విధంగా మాట్లాడటం ఎంతో ఆశ్చర్యంగా ఉందన్నారు. భూసార పరీక్షలను పూర్తిగా నిలిపివేయడమే కాకుండా, వ్యవసాయ యాంత్రీకరణ క్రింద ఒక్క పైసాకూడా కేటాయించలేదన్నారు. బిందు సేద్యాన్ని ప్రోత్సహించే విధంగా డ్రిప్ / స్ప్రింక్లర్లను ఏఒక్కరికీ పంపిణీచేయలేదన్నారు. దాదాపు రూ.1600 కోట్లు మేర ధాన్యం కొనుగోలు బకాయిలను పెట్టిపోతే, తాము అధికారంలోకి వచ్చిన వెంటే రైతులకు ఆ సొమ్మును చెల్లించడం జరిగిందన్నారు. 2020 జనవరి మాసంలో బహిరంగ మార్కెట్ లో మిర్చి ధర దాదాపు రూ.12,000/- ల వరకూ ఉంటే అదే సమయంలో గత ప్రభుత్వం మిర్చికి రూ.7,000/- కనీస మద్దతు ధరను ప్రకటించి రైతులకు పూర్తి స్థాయిలో నష్టాన్ని కలిగించిన ఘనత గత ప్రభుత్వానిదన్నారు. ఆ సమయంలో కూడా మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ క్రింద ఒక్క పైసాకూడా అప్పటి ముఖ్యమంత్రి ప్రకటించలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 2017 లో దాదాపు రూ.138 కోట్ల మేర మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ కేటాయించి రైతులను పెద్ద ఎత్తున ఆదుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా వచ్చే బడ్జెట్ లో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ ను పెద్ద ఎత్తున ప్రతిపాదించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీరావు, మార్కెటింగ్ శాఖ సంచాలకులు మరియు రైతు బజార్ల సి.ఇ.ఓ. విజయ సునీత ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# జగన్ వ్యాఖ్యలు అభ్యంతరకరం, ఆక్షేపనీయం

### - కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి



**వేంపల్లె పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 19:** పోలీసులు, అధికారులపై వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరం, ఆక్షేపనీయమని కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీకి చెందిన వల్లభనేని వంశీని పరామర్శించేందుకు తప్పు కాదని, అయితే అక్రమ కేసు, వంశీ సచ్ఛీలుడని వెనకేసుకు రావడం సమంజసం కాదన్నారు. కేసు అక్రమమా, సక్రమమా అనేది కోర్టులో తేలుతుందని తులసిరెడ్డి అన్నారు. వంశీపై అనేక కేసులు ఉన్నాయని, గతంలో టిడిపి నాయకుల మీద నోరు పారేసుకున్న విషయం అందరికీ తెలిసిందేనని, వైఎస్ జగన్ పోలీసులు, అధికారులపై నోరు పారేసుకోవడం సమంజసం కాదన్నారు. నడిరోడ్డుపై బట్టలూడదీసి నిలబెడతాం అని వ్యాఖ్యానించడం ఆక్షేపనీయమన్నారు. నోటి దూల, నోటి దురుసు తప్ప మరేమీ కాదని, మొరిగే కుక్కలు కరవవు, కరిచే కుక్కలు మొరగవు అన్న సామెత గుర్తుకొస్తోందన్నారు. మళ్లీ నేనే వస్తా..మీ అంతు చూస్తా అని జగన్ చేసిన వ్యాఖ్యలను తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో జగన్ గెలవడమే కష్టమని, పులివెందుల నియోజకవర్గంలో ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో వైకాపా పోటీ పెట్టలేక పోయిన విషయాన్ని తులసిరెడ్డి గుర్తు చేశారు. ఇప్పటికైనా నోటి దూల తగ్గించాలని తులసిరెడ్డి సూచించారు.

# నంద్యాల మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొల్ల రాజా ని పరామర్శించిన ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 19 . పల్లె వెలుగు:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తన రాజకీయ జీవితంలో మొదటిసారిగా నంద్యాల కౌన్సిలర్ గా ఎన్నికైన సమయంలో గొల్ల రాజా కూడ సహచర కౌన్సిలర్ గా నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గా నంద్యాల అభివ ృద్ధికి క ృషి చేయడం జరిగింది.ఎన్ఎండి ఫరూక్ కి ఆత్మీయ స్నేహితులు గొల్ల రాజా ని వారి స్వగ ృహంలో కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఎన్ఎండి ఫిరోజ్ . ఈ సందర్భంగా గొల్ల రాజా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తో తనకున్న సన్నిహిత్యాన్ని గుర్తుచేసుకొని సంతోషం వ్యక్తం చేశారు.

# భూముల రిసర్వే పకడ్బందీగా నిర్వహించాలి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 19, పల్లె వెలుగు** జిల్లాలో భూముల రిసర్వే వేగవంతంగా, పకడ్బందీగా నిర్వహించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం విజయవాడ నుండి భూముల రిసర్వే పై సీసీఎల్ఏ జి. జయలక్ష్మి వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ జి.జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాల్లో భూముల రిసర్వే పై ప్రత్యేక శ్రద్ధ వహించి పకడ్బందీగా నిర్వహించాలని, నివేదికలు పంపాలని, నివేదికల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ విషయంపై క్షేత్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. భూముల రిసర్వే ప్రక్రియ రెవెన్యూ శాఖ లో అతి ముఖ్యమైన అంశమని అన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించారాదని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ప్రజలకు అందాల్సిన పౌర సేవలు సంత ృప్తి స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రెవెన్యూ శాఖ లో ఎక్కడా కూడా పెండింగ్ అంశాలు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో భూముల రిసర్వే వేగవంతంగా, పకడ్బందీగా నిర్వహించి నివేదికలు సమర్పించాలని అన్నారు. భూముల రిసర్వే లో రెవెన్యూ, సర్వే ల్యాండ్ శాఖల అధికారులు నేరుగా రైతుల వద్దకే వెళ్లి వివరాలు సేకరించి, రికార్డులను పరిశీలించి నివేదికలు తయారు చేయాలని అన్నారు. అధికారులు ఖచ్చితంగా క్షేత్ర స్థాయికి వెళ్లి భూముల రిసర్వే పై పరిశీల చేయాలన్నారు. భూ రికార్డులను సంత ృప్తికరంగా ఏలాంటి లోటుపాట్లను లేకుండా అప్డేట్ చేయాలని అన్నారు.




ఇందుకు ఆయా తహసీల్దార్, వి ఆర్ ఓ లు భాధ్యత వహించాలని అన్నారు. విలేజ్ బౌండరీ, గ్రౌండు బౌండరీ తప్పనిసరిగా చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను క్షుణ?ంగా పరిశీలించి ఖచ్చిత సమాధానము ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా సర్వే అధికారి జాషువా, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి,



**ఆత్మకూరు ఫిబ్రవరి 19 పల్లె వెలుగు** మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి సిపిఐ తాలూకా కార్యదర్శి టి ప్రతాప్ తెలిపారు, మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆందోళనలో భాగంగా ఎమ్మెల్యే బుడ్డాకు వినతిపత్రం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను పోరామన్నారు, గత ప్రభుత్వం కల్లి బొల్లి మాటలు చెప్పి మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గాలికొ వదిలేసింది అన్నారు, కార్మికులకు మొండి చేయి చూపిందన్నారు, కూటమి ప్రభుత్వంలో కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరమన్నారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు లల్లు మున్సిపల్ కార్మిక నాయకులు విస్సన్న నాగరాజు బంగారం రాజు నరసింహుడు తదితరులు పాల్గొన్నారు,

# లేబర్ బడ్జెట్ లక్ష్యాన్ని అధిగమించండి



### -ఎంఎస్ఎంఈ యూనిట్ల సర్వేను పూర్తి చేయండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 19 .పల్లె వెలుగు** :జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద పెండింగ్ లో ఉన్న 12 లక్షల వేతనదారుల లేబర్ బడ్జెట్ లక్ష్యాన్ని అధిగమించేందుకు ఏపీడీలు, ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కానారేన్స్ హాల్ నుండి వీడియో కానారేన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా ఇంచార్జి పిడి వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ కింద వేతనదారులకు పనులు కల్పించి నిర్దేశించిన లక్ష్యంలో పెండింగ్ ఉన్న 12 లక్షల పని దినాలను మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలని ఎంపిడిఓ, ఏపిడి, ఏపీఓలను ఆదేశించారు. వందరోజుల పని దినాలకు చేరువలో ఉన్న కుటుంబాలను గుర్తించి పనులు కల్పించి వందరోజుల పని దినాలను పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏపీడీలు క్షేత్రస్థాయిలో తిరిగి సంబంధిత ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. వెలుగోడు, ఆత్మకూరు, ఉయ్యాలవాడ, దొర్నిపాడు, చాగలమర్రి, కొలిమిగుండ్ల మండలాల్లో మస్టర్ రిజిస్టర్ లో రిపోర్టెడ్ వర్సెస్ జనరేటెడ్ అయిన వ్యత్యాసాలను విశ్లేషించి నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ప్రారంభించని 127 పశువుల షెడ్లను ప్రారంభించేందుకు సంబంధిత వెటర్నరీ డాక్టర్లను సమన్వయం చేసుకొని లబ్ధిదారులను మోటివేట్ చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామానికి 10 ఫార్మ్ పాండ్స్ చొప్పున 489 గ్రామ పంచాయతీలకు ఫార్మ్ పాండ్స్ ఎస్టిమేట్ ప్రతిపాదనలు ఈనెల 25వ తేదీలోగా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా పెండింగ్ లో ఉన్న 29వేల ఎంఎస్ఎంఈ యూనిట్ల సర్వేను వెంటనే పూర్తి చేయించాలని కలెక్టర్ సంబంధిత మున్సిపల్ కమిషనర్లను, ఎంపీడీవోలను ఆదేశించారు.

# చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే చట్టపరమైన చర్యలు

### పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్



**మహానంది ఫిబ్రవరి 19 పల్లె వెలుగు-** దుకాణం దారులు చెత్తను ఎక్కడ పడితే అలా వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి ముహమ్మద్ ఇరానే పేర్కొన్నారు.బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని నంద్యాల- గిద్దలూరు జాతీయ రహదారి, మహదేవపురం వెళ్లే రహదారి వద్ద ఉన్న దుకాణం దారులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్క దుకాణం దారుడు తడి చెత్త, పొడి చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకొని అందులోనే వేయాలన్నారు. ఆ డబ్బాలలోని చెత్తను పంచాయతీ వారు కేటాయించిన వాహనం వచ్చినప్పుడు అందులోనే వేయాలన్నారు. రోడ్డుపై చెత్తను ఇష్టానుసారంగా వేయరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఆర్ అండ్ బి డ్రైనేజీ నందు, మురుగునీరు వదలరాదన్నారు.ఒకవేళ దుకాణం దారులు చెత్తను ఇష్టానుసారంగా రోడ్లపై వేసినట్లయితే, గ్రామపంచాయతీ వారిచే చెత్తను శుభ్రపరిచి,ఆ అయ్యే ఖర్చును ఆ దుకాణం దారుడే భరించాలన్నారు.ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే, పంచాయతీరాజ్ సెక్షన్93,94, సబ్ సెక్షన్ (డి) 96,98 268 చట్ట ప్రకారం, 10 వేల నుంచి లక్ష రూపాయల వరకు జరిమానాలు విధించడమే కాకుండా, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వెలోరే అసిస్టెంట్ లింగమయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది రమణ, ఇతరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కు ఘన సన్మానం



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 19 ..పల్లె వెలుగు**):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మసీదుల్లో విధులు నిర్వహిస్తున్న ఇమాములు, మౌజన్ల గౌరవ వేతనాల కోసం రూ.45 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది. ఈ ప్రతిష్టాత్మక నిర?యం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 10,000 మందికి లబ్ది చేకూరుతుంది,5,000 మంది ఇమాములు, 5,000 మంది మౌజన్లు గత ఆరు నెలల గౌరవ వేతనాన్ని అందుకోనున్నారు.ఈ నిధుల మంజూరులో కీలకపాత్ర పోషించిన రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి నశ్యం మహ్మద్ ఫరూక్ ని నంద్యాల జిల్లా ఇమాముల సంఘం, ఇస్లామిక్ విద్యావేత్తలు, మత పెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఇమాముల సంఘం అధ్యక్షులు హాఫిజ్ అంజద్ భాషా సిద్ధికి మాట్లాడుతూ "చంద్రన్న ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని ప్రశంసించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని, ముస్లిం మతగురువుల గౌరవ వేతనాల కోసం రూ.45 కోట్లు విడుదల చేయడం మైనారిటీల సంక్షేమానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనారిటీల సంక్షేమాన్ని ప్రాముఖ్యతనిస్తూ మీరిచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్న అని అన్నారు.అదే విధంగా ముస్లింలు సహా అన్ని వర్గాల అభివ ృద్ధికి మీ పాలన అంకితభావంతో కొనసాగాలని, మైనారిటీలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయ్యలని ఆశిస్తున్నామని రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి ఘనంగా సన్మానించి ముస్లింల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, మంత్రి నశ్యం మహ్మద్ ఫరూక్ కి క ృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల %ండ% కర్నూలు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్ , తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , నంద్యాల జిల్లా ఇమాముల సంఘం కార్యవర్గ నాయకులు, ఇస్లామిక్ విద్యావేత్తలు ఇమాముల సంఘం నాయకులు పాల్గొన్నారు.



# మద్యం దుకాణాల ఆధిపత్య పోరు




**పల్లె వెలుగు- ఫిబ్రవరి 19** డోన్ పట్టణ కోట్లవారి పల్లె లో మద్యం దుకాణాల ఆధిపత్య పోరు నడుస్తుంది. రెండు వర్గాల మధ్య మద్యం షాపుల వ్యవహారం చిచ్చు రేపు తుంది. రెండు నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ టెండర్లను ఆహ్వానించింది. వీటిలో మండలంలో ఒక వర్గం నాయకత్వంలో నాలుగు షాపులు, రెండో వర్గం నాయకత్వంలో రెండు షాపులు వచ్చాయి. అయితే కుల ప్రాతిపదికన రెండవ విడతలో విడుదల చేసిన మద్యం షాపు ఇరువర్గాలకు ఒక్కొక్కటి చొప్పున రావడంతో అసలు కథ మొదలైంది. అయితే కోట్ల వారి పల్లెలో పట్టణ సమీపంలో ఉన్న మద్యం దుకాణం పక్క మరో షాపు ప్రారంభించారు. దీంతో పట్టణంలో మద్యం కాపారం కాస్త ఆధిపత్య పోరుగా మారింది. అదిగాక యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకుంటూందో చూడాలి. మద్యం దుకాణాల నిర్వహణలో కుల రాజకీయాలు సామాజిక విభజనలకు తావు లేకుండా ఎలా నియంత్రణలోకి తీసుకోవాలని ఒక వర్గం నాయకత్వంలో పెట్టుకున్న షాపు వద్ద మరో వర్గం వారు షాపు పెట్టడంతో మద్యం వార్ మొదలైంది. పట్టణంలో జరుగుతున్న ఈ పరిణామాల ద ృష్ట్యా భవిష్యత్తులో వీటి పరిణామాలు ఎలా ఉంటాయి. అనే అంశంపై పట్టణంలో చర్చ జరుగుతుంది.

# చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా అన్నదానం




నందవరం, పల్లె వెలుగు ఫిబ్రవరి 19 నందవరం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ శ్రీ శ్రీ వీర మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయం నందు బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా ఉదయం నుండి శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి అనంతరం చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శివాజీ మహారాజ్ హిందూ సనాతన ధర్మ సిద్ధాంత పరిరక్షణ కోసం చేసిన సేవలను స్మరించుకొని ఆయన్ని కొనియాడారు. అనంతరం గ్రామ లోని శివ మాలధారణ చేసిన శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి భక్తులు, గ్రామ ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు భూపాల్ గౌడ్ గురు స్వామి, అయ్యప్ప స్వామి భక్త బృందం సభ్యులు మాట్లాడుతూ ఈరోజు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని



పురస్కరించుకొని గ్రామంలోని శివమాల ధారణ భక్తులకు, గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ హిందూ సామ్రాజ్య విస్తరణ కోసం తన జీవితాంతం శ్రమించాడని మొగలాయిలు, నిజామునకు వ్యతిరేకంగా పోరాడి హిందూ సనాతన ధర్మ ఖ్యాతిని దశ దిశలా వ్యాప్తింపజేశాడని ఆయనని కొనియాడుతూ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నందవరం అయ్యప్ప స్వామి భక్తి బృందం పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకులు





దేవనకొండ ఫిబ్రవరి 19 పల్లె వెలుగు మండల పరిధిలోని కుంకునూరు క్రాస్ దగ్గరలో కుంకునూరు గ్రామానికి చెందిన ఎరకల వీరేష్, బోయ భాస్కర్ కు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వివరాలుకు వెళితే బుధవారం ముత్తుకూరు ఊరు దేవరకు వెళ్లి సాయంత్రం 6 గంటల సమయంలో వారి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వీరిద్దరూ తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో గుర్తుతెలియని కారు వారిని ఢీ కొట్టి పరారయ్యారు. బాధితులు తీవ్రంగా గాయపడదంతో విషయం తెలుసుకున్న బంధువులు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ప్రథమ చికిత్స నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసి బాధితులకు సీరియస్ ఉన్నందున మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ కు రెఫర్ చేశారు. బాధితుల బంధువులు మాట్లాడుతూ వీరు చాలా పేద వాళ్ళని వీళ్లు కూలి పని చేసుకుంటూ జీవనం గడిపే వారిని ఈ ప్రమాదానికి గురిచేసిన వారిని పోలీసులు వెంటనే వారిని పట్టుకుని చట్ట ప్రకారంగా శిక్షించి బాధితులకు న్యాయం చేయవాలని కోరారు.

# అట్టహాసంగా స్వస్థ గ్రూప్స్ సాయిరాం హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే







**ప్రైవేట్, ప్రభుత్వ వైద్యులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి,,,,,**

**ఇలాంటి వైద్యశాలలు ఎన్ని వచ్చిన అన్ని సదుపాయాలు కల్పిస్తాం,,,,,**

**డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు కృషి పట్ల సంతోషం,,,,**

**గుండెపోటు నివారణకు ఇంజక్షన్లు అందుబాటులోకి తెస్తాం,,,**

**గత వైసిపి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్ పెట్టింది..**

**కూటమి ప్రభుత్వం బకాయిలు విడుదల చేసింది,,,**

**త్వరలోనే ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి ప్రారంభిస్తాం,,,,**

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ,,,,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 19 ఎమ్మిగనూరు పట్టణంలో వీవర్స్ కాలనీ అధునాతనమైన సదుపాయాలతో ఏర్పాటు చేసిన స్వస్థ గ్రూప్స్ సాయిరాం నర్సింగ్ హెూమ్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. ప్రత్యేక పూజలు చేసి, ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హాస్పటల్లో ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రైవేట్ వైద్యులు ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించాలన్నారు. సేవాభావంతో ముందుకెళ్లాలన్నారు. ఇలాంటి వైద్యశాలలు ఎన్ని వచ్చినా తాము ఎల్లప్పుడూ సహకరించి అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రజలకు మంచి వైద్యం అందించి హాస్పిటల్కు మంచి పేరు తీసుకురావాలన్నారు. గుండెపోటు నివారణకు ఇంజక్షన్లు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. దీని ద్వారా గుండెపోటు నివారణకు తక్షణమే ఇంజక్షన్ ఇచ్చి ప్రాణాలు కాపాడుతామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్లో పెట్టింది ప్రజలంతా తెలుసుకొని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ బిల్లులు అన్నిటిని విడుదల చేయడం జరిగిందన్నారు. స్వస్థ గ్రూప్ స్టార్ కేర్ యాజమాన్యం ఎమ్మిగనూరులో అదునాతమైన పరికరాలతో హాస్పటల్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ముఖ్యంగా ఈ ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్ ను కూడా ఏర్పాటు చేస్తామనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తల్లం శబరి గిరీష్, సామాజిక, పారిశ్రామిక వేత్త శేఖర్ అన్న , డిఎస్పి ఉపేంద్ర బాబు, సిఐలు శ్రీనివాసులు, మధుసూదన్, గోనెగండ్ల సిఐ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, గ్రూప్ సభ్యులు జహీర్, నరసింహ గౌడ్, కే. ఎస్ శివన్న, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, వివిధ హాస్పిటల్స్ వైద్యులు పాల్గొన్నారు.






## మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలి.

### ఎమ్మెల్యే గిత్త జయసూర్య.





నందికొట్కూరు ఫిబ్రవరి 19 పల్లె వెలుగు శిక్షణ నైపుణ్యం ద్వారా మహిళలు స్వశక్తితో ఎదిగి ఆర్థిక శక్తిగా నిలవాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. బుధవారం నందికొట్కూరు పట్టణం లో వెలుగు పొదుపు భవనములో డిఆర్డిఏ సెర్ప్ ఆధ్వర్యంలో పొదుపు మహిళల కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థాపకత అవగాహనా శిక్షణా కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల పక్షపాతి అన్నారు. పొదుపు సంఘాలను ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ కే దక్కిందన్నారు. డ్వాక్రా మహిళలకు భూ పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు.గతంలో టీడీపీ హయాంలో నందికొట్కూరు మండలంలో 126 మందికి భూ పంపిణి చేయడం జరిగిందన్నారు. వైసీపీ హయాంలో ఆ భూములు అక్రమణకు గురైనాయని వాటిని విచారణ జరిపి లబ్ధిదారులకు అందజేస్తామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఆర్డి ఏ పీడీ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శర్మ, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, సర్వోత్తమ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, ఎసియం అంబమ్మ,ఏపీయం శ్రీనివాసులు,సుబ్బయ్య, చంద్రకళ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మార్తమ్మ, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## మత సామరస్యం చాటుకున్న సోదరుడు





ఆత్మకూరు ఫిబ్రవరి 19 పల్లె వెలుగు , పట్టణానికి చెందిన ముస్లిం సోదరుడు నబి రసూల్.మతసామరస్యాన్ని చాటుకున్నారు.ఆత్మకూరు లో శివ మాల ధరించిన 150 మంది శివ స్వాములకు శివాలయంలో బిక్ష ఎక్కడ చేసి స్వయంగా శివ స్వాములకు వడ్డించి మత మతసామరస్యం చాటుకున్నాడు నబి రసూల్ అనే ముస్లిం సోదరుడు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎవరి భక్తి వాళ్లకు గొప్పగా ఉంటుందని.. దేవుడు అందరికి వివిధ రూపాల్లో దర్శనం ఇస్తారని చెప్పుకొచ్చాడు. హిందూ ముస్లింలు అనే భేదం మనం ధరించే వేషానికే తప్ప.. మనసుకు మాత్రం అందరం ఒక్కటే అందరి దేవుడు ఒక్కడే నని, శివ దీక్ష చేస్తున్న స్వాములకు సేవ చేయడం సంతృప్తిని కలిగించిందని రసూల్ తెలిపాడు.కులమతాలకుఅతీతంగాస్వాములకు భోజనం ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటిన సోదరులను స్వాములు ఆశీర్వదించారు.

# పేదల ఆరోగ్యాలకు భరోసా సీఎంఆర్ఎఫ్.... ఎమ్మెల్యే బుడ్డా,

## రూ, 15, లక్షల సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుడ్డా,

ఆత్మకూరు ఫిబ్రవరి 19 పల్లె వెలుగు పేద ప్రజల ఆరోగ్యాలకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసా కల్పిస్తుందని ఇది పేదలకు వరం లాంటిదని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు, బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన,రూ, 15, లక్షలను18, మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే బుడ్డా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధికి శ్రీకారం చుట్టిందని అన్నారు, నిరుపేదలైన ప్రజలు ఆస్పత్రిలో చూపించుకునేందుకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడకుండా ఉండాలని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదల ఆరోగ్యాలకు భరోసానివ్వడం జరుగుతుందన్నారు, నియోజకవర్గ ప్రజల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందేలా కృషి చేశానని అన్నారు, అన్ని వేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ శక్తివంచన లేకుండా ప్రజలకు సేవలు అందిస్తానని నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి సైనికుడిలా పోరాడుతానని అన్నారు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమను ఆదుకున్న ఎమ్మెల్యే బుడ్డకు లబ్ధిదారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,



### యూరియాను అధిక రెట్లకు అమ్మితే చర్యలు

### వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి



మహానంది ఫిబ్రవరి 19పల్లె వెలుగు :- ఎరువుల డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి యూరియాను అధిక రెట్లకు అమ్మితే చర్యలు కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వరరెడ్డి హెచ్చరించారు.బుధవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో బైసాని ట్రేడర్స్ ఎరువులు,పురుగు మందుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంలోని ఎరువుల డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి యూరియాను ఎం.ఆర్. పి కంటే అధిక ధరకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని,అవసరమైతే వారి లైసెన్సులు సస్పెండ్ చేయడం లేదా రద్దు చేయడం జరుగుతుందన్నారు.ఎరువుల డీలర్లు కచ్చితంగా రైతుకు ఫారం ఎం లోనే బిల్లులు ఇవ్వాలని , స్టాక్ రిజిస్టర్ లో ఏ రోజుకారోజు వివరాలు సక్రమంగా పొందుపరచాలని తెలియజేశారు.ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులను అమ్మాలని,ప్రతిరోజు స్టాక్ బోర్డ్ అప్డేట్ చేయాలన్నారు.స్టాక్ బుక్ నిలువలు, గోడౌన్ లో ఉండే భౌతిక నిలువలు ఒకే విధంగా ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు.మండలంలోని రైతులు యూరియా కొరకు ఎటువంటి ఆందోళన చెందవద్దని, రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియాను ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు.

# శ్రీ కాళహస్తి దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ





శ్రీశైలం ఫిబ్రవరి 19 పల్లె వెలుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీకాళహస్తి దేవస్థానం వారు (19.02.2025) రాత్రి స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. శ్రీకాళహస్తి దేవస్థానం తరుపున ఆ దేవస్థానం ఉపకార్యనిర్వహణాధికారి శ్రీ ఎన్. ఆర్. కృషా?రెడ్డి ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో శ్రీకాళహస్తీశ్వరస్వామివార్ల దేవస్థానం ప్రధానార్చకులు సంబంధం గురుకుల్. అర్చకులు, వేదపండితులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసులు, అధికారులు, అర్చకులు, వేదపండితులు, శ్రీ కాళహస్తి దేవస్థానం అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకాళహస్తి దేవస్థానం అధికారులు మరియు వైదిక సిబ్బంది మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఉపకార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి దేవస్థానం తరుపున పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు



**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**పొలతల శ్రీ మల్లేశ్వర స్వామి క్షేత్ర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

వైయస్సార్ జిల్లా చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 19 పల్లె వెలుగు :మహాశివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.

బుధవారం పెండ్లిమర్రి మండలం పొలతల గ్రామంలో అన్నదానదేవస్థాన పరిపాలన భవనంలో శ్రీ మల్లేశ్వర స్వామి క్షేత్ర శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఈనెల 25, 26, 27 తేదీలలో మూడు రోజులు పాటు పొలతల మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులకు ఎటువంటి అసౌకర్య కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మూడు రోజులు తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలన్నారు. జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నిరంతరం వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, 108 104 వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని మెరుగైన పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని పంచాయితీ అధికారులకు చెప్పారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. భక్తులకు రవాణా ఇబ్బందులు లేకుండా బస్సులు నడపాలన్నారు. మరుగుదొడ్లు, స్నానపు గదులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నార పొలతల వెళ్లే మార్గంలో రోడ్ల మరమ్మత్తులు త్వరితన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. వన సంరక్షణ పై బ్యానర్స్, శానిటైజేషన్ పై స్లోగన్ లను దేవాలయ ఆవరణ ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. భక్తుల రద్దీనీ దృష్టిలో ఉంచుకొని దేవస్థాన పరిసర ప్రాంతాలలో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రెండు ఫైరింజర్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. క్యూ లైన్లు, ఉచిత ప్రసాదాల వద్ద ఎన్సీసీ,సేవకులు ఏర్పాటుచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. శ్రీ బండన్న స్వామి వద్ద రథోత్సవం సమయంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే దేవస్థాన పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు కలిసి శ్రీ మల్లేశ్వర



స్వామి దేవాలయ ప్రాంగణాలను పరిశీలించారు.కళ్యాణ ఏర్పాట్లు,భక్తులు ఆలయంలోకి ప్రవేశించే మార్గాలను వారు పరిశీలించి పటిష్టంగా బ్యారికెట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టు వీలర్ ఫోర్ వీలర్ పార్కింగ్ లను ఆయన పరిశీలించారు ముందుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు శ్రీ మల్లేశ్వర స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం వారు అక్కదేవతల,బండెన్న ఆలయాలను దర్శించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఈఓ కృషా? నాయక్, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, జెడ్పి సీఈఓ ఓబులమ్మ, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి రాజ్యలక్ష్మి, డిఎం %ఏ% హెచ్ ఓ నాగరాజు, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, పోలీసు అధికారులు, వైశాఖ అధికారులు, ట్రాన్స్ పోర్ట్ అధికారులు,వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆలయ పెద్దలు,సిరిగి రెడ్డి రాజా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకుంటున్న కల్వల యువత.









**ఆపద కుటుంబాలకు ఆర్థిక సహాయంతో అండగా నిలుస్తున్న యువత.**

కేసముద్రం, ఫిబ్రవరి 19 పల్లె వెలుగు బంధాలు, బంధుత్వాలు మర్చిపోతున్న తరుణంలో కల్వల గ్రామ యువత ఆపద అనే పదానికి నిర్వచనంలా మారింది. గ్రామానికి చెందిన యువత గ్రామంలోని ఏ కుటుంబానికైన ఆపద వచ్చిందంటే చాలు తక్షణమే స్పందించి గ్రామ ప్రజలు, బంధువులు, స్నేహితుల ద్వారా డబ్బులు పోగుచేసి ఆపద వచ్చిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారు. ఇటీవల కాలంలో గ్రామానికి చెందిన మూరగుండ్ల అనంత రాములు, బొడ్డు సంపత్, ఆఖ్య, కందిపాటి ఎల్లమ్మ, చుక్క వెంకన్న, ముప్ప ఉమేష్, కందిపాటి సునీత, గ్రామేతరుడు గార వినోద్ ల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని వివిధ సందరాల్లో అందించారు. ఒక్క గ్రామ ప్రజలకే కాకుండా నిజంగా సమస్య ఉంది అంటే మన ఊరు మనవారు అని కాకుండా ఎక్కడి వారికైనా సరే సహాయం చేసే మనుషులు, మనస్తత్వాలు కలిగిన కల్వల గ్రామ ప్రజలు గ్రామంలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో ఉన్న కుటుంబాలకు సహాయం చేసి తమ దయార్థ హృదయాన్ని చాటుకుంటున్నారు. కల్వల గ్రామ యువత చేస్తున్న కార్యక్రమాలకు సమాజం నుండి అనేక ప్రశంసలు అందుకుంటున్నారు.

## మాదిగలకు ప్రభుత్వం కేటాయించిన అసైన్మెంట్ భూములకు రక్షణ కల్పించండి,,,,,

క్రిష్ణగిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 19 ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా పత్తికొండ తాలూకా క్రిష?గిరి మండలంలోని పలు గ్రామాలలో భూమిలేని ఉపాధి లేని నిరుపేదలకు దళితులకు ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ ద్వారా డి పట్టాలు మంజూరు చేసి భూములు కేటాయించడం జరిగింది ఈ భూములను కుల బలం ధన బలం ఆర్థిక బలం రాజకీయ బలం ఉన్నవారు దళితులకు ప్రభుత్వాలు కేటాయించిన దాదాపు 13 వేల ఎకరాల భూములకు రెవెన్యూ అధికారులు రికార్డులు ట్యాంపరింగ్ చేసి భూ కబ్జా అక్రమాలకు వెబ్ ల్యాండ్ నందు అడంగల్ వన్ బి ఎక్కించి అక్రమాలకు పాల్పడ్డారు ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాల్సిన రెవెన్యూ అధికారులు భూకబ్జాదారులతో



కుమ్మక్కై ఉద్దేశపూర్వకంగా దళితుల భూములకు వెబ్ ల్యాండ్ నందు అక్రమంగా అక్రమార్కులకు అడంగల్ వన్ బి ఎక్కించి బాధిత డిపట్టా దారులైన దళితులకు మోసం చేసి నేరపూరితమైన కుట్రకు పాల్పడ్డారు రికార్డులు ట్యాంపరింగ్ చేసిన అధికారులపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకొని దళితులకు కేటాయించిన ప్రభుత్వ అసైన్మెంట్ భూములకు రక్షణ కల్పించి బాధితుల పేర్లను ఆన్లైన్లో అడంగల్ వన్ బి నమోదు చేసి అక్రమంగా నమోదు చేసుకున్న అక్రమార్కుల పేర్లను అడంగల్ వన్ బి నందు రద్దు చేయాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించడమైన ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ కార్యనిర్వాకుడు ప్రకాష్ మాదిగ ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు పుల్లయ్య మాదిగ శివరాముడు మాదిగ తదితరులు పాల్గొన్నారు

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైలం 60వ కాటేజీలో తాత్కాలిక ఎక్సైజ్ స్టేషన్ .



ఆత్మకూరు ఫిబ్రవరి, 19, పల్లె వెలుగు దక్షిణ భారతదేశంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శైవక్షేత్రాలలో అతి ప్రాముఖ్యత కలిగిన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల పుణ్యక్షేత్రానికి దక్షిణ భారతదేశ నలుమూలల నుండి లక్షలాదిగా భక్తులు తరలివచ్చు సందర్భంగా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం భద్రతా చర్యలు కట్టుదిట్టం చేపట్టిన తరుణంలో అందులో భాగంగా నంద్యాల జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు ముందస్తు భద్రతచర్యల్లో భాగంగాశ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎక్సైజ్ శాఖ సూపర్ండెంట్ యస్.రవికుమార్ అసిస్టెంట్ సూపరిండెంట్ రాముడు ఆదేశాలతో ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీశైలం కాటేజీ నంబర్-60 నందు ఎక్సైజ్ తాత్కాలిక స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని బుధవారం ఆత్మకూరుఎక్సైజ్ స్టేషన్ నందు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ రాముడు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నంద్యాల జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ రవికుమార్ ఆదేశాల మేరకు దాదాపు 70 మంది సిబ్బంది విధులు నిర్వహించనున్నారని ఎక్సైజ్ శాఖ అధికారులు 6మంది సిఐలు 8మంది ఎస్ఐలు 11మంది, హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ 24 మంది,, మరియు ఇతర సిబ్బంది 20 మంది తో కలసి నాటు సారా గంజాయి లాంటి మత్తు పదార్థాల అమ్మకాలు చేసే వ్యక్తుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని శ్రీశైలం దేవస్థానం కాటేజీ నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి తాత్కాలిక ఎక్సైజ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు బ్రహ్మోత్సవాల సందర్భంగా సున్నిపెంట గ్రామంలోని ప్రభుత్వ మద్యం దుకాణాలను బ్రహ్మోత్సవాల సందర్భంగా మద్యం దుకాణాలను మూసి వేయడం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎక్కడైనా నాటు సారా తరలించిన విక్రయించిన వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 9390943271 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు సమాచారం తెలిసిన సామాజిక భద్రత దృష్ట్యా ప్రతి పౌరుడు గమనించి సమాచారం అందించాలని తెలియజేశారు.

## జాతీయస్థాయిలో మెడల్ సాధించిన విద్యార్థిని..



రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 19 పల్లె వెలుగు : నంద్యాల జిల్లా రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు, ఈనెల 13 14 15 తారీకులలో మహారాష్ట్రలోని నాసిక్ లో జరిగిన జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలలో పాల్గొనిన్నారు. అందులో స్పందన బ్రాంజ్ మెడల్ సాధించడం జరిగిందని పిడి శ్రీనివాసులు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ సంగెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మెడల్ సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని ముమ్ముందు ఇంకా ఎన్నో పథకాలు సాధించాలని, విద్యార్థినిని మరియు వారికి తగిన శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, ఉపాధ్యాయ బృందం నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్ పికెట్ ఆకస్మిక తనిఖీ ఏఎస్పి జావళి

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**



మహానంది,ఫిబ్రవరి 19 పల్లె వెలుగు ఫ్యాక్షన్కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల ఏఎస్పి మంద జావళి హెచ్చరించారు.మహానంది పోలీసుస్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామమైన సీతారామపురంలో ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజల తో మాట్లాడారు ఫ్యాక్షన్ వల్ల కుటుంబాలు నాశనమౌతాయని,గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ఆమె తెలిపారు.అనంతరం అక్కడ విధులలో ఉన్న పోలీస్ సిబ్బందితో మాట్లాడి గ్రామ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.నిరంతరం విధులలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలోకి వచ్చిన వారిపై నిఘా ఉంచాలన్నారు.గ్రామంలో అల్లర్లు గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు అధికారులకు సమాచారం అందించాలని తెలియజేశారు.శాంతిభద్రతలకు ఎవరు భంగం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరికి ఎలాంటి సమస్య లు వచ్చినా వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు.తాను ఎప్పుడు ప్రజలకు అందు బాటులో ఉంటూ స్పందిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దేవత వస్త్రాలు బహుకరణ



మహానంది, ఫిబ్రవరి 19 పల్లె వెలుగు:- మహానందిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అవసరమైన దేవత వస్త్రాలను దాతలు విరాళంగా అందజేశారు. మహానంది, వినాయక నంది,గరుడ నుండి దేవాలయాలలోని అన్ని మూలమూర్తులకు ఉత్సవమూర్తులకు బ్రహ్మనందయ్యేశ్వర స్వామి వారికి ఉత్సవాల్లో వాడే వేదిక వస్త్రాలు కలశ వస్త్రాలు ధజారోహణ వస్త్రం మొదలగునవి ధర్మవరం వస్తువులు కోరకాతి రఘునాథరెడ్డి , ప్రమీల దంపతులు,స్వప్న రెడ్డి, పూరి?మ రెడ్డి , డోల తిరుపాల్ రెడ్డి, సౌజన్య దంపతులు ఈవో ఎన్ శ్రీనివాస్ రెడ్డికి భక్తితో సమర్పించారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు రవిశంకర్ అవధాని పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు మహానంది ఎస్సై కౌన్సిలింగ్



మహానంది ఫిబ్రవరి 19 పల్లె వెలుగు:- మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని మెట్ట యందు మహానంది ఎస్ ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి బుధవారం సాయంత్రం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఇష్టానుసారంగా ఆటోలు ఎక్కడ పడితే అక్కడ నిలపరాదన్నారు.ఆటోలు రోడ్డుపై ఆపకుండా, నిర్దిష్ట స్థలం చూసుకొని అక్కడ ఆపుకోవాలన్నారు.రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీసులకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలని,ఎవరైనా అతిక్రమించి ప్రయాణికులకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆటో నడిపే ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ప్రమాద బీమా కలిగి ఉండాలన్నారు.రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలు ఆపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఓబులేసు,శేఖర్, మురళి,తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com